

RNI NO. APTEL/2008/23088

# తెలంగాణ పత్రిక

TELANGANA PATRIKA
TELUGU DAILY
నిజం మా విజన్

తెలుగు దినపత్రిక

17 వ వసంతంలోకి దిగ్విజయంగా..



అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను...
తెలంగాణ వ్యాప్తంగా వెలువడుతున్న "తెలంగాణ పత్రిక"కు రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు అడ్వర్టైజ్మెంట్ ఇన్చార్జిలు కావలెను. ఎలాంటి టార్గెట్స్ ఉండవు.ఆసక్తిగల వారి నుండి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నాం... వివరాలకు సంప్రదించవలసిన ఫోన్ నెంబర్లు :9177006871 - 8919586239



కరీంనగర్ | సంపుటి : 16 | సంచిక : 273 | ఎడిటర్ : బి. వెంకటేశం | ఆదివారం, జనవరి, 5, 2025 | పేజీలు : 12 | వెల : రూ. 5 /-




రైతుల జీవితాల కంటే

## నా ప్రాణం ముఖ్యం కాదు

- జగ్జిత్ సింగ్ దల్లేవాల్

**న్యూఢిల్లీ,జనవరి,04:** తన ప్రాణం కంటే దేశంలోని రైతుల భవిష్యత్ గురించే ఎక్కువ ఆందోళన చెందుతున్నానని రైతు నాయకుడు జగ్జీత్ సింగ్ దల్లేవాల్ అన్నారు. లక్షలాది మంది భారతీయ రైతుల జీవితాల కంటే నాప్రాణం ముఖ్యం కాదని తెలిపారు. ఆమరణ దీక్ష చేపట్టి 40వ రోజుకు చేరుకున్న సందర్భంగా ఖనౌరీ సరిహద్దులో శనివారం నిర్వహించిన 'కిసాన్ మహాపంచాయత్' లో ఆయన ప్రసంగించారు. వ్యవసాయం రంగంలో నెలకొన్న సంక్షోభం కారణంగా ఇప్పటికే దేశ వ్యాప్తంగా 7లక్షల మంది రైతులు ఆత్మహత్య చేసుకున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. దీక్ష భగ్నం చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తే అంతే బలంగా ప్రతిస్పందిస్తామన్నారు. రైతుల ఆత్మహత్యలు అరికట్టాల్సిన అవస రం ఉందని నొక్కి చెప్పారు. ఎంఎస్పీని వెంటనే అమలు చేయాలని డిమాండ్ చేశారు. లేదంటే ఆందోళనలు ఇంకా ఉధృతం చేస్తామని హెచ్చరించారు.



## తెలంగాణపై పోలవరం

# ప్రభావమెంత..?

- పోలవరం ప్రాజెక్ట్ ముంపుపై ఐఐటి బృందంతో అధ్యయనం
- నీటిపారుదల శాఖకు సిఎం రేవంత్ ఆదేశం
- పోలవరం నిర్మాణంతో రాష్ట్రంపై ప్రభావం ఎంత..?
- గోదావరి-బనకచర్ల ప్రాజెక్టుపై కేంద్రానికి లేఖ రాయాలని సూచన

**హైదరాబాద్,జనవరి,04,తెలంగాణ పత్రిక :** పోలవరం ప్రాజెక్టు నిర్మాణంతో తెలంగాణపై పడే ప్రభావాన్ని ఐఐటి హైదరాబాద్ బృందంతో అధ్యయనం చేయించాలని రాష్ట్ర తెలంగాణ ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఇరిగ్టేషన్ అధికారులను ఆదేశించారు నెల రోజుల్లో ఇందుకు సంబంధించిన సమగ్ర నివేదికను తనకు అందజేయాలని సూచించారు. శనివారం హైదరాబాద్‌లోని సచివాలయంలో ముఖ్యమంత్రి అధ్యక్షతన తెలంగాణ నీటిపారుదల శాఖ ఉన్నతాధికారుల సమావేశం జరిగింది. దీనికినీటి పారుదల శాఖ మంత్రి ఎన్. ఉత్తమ్‌కుమార్‌రెడ్డి, రాష్ట్ర ప్రభుత్వ నీటి పారుదల శాఖ సలహాదారు ఆదిత్యనాథ్‌దాస్ హాజరయ్యారు. ఈ సమావేశంలో ముఖ్యమంత్రి మాట్లాడుతూ ఐఐటి హైదరాబాద్ బృందానికి సమన్వయం కోసం ప్రత్యేక అధికారిని నియమించాలని సూచించారు. పోలవరం నిర్మాణంతో భద్రాచలం దేవాలయానికి ఏర్పడే ముప్పుపై కూడా సమగ్ర అధ్యయనం చేయాలని ఆదేశించారు.
2022లో 27లక్షల క్యూసెక్కుల వరద నీరు వచ్చినప్పుడు భద్రాచలం ముంపునకు గురైనట్టు ముఖ్యమంత్రికి అధికారులు వివరించారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కొత్తగా చేపట్టిన గోదావరి–బనకచర్ల ప్రాజెక్టు అంశాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకొచ్చిన అధికారులు, ఈ ప్రాజెక్ట్‌పై ఇటీవల ఎపి ప్రభుత్వం పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ఇచ్చిందని గుర్తుచేశారు. వరద జలాల ఆధారంగా నిర్మిస్తున్న ఆప్రాజెక్టుకు ఎలాంటి అనుమతులూ లేవని వివరించారు. ఎపి ప్రభుత్వ ప్రధాన కార్యదర్శికి తెలంగాణ అభ్యంతరాలను తెలియజేయాలని అధికారులకు ముఖ్యమంత్రి సూచించారు. తెలంగాణ రాష్ట్ర ప్రయోజనాల కోసం అవసరమైతే గోదావరి రివర్ మేనేజ్‌మెంట్ బోర్డు (జి ఆర్‌ఎంబి)తోపాటు కేంద్ర జల్‌శక్తి మంత్రిత్వ శాఖకు లేఖలు రాయాలని ఆదేశించారు.



## దేశ అభివృద్ధికి గ్రామాలే పట్టుకొమ్మలు

గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో మోడీ

**న్యూఢిల్లీ,,జనవరి,04:** దేశ రాజధాని ఢిల్లీలో నిర్వహించిన గ్రామీణ భారత మహోత్సవం 2025 కార్యక్రమంలో ప్రధాని మోడీ పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. వెనకబడిన వర్గాలైన ఎస్సీ,ఎస్టీ,ఓబీసీలను గత ప్రభుత్వాలు ఏమాత్రంపట్టించుకోలేదని విమర్శించారు.దాంతోగ్రామాల నుంచిపట్టణాలకు వలసలు పెరిగాయన్నారు.ఫలితంగా పట్టణాల్లోనూపేదరికం పెరిగిపోయిందన్నారు.సమాజంలోఎన్నోమార్పులు వస్తున్నాగ్రా మాలకు,పట్టణాలకు మధ్యగ్యాప్ పెరుగుతూ నేడు ఉందనిప్రధాని నరేంద్రమోడీఆవేదనవ్యక్తం చేశారు. అలాగే,దశాబ్దాలుగా అభివృద్ధికి నోచుకోని ప్రాంతాలు తమ పాలనలో సమానహక్కులు పొందుతున్నాయని మోడీ వెల్లడించారు.

# లోయలో పడ్డ ఆర్మీ ట్రక్కు..

## జమ్ముకాశ్మీర్‌లో విషాదం - నలుగురు జవాన్లు మృతి



**బందీపోర్,జనవరి,04:** జమ్ముకాశ్మీర్‌లోని బందీపోర్‌లో ఆర్మీ వాహనానికి ప్రమాదం జరిగింది. ఆర్మీ ట్రక్కు లోయలో పడింది. ఈ ఘటనలో నలుగురు జవాన్లు ప్రాణాలు కోల్పోయారు. మరో ఇద్దరు జవాన్లు గాయపడ్డారు. గాయపడ్డ సైనికులనుచికిత్స నిమిత్తం సమీపంలోని ఆస్పత్రికి తరలించారు. జమ్ముకాశ్మీర్‌లోని ఎస్‌కే పాయెన్ ప్రాంతానికి సమీపంలో ఈ ప్రమాదం జరిగిందని, గాయపడిన సైనికులను చికిత్స నిమిత్తం ఆస్పత్రికి తరలించామని అధికారులు తెలిపారు.
ఆర్మీ సంతాపం వ్యక్తం చేసింది. జమ్మూ కాశ్మీర్ ముఖ్యమంత్రి ఒమర్ అబ్దుల్లా సహా పలువురు నేతలు విచారం వ్యక్తం చేశారు.

## పటాకుల పరిశ్రమలో భారీ పేలుడు..

**చెన్నై,జనవరి,04:** తమిళనాడులోని విరుధునగర్ జిల్లాలో భారీ పేలుడు సంభవించింది. సత్తూర్ సమీపంలోని పటాకుల ఫ్యాక్టరీలో ఒక్కసారిగా పేలుడు చోటుచేసుకున్నది. ఈ ప్రమాదంలో ఆరుగురు మృతి చెందారు. మరో ఏడుగురు తీవ్రంగా గాయపడ్డారు. పటాకుల పేలుడు ధాటికి కార్మికులు కొన్ని మీటర్ల దూరం ఎగిరి పడ్డారు. సమీపంలోని ఆరు ఇండ్లు ధ్వంసమయ్యాయి.



అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో..

# అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం

## కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్లీ వస్తాయి

- బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్



**హైదరాబాద్,జనవరి,04,తెలంగాణ పత్రిక :** బీఆర్‌ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ కీలక వ్యాఖ్యలు చేశారు. అతి విశ్వాసం, చిన్నచిన్న తప్పిదాలతో అసెంబ్లీ ఎన్నికలలో ఓడిపోయాం.. కేసీఆర్ దేశాన్ని శాసించే రోజులు మళ్లీ వస్తాయని అన్నారు. ఏడాది అయినా కేసీఆర్ జపం చేస్తున్నారని తెలిపారు. రాష్ట్రం దివాలా తీసిందని చెప్పే ముఖ్యమంత్రి..పరిపాలన చేతకాకే మాట్లాడుతున్నాడని దుయ్యబట్టారు. ముఖ్యమంత్రికి, మంత్రులకి సత్సంబంధాలు లేవని కేటీఆర్ ఆరోపించారు.బీఆర్‌ఎస్ అప్పుల పాలు చేసింని తప్పుడు ప్రచారం చేశారు.. పదేండ్లలలో నాలుగు లక్షలకోట్లు తాము అప్పులుచేస్తే,ఏడాదిలో లక్ష ముప్పై వేల కోట్లు అప్పులు చేశారని తెలిపారు. ఢిల్లీకి తెలంగాణ కాంగ్రెస్ ఏటీయం అయ్యిందని కేటీఆర్ పేర్కొన్నారు. పిచ్చోడి చేతిలో రాయి అయ్యింది తెలంగాణ పరిస్థితని తెలిపారు.తన మీద ఆరు తప్పుడు కేసులు పెట్టి జైలుకు పంపే ప్రయత్నంచేశారు.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై కొట్లాడాలని కేటీఆర్ తెలిపారు.
ఈ సంవత్సరంలో బీఆర్‌ఎస్ సభ్యత్వ నమోదు చేసికమిటీలు వేసుకుందామన్నారు. ఆరు గ్యారంటీలలో అరగ్యారంటీ అమలు అయ్యిందా అని ప్రశ్నించారు. రెండులక్షల రుణమాఫీ అమలు.. వందశాతం అమలు అయితే రాజకీయ సన్యాసం తీసుకుంటానని అసెంబ్లీలో చెప్పాన ని కేటీఆర్ పేర్కొన్నారు.

## త్వరలోనే నిరుపేదలందరికీ

# రేషన్ కార్డులు: మంత్రి సీతక్క



**హైదరాబాద్,,జనవరి,04:** నిరుపేదలందరికీ త్వరలోనే రేషన్ కార్డులు అందజేస్తామని పంచాయతీ రాజ్ శాఖ మంత్రి సీతక్క అన్నారు. శనివారం రంగారెడ్డి జిల్లా నందిగామ మండలంలోని అప్పారెడ్డి గూడ, వీర్లపల్లి,చేగుర్,గ్రామాల్లో అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రి హాజరై శంకుస్థాపనలు ఎమ్మెల్యే శంకర్‌తోకలిసి చేశారు. ఈ సందర్భంగా మంత్రిసీతక్క మాట్లాడుతూ.. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చాక మహిళలకు వడ్డీ లేని రుణాలు అందజేశామన్నారు. మహిళా సంఘసభ్యులు సంఘంలో లోన్ తీసుకొని చనిపోతే లోన్ కట్టనవసరం లేదని మంత్రి తెలియజేశారు. మహిళలకు ఉచితబస్సు ప్రయాణం, నిరుపేదలకు భూమి లేనివారికి ఏడాదికి రూ. 12,000కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిందన్నారు. రైతు రుణ మాఫీ ఏకకాలంలో మాఫీ చేసిన ఘనత కాం గ్రెస్ పార్టీది అన్నారు. రైతన్నకు వడ్లకు బోనస్ కింద 500 చెల్లిస్తున్నామన్నారు.తెలంగాణను అన్ని విధాలుగా అభివృద్ధి చేస్తామని ఎమ్మెల్యే వీర్లపల్లిశంకర్ అన్నారు. కుటుంబపాలన చేసి అవినీతి రాజ్యమేలిందని, రాష్ట్రాన్ని అప్పుల పాలుచేసి అవినీతిని బయటప డకుండా కార్యక్రమాలు చేపట్టారని అన్నారు. రాష్ట్రంలో మహిళల సంఘాలను నిర్వీర్యం చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడ్డాక మహిళలకు 100కోట్ల వరకువడ్డీ లేకుండా రుణాలు ఇవ్వడం జరి గిందని తెలిపారు.
కుటుంబాలు ఆర్థికంగా సామాజికంగా ఎదిగేందుకు కాంగ్రెస్ పార్టీ వెసులుబాటు కల్పించిందని,మహిళలు ఎక్కడికి వెళ్లిన పూర్తి ప్రాధాన్యత కాంగ్రెస్ కల్పిస్తుందని అన్నారు.

## 15న శబరిమలలో మకరజ్యోతి దర్శనం

ఈ ఏడాది శబరిమల అయ్యప్ప స్వామి ఆలయంలో ఈనెల 15న నిర్వహించనున్న మకరజ్యోతి దర్శనం పండగకు భారీ ఎత్తున శరవేగంగా ఏర్పాట్లు పూర్తికావచ్చాయని ఆలయ అధికారులు వెల్లడించారు."శబరిమల కువచ్చే ప్రతి భక్తుడు సులువుగాదర్శనం చేసుకునితిరిగి క్షేమంగా వెళ్లాలన్నలక్షంతో ఏర్పాట్లు చేస్తున్నామని శబరిమల అడ్మినిస్ట్రేటివ్ డిస్ట్రిక్ట్ మెజిస్ట్రేట్ అరుణ్ ఎస్ నాయిర్ ఒక ప్రకటనలో తెలియజేశారు.



## చైనా హెచ్‌ఎంపీవీ వైరస్‌పై ఆందోళన అవసరం లేదు



- కేంద్ర ఆరోగ్య సంస్థ...

చైనాలో వేగంగా వ్యాపిస్తున్న హ్యూమన్ మెటాపిన్యూమో వైరస్ పట్ల ఆందోళన అవసరం లేదని కేంద్రఆరోగ్య సంస్థ డైరెక్టర్ జనరల్‌డాక్టర్ అతుల్ గోయెల్ తెలిపారు. ఈకొత్త వైరస్ దేశంలోకి ప్రవేశించలేదని చెప్పారు. అయితే ప్రజలు జాగ్రత్తలు పాటించాలని సూచించారు. కరోనా వైరస్ వ్యాప్తికి కారణమైన చైనాను ప్రస్తుతం కొత్త వైరస్ హెచ్‌ఎంపీవీ వణికిస్తున్నది. ఆదేశ ప్రజలు శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల బారిన పడి ఆసుపత్రుల్లో చేరుతున్నారు. ఈ నేపథ్యంలో భారత ఆరోగ్య సేవల డైరెక్టర్ జనరల్ డాక్టర్ అతుల్ గోయెల్ మీడియాతో మాట్లాడారు. చైనాలో వ్యాపిస్తున్న ఈ వైరస్ పట్ల ప్రస్తుతం ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు. ఇప్పటి వరకు దేశంలో ఈ వైరస్ కేసు నమోదు కాలేదని తెలిపారు. కాగా, సాధారణ జలుబుకు కారణమయ్యే శ్వాసకోశ వైరస్ మాదిరిగానే హెచ్‌ఎంపీవీ ఉందని నేషనల్ సెంటర్ ఫర్ డిసీజ్ కంట్రోల్ అధిపతి అయిన డాక్టర్ అతుల్ గోయెల్ తెలిపారు. ఈ వైరస్ వల్ల పిల్లలు,వృద్ధుల్లో ఫ్లూలాంటి లక్షణాలు కనిపిస్తాయని చెప్పారు.అయితే సాధారణంగా చలికాలంలో శ్వాసకోశ ఇన్ఫెక్షన్ల వ్యాప్తి పెరుగుతుందని అన్నారు. మరోవైపు దగ్గు లేదా జలుబు వంటిలక్షణాలు ఉంటే, ఇన్‌ఫెక్షన్‌వ్యాప్తి చెందకుండాప్రజలు జాగ్రత్తలు పాటించాలని గోయెల్ తెలిపారు.ఇతరులకు దూరంగాఉండాలని సూచించారు.జలుబు లేదాజ్వరానికి సాధారణ మందులు తీసుకుంటే సరిపోతుందని చెప్పారు.

# గ్రామీణ విద్యార్థులు ఉన్నత ఆశయాలను కలిగి ఉండాలి

**కాకతీయ సాండ్ బాక్స్ వ్యవస్థాపకులు రాజు రెడ్డి**






**నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 04**ఈరోజు ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ శాఖ , నిజామాబాద్ డివిజన్ ఆధ్వర్యంలో మాదక ద్రవ్యాలు మరియు మత్తు పదార్థాలకు వ్యతిరేకంగా జనవరి 4, 2025 న ఉమ్మడి నిజామాబాద్ జిల్లా స్థాయి సైన్స్ క్విజ్ -2025 పోటీ నిజామాబాద్ ఖలీల్ వాడి లో గల రాజీవ్ గాంధీ ఆడిటోరియంలో ఉదయం 9.00 విజయవంతంగా జరిగింది. కామారెడ్డి మరియు నిజామాబాద్ జిల్లాల నుంచి 71 పాఠశాలల నుంచి 552 మంది విద్యార్థులు ఈ పోటీలలో పాల్గొనడంజరిగింది.ముఖ్య అతిథిగా కాకతీయ సాండ్ బాక్స్ వ్యవస్థాపకులు రాజు రెడ్డి పాల్గొన్నారు. విశిష్ట అతిథులుగా జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ , అడిషనల్ డిసిపి బస్వారెడ్డి , డాక్టర్: విశాల్ , రిటైర్డ్ మహిళా కళాశాల ప్రిన్సిపాల్ సుజని రెడ్డి పాల్గొనటం జరిగింది. నిజామాబాద్ అడిషనల్ డిప్యూటీ కమిషనర్ పోలీస్ బస్వారెడ్డి క్విజ్ ప్రిలిమినరి పరీక్ష పత్రం ఆవిష్కరణ చేయడం జరిగింది. విద్యార్థులకు 25 మార్కులకు పరీక్ష జరిగింది. "విద్యార్థులు డ్రగ్స్ అనర్థాల పట్ల అవగాహన కలిగి ఉండాలని , తన చుట్టూ ఉన్న వారిని చైతన్యం చేయాలని " బస్వారెడ్డి పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా కార్యక్రమంలో పాల్గొన్న రాజు రెడ్డి ప్రిలిమినరీ పరీక్షలో మంచి ప్రతిభ చూపిన(6 )పాఠశాలలకు చెందిన (12) మంది విద్యార్థులను ఫైనల్ క్విజ్ కోసం వేదిక మీదకు ఆహ్వానించడం జరిగింది. మంచి సమాధానాలు చెప్పిన వారికి బహుమతులను అందించడం జరిగింది. వీరు మాట్లాడుతూ " గ్రామీణ ప్రాంతాల్లో చదివే విద్యార్థులు డ్రగ్స్ కు దూరంగా ఉండాలని ఉన్నత ఆశయాలను లక్ష్యాలుగా ఎంచుకోవాలని " సందేశం ఇచ్చారు. జిల్లా విద్యాశాఖ అధికారి అశోక్ మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అవసరం ఉందని ఎక్సైజ్ డిపార్ట్మెంట్ అధికారులను అభినందించారు. ఫైనల్ క్విజ్ దృశ్య శ్రవణ మాధ్యమం ద్వారా క్విజ్ మాస్టర్ ధనుష్ రెడ్డి (6) రౌండ్లలో ఆసక్తికరంగా నిర్వహించారు. విద్యార్థులు 4 గంటల సేపు ఉత్కంఠగా జరిగిన క్విజ్ ను ఆస్వాదించారు. ఫైనల్ క్విజ్ లో నిజామాబాద్ జిల్లా బన్సాల్ జూనియర్ కళాశాల 11%ష్ట్ర ఎశ్రీఖం౦% విద్యార్థులు బి. దినేష్ కుమార్, యన్. అభయ్ వివేక్ సిద్ధార్థ లు (110) మార్కులతో ప్రథమ స్థానంలో నిలిచారు. ముబారక్ నగర్ విజయ పాఠశాలకు చెందిన 10వ విద్యార్థులు ఎ. తరున్ , పి. శరణ్ తేజ్ లు (100) మార్కులతో ద్వితీయ స్థానం సాధించారు. ధర్పల్లి కి చెందిన లిటిల్ హార్ట్స్ పాఠశాల (9) వ తరగతి విద్యార్థులు ఆర్. వినయ్ కుమార్, బి. లోకేష్ (75) మార్కులతో తృతీయ బహుమతి గెలిచారు. వరసగా 4వ, 5వ మరియు 6వ స్థానాల్లో యస్. పి.ఆర్ పాఠశాల కామారెడ్డి , అభ్యాస పాఠశాల నిజామాబాద్, నిర్మల్ హృదయ్ జూనియర్ కళాశాల నిజామాబాద్ విద్యార్థులు సాధించారు. విద్యార్థులకు బహుమతులను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ వి. సోమిరెడ్డి, ఎక్సైజ్ సూపరింటెండెంట్లు మల్లారెడ్డి, హనుమంతురావు, ఎన్ఫోర్స్మెంట్ అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ చంద్రభాన్ నాయక్ మరియు డాక్టర్ విశాల్ అందించారు. ఈ కార్యక్రమం ఆర్గనైజ్ చేసిన ఎస్ఐ విక్రమ్ ఎక్సైజ్ కానిస్టేబుల్ విజయానంద్ ప్రతి ఒక్క స్కూల్ యాజమాన్యంతో కలిసి ఈ కార్యక్రమంలో పాల్గొనాలని ఆహ్వానించి ఈ ప్రోగ్రాం ఆర్గనైజర్ గా తమ బాధ్యతలను విజయవంతం చేశారని. మరియు ఉమ్మడి జిల్లాల అధికారులను కానిస్టేబుల్ లను ఎక్సైజ్ డిప్యూటీ కమిషనర్ ప్రత్యేకంగా అభినందించారు. భవిష్యత్తులో ఇలాంటి




కార్యక్రమాలు చేయడానికి తమ తోటి సిబ్బంది సహకరిస్తారని ఈ సందర్భంగా తెలిపారు. కార్యక్రమంలో నిజామాబాద్ మరియు కామారెడ్డి జిల్లాల ఎక్సైజ్ అధికారులు మరియు సిబ్బంది పాల్గొన్నారు. వి. సోమిరెడ్డిడిప్యూటీ కమీషనర్ ఆఫ్ ప్రొహిబిషన్ %ఁ% ఎక్సైజ్, నిజామాబాద్ డివిజన్.



## జిల్లా కలెక్టర్ కు నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపిన టిఎస్

**-టిడబ్ల్యూటియు ఉపాధ్యాయ సంఘులు**





**కొమురంభీమ్ ఆసిఫాబాద్ జనవరి 04,తెలంగాణ పత్రిక** పాలనాప్రాంగణం ఆసిఫాబాద్ జిల్లా కేంద్రం లో ఈరోజు గిరిజన సంక్షేమ శాఖా ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా పాలనా అధికారి శ్రీ. వెంకటేష్ ధోత్రే కు పూలబొకే శాలువా తో సన్మానించి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు,అనంతరం గిరిజన సంక్షేమ ఆశ్రమ పాఠశాల లో సమస్యలు పైనా రాష్ట్ర ప్రభుత్వం ఎంతో ప్రతిష్టత్మాకంగా తీసుకోవచ్చిన నూతన మేనో విద్యార్థులకు అందించడం లో కొన్ని ఇబ్బందుల గురించి వారి దృష్టికి తీసుకెళ్లి జరిగింది,ఈ విషయం పైనా ఒక వినతి పత్రం అందచేయడం జరిగింది,తదానంతరం అదనపు కలెక్టర్ లోకల్ బాడీ శ్రీ. దీపక్ తివారి కి కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలియచేసారు, ఈసందర్భంగా గిరిజన సంక్షేమ ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో జిల్లా గిరిజన సంక్షేమ శాఖా ఉప సంచాలకులు ఆర్. రమాదేవి కీ నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపి గిరిజన సంక్షేమ శాఖా 2025 విద్యా సంవత్సరం లో పురోగతి గురించి చర్చించడం జరిగింది అన్నారు,ఈ కార్యక్రమం లో గిరిజన సంక్షేమ శాఖా పీజీ హెడ్ మాస్టర్ సంఘం జిల్లా అధ్యక్షులు పూర్కా. ఉద్ధవ్, ప్రధాన కార్యదర్శి. నైతం. కృష్ణరావ్,గిరిజన సంక్షేమ ఉపాధ్యాయసంఘం జిల్లా అధ్యక్షులు రాథోడ్. రవీందర్,ప్రధాన కార్యదర్శి. మడావి. గోపాల్. రాష్ట్ర నాయకులు. జీ.అశోక్, కె.రవీందర్,జిల్లా కోశాధికారి కూడమేత. అనంత్,సంయుక్త కార్యదర్శి. వెడ్మ, యస్వంత్,మహిళా కార్యదర్శి కొట్నాక్. శకుంతల,బి. మీనారెడ్డి, సి. హెచ్. మధుసూదన్, కర్ణు,చాహకటి. శ్యాంరావ్, జాదవ్. ప్రఫుల్,వార్డెన్. అలీబాబా, అశోక్.కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణ భూమి పుత్ర ఆదివాసీల చైతన్య యాత్ర ప్రారంభం

**వెంకటాపురం తెలంగాణ పత్రిక జనవరి 4** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలో కొమరం భీమ్ సెంటర్ నందు సీనియర్ నాయకులు తాటి నరసింహారావు కొబ్బరికాయ కొట్టారు తెలంగాణ భూమిపుత్ర ఆదివాసి సంఘం టిబీఏఎస్ రాష్ట్ర అధ్యక్షులు పూనెం మచంద్ర రావు ఆదివాసీల చైత న్య యాత్రను జండా ఊపి ప్రారంభించారు ఆయన మాట్లాడుతూ భారత రాజ్యాంగంలో ఆదివాసులకు 5వ ,6వ షెడ్యూల్డ్ ప్రాంతంలో కల్పించిన హక్కులు చట్టాల పైన ఆదివాసీలందరూ పూర్తి అవగాహన కలిగి ఉండాలని ఆదివాసుల్లో చైతన్యం తీసుకురావడం కోసం ఈ యొక్క జీప్ యాత్రను ప్రారంభించి ఆదివాసి గుడాల్లో పర్యటన నిర్వహిస్తున్నామని ఆయన అన్నారు ఏజెన్సీ ప్రాంతంలో 1/59 1/70 చట్టాలను ప్రభుత్వాలు పటిష్టంగా అమలు చేయకుండా నీరుగారిస్తున్నాయని ఆదివాసీల భూములు గిరిజనేతరుల స్వాధీనంలోకి వెళ్లిపోయాయని తినంతటికీ అధికారుల నిర్లక్ష్యమే కారణమని ఆయన అన్నారు జల్ జంగిల్ జమీన్ నినాదంతోటి ఆదివాసి యువత పోరాటానికి నడుం బిగించి ముందడుగు వేయాలని ఆయన కోరారు అందుకనే ప్రతి ఆదివాసి




యువతీ యువకులు ఆదివాసి హక్కులు చట్టాల పైన పూర్తిగా అవగాహన కలిగిన నాడే ఏజెన్సీ ప్రాంతంలో ఆదివాసుల సమస్యలు అన్యాయాలపై తిరుగుబాటు చేయగలరని ఆయన అన్నారు ఈ సమావేశంలో పూనెం మునేశ్వరరావు జిల్లా కన్వీనర్ తాటి లక్ష్మణ్ మండల అధ్యక్షులు పోడం రాజేష్ పూనెం నాగరాజు కోరం దిలీప్ పూనెం పవన్ కుమార్ వాసం వినయ్ తెల్లం చందు నరసింహారావు తదితరులు పాల్గొన్నారు

## లక్ష డప్పులు వెయ్యి గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

**మునగాల - ప్రతినిధి, జనవరి 4, (తెలంగాణ పత్రిక)**తెలంగాణ రాష్ట్రంలో ఎస్సీ వర్గీకరణ అమలకై బహుజన నేత ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ ఆదేశాల మేరకు కళా నాయకుల కవాతు రాష్ట్ర ఇంచార్జ్ బహుజన యుద్ధనౌక డాక్టర్ ఏపూరి సోమన్న అధ్యక్షతన ఫిబ్రవరి ఏడో తారీఖున హైదరాబాద్లో జరిగే లక్ష డప్పులు వేయి గొంతులు కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని కళా నాయకుల కవాతు కోదాడ నియోజకవర్గ ఇన్చార్జి ఉప్పుల నాగార్జున కోరారు. శుక్రవారం మునగాల మండలం బరకత్ గూడెంలోని కమ్యూనిటీ హాల్ సెంటర్లో ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షులు గుడిపాటి కనుకయ్య అధ్యక్షతన జరిగిన కళాకారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ వర్గీకరణ జరిగేంత వరకు ఎలాంటి ఉద్యోగ నోటిఫికేషన్లు వేయరాదని ప్రభుత్వాన్ని కోరారు. కార్యక్రమం అనంతరం మాదిగ కళామండలి మండల కమిటీ ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా జిల్లా పెల్లి శ్రీనివాస్ ఉపాధ్యక్షులు యాంపంగి వెంకన్న ప్రధాన కార్యదర్శి కిన్నెర జనార్ధన్ సహాయ కార్యదర్శి వేముల రాజేష్ కోశాధికారి కత్తి నాగయ్య ను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పాతకోట్ల నాగరాజు, ఎంఎస్పి మండల అధ్యక్షులు లంజపల్లి శ్రీను ఎంఎస్పి జిల్లా కార్యదర్శి కొత్తపల్లి అంజయ్య ఎమ్మార్పీఎస్ గ్రామ శాఖ అధ్యక్షులు గుడిపాటి పెద్ద కనకయ్య గ్రామ సభ్యులు పాల్గొన్నారు.



## రాష్ట్ర స్థాయికి ఎంపికైయిన చికోడ్ విద్యార్థిని దిక్షిత

**దుబ్బాక ప్రతినిధి,జనవరి04(తెలంగాణ పత్రిక):**సిద్దిపేట జిల్లా కేంద్రంలో ఉన్న టీటీసీ భవన్ లో జిల్లా స్థాయి లో సోషల్ స్టడీస్ ఆధ్వర్యంలో శనివారం నిర్వహించిన సోషల్ టాలెంట్ టెస్ట్ పరీక్షలో తెలుగు మీడియం విభాగంలో ప్రథమ స్థానంలో దుబ్బాక మండల పరిధిలోని చికోడ్ గ్రామానికి చెందిన ఏ.దీక్షిత జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల చికోడ్ విద్యార్థిని రాష్ట్రస్థాయికి ఎంపికాయ్యారు.పాఠశాల నుండి ప్రథమ బహుమతి సాధించిన విద్యార్థినిని సోషల్ స్టడీస్ ఉపాధ్యాయులు విఠల్, ప్రధానోపాధ్యాయులు జానాకి రాములు, ఉపాధ్యాయ బృందం కలిసి అభినందించారు.



### తెలుగు వెలుగు సాహితి వేదిక ఆధ్వర్యంలో

## మల్లుగారి నర్సాగౌడ్ కి జాతీయ నంది పురస్కారం

**- విశిష్ట సేవలకు గుర్తింపు**

**గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 4** రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రానికి చెందిన మల్లుగారి నర్సాగౌడ్ కి తెలుగు వెలుగు సాహితీ వేదిక ఆధ్వర్యంలో ఈ అవార్డును అందుకున్నారు స్వామి వివేకానంద జయంతి ఉత్సవాలను పురస్కరించుకొని గంభీరావుపేట కు చెందిన మల్లుగారి నర్సాగౌడ్ కు 46 సంవత్సరాలుగా సుదీర్ఘ సేవా కార్యక్రమాలకు గుర్తింపుగా తెలుగు వెలుగు నంది పురస్కారం ను ప్రకటించింది విద్యార్థి దశ నుండి సేవా కార్యక్రమాలు చేస్తూ 57 సార్లు రక్తదానం 62 అనాథ శవాల దహన సంస్కారాలు వందలాది మందికి వైద్య సేవలు వేలాది ముందుకి విద్యా సేవలు అందించి 19 సంవత్సరాల నుండి స్వచ్ఛందంగా ప్రభుత్వం నుండి సహాయం తీసుకోకుండా మా వృద్ధాశ్రమం నిర్వహిస్తూ 250 మందికి పైగా అభాగ్యవృద్ధులకు అండగా ఉంటూ స్వయంగా సేవలు అందిస్తూన్న నర్సాగౌడ్ విశిష్ట సేవలకు




గుర్తింపుగా నంది పురస్కారం అందజేయనున్నారు జనవరి 11న హైదరాబాదులో నర్సాగౌడ్ కు నంది పురస్కారం బహూకరించనున్నారు విద్యార్థులకు యువకులకు మహిళలకు ఆదర్శంగా అనేక సేవా కార్యక్రమాలు చేస్తున్న నర్సాగౌడ్ కు నంది అవార్డు రావడం పట్ల సేవాభవం కల వారు సంతోషం వ్యక్తం చేస్తున్నారు

## కత్తి కార్తీక సేవలు అభినందనీయం

**- కత్తి కార్తీకకు జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన పలు సంఘాల నాయకులు**

**దుబ్బాక ప్రతినిధి,జనవరి04 (తెలంగాణ పత్రిక):**దుబ్బాక నియోజకవర్గంలోని పేదప్రజలకు తన స్వంత ఖర్చులతో కత్తి కార్తీకగౌడ్ చేస్తున్న సేవలు అభినందనీయమని టిసిఎఫ్ జిల్లా అధ్యక్షులు కుంభాల రవీందర్, ఎమ్మార్పీఎస్ జాతీయవర్కింగ్ ప్రెసిడెంట్ గుర్రాల శ్రీనివాస్ , అంబేద్కర్ సంఘం అధ్యక్షుడు కాల్వ లింగం, ఐజెయు జాతీయ కౌన్సిల్ మెంబర్ యాడవరం భాస్కర్ గౌడ్, మానవ హక్కుల సంఘం మెంబర్ అహోబిలం వెంకటేశ్వర్లు అన్నారు. శనివారం దుబ్బాక పట్టణంలో కత్తి కార్తీక పౌండేషన్ ఆధ్వర్యంలో వ్యవ స్థాపక అధ్యక్షురాలు కత్తి కార్తీక గౌడ్ జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.ఈ సంధర్భంగా కత్తి కార్తీక గౌడ్ ను శాలువాతో సత్కరించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.ఈ సంధర్భంగా గర్భిణీ స్త్రీలకు మహాలక్ష్మి కానుక, తొలుసూరు ఆడ బిడ్డకు ఫిక్స్ డిపాజిట్ బాండ్లతో పాటు ఆర్థిక సహాయ సహకారాలు అందించడంలో కత్తి కార్తీక విశేష జనాదరణ పొందుతుందని అన్నారు. భవిష్య త్తులో మరెన్నో సేవా కార్యక్రమాలు చేయాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు కృష్ణారెడ్డి, సుధాకర్ రెడ్డి, సచిన్, కర్ణాకర్ శ్రీనివాస్, నవీన్ రాజు, బాలరాజ్, సుధాకర్, శేఖర్, ప్రసాద్, మహేందర్, తెలంగాణ కన్స్యూమర్ ఫోరం జిల్లా కార్యదర్శి మూర్తి నరేష్ రెడ్డి, సెక్రటరీ భాస్కర్ రెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్ బండమీది మల్లయ్య దుబ్బాక పరశురాము లు, గుర్రాల శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



## 111 ప్రభుత్వ భూమిలో వేసుకున్న గుడిసెలకు పట్టాలు ఇవ్వాలి

**-ఇల్లు లేక ఇబ్బంది పడుతున్నా నిరుపేదలు**

**నర్సంపేట జనవరి 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)**దళిత బహుజనుల రాజ్యాధికారం కోసం పోరాటం డిబిఆర్పి నర్సంపేట నియోజకవర్గం ఇన్చార్జి రాపర్తి జగన్నాథం అధ్యక్షతన జరిగిన సమావేశానికి డిబిఆర్పి వ్యవస్థాపక అధ్యక్షులు ఇమ్మడి బాబు ముఖ్య హాజరై నర్సంపేటలోని ఎన్టీఆర్ నగర్ సర్వేనెంబర్ 111 ప్రభుత్వ భూమిలో ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ ఇండ్లు లేని దళిత నిరుపేదలు 2021 లో గుడిసెలు వేసుకున్నారు గత నాలుగు సంవత్సరాల నుండి ఎండకు ఎండుతూ వానగు తడుచుకుంటూ చలికి వణుకుతూ చాలీచాలని జీవితాలు గడుపుతున్నారు మరి ఆ ప్రభుత్వ భూమిని సర్వే చేసి ఇల్లు లేని ఎస్సీ ఎస్టీ బీసీ మైనార్టీ గుడిసెలు వేసుకున్న వారికి పొట్టలు ఇవ్వాలని ఇమ్మడి బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసినాడు .ఈ కార్యక్రమంలో అల్లం రాజక్క ఇరుకుల శీను గండికోట సమ్మక్క సామంతుల మౌనిక బాధావత్ సక్రు రాపోలు వెంకన్న గరిపాక అశోక్ ముద్దు కోమల మునిగ దేవయ్య మంద కమలమ్మ ఎండీ యాకూబ్ పాషా యం డి రజాక్ నిమ్మల సంధ్యా ఎండి ర జ వల్లి లక్క సుమలత ఎండి అజీజ్ ముద్దు మమత రామగిరి కనకయ్య పిట్టల ఎల్లమ్మ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీ గ్రీన్ వుడ్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థి తల్లిదండ్రులకు అవగాహన సదస్సు






జగిత్యాల జిల్లా జనవరి 4 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): రాయికల్ పట్టణంలోని లక్ష్మీ గార్డెన్ లో శ్రీ గ్రీన్ వుడ్ స్కూల్ ఆధ్వర్యంలో విద్యార్థుల తల్లిదండ్రుల అవగాహన సదస్సు నిర్వహించారు.ఈ సందర్భంగా స్కూల్ కరస్పాండెంట్ మహేష్ రెడ్డి మాట్లాడుతూ సమాజంలో మారుతున్న పరిస్థితుల దృష్ట్యా ప్రతి విద్యార్థి యొక్క తల్లిదండ్రులు తమ పిల్లల పైన అవగాహన కలిగి ఉండాలని మరియు విద్యార్థి యొక్క అడుగుజాడలను ఎప్పుడు గమనిస్తూ ఉండాలని డ్రగ్స్, మత్తు పదార్థాల వైపు వెళ్లకుండా జాగ్రత్తలు వహించాలని, సమాజం కొత్త పోకడలు తొక్కుతున్న తరుణంలో సామాజిక మాధ్యమాలకు పిల్లలు బానిసలు కాకుండా వారికి కావలసినంత ఒక గంట టైము రోజువారి కేటాయించాలని వారితో ప్రేమగా మాట్లాడి వారి అభిరుచులకు తగ్గట్టుగా భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా తల్లిదండ్రులు ముఖ్యపాత్ర పోషించాలని చదువుతోపాటు పిల్లలను అన్ని రంగాల్లో ముందుకు పోయే విధంగా తల్లిదండ్రులు కూడా పిల్లలకు సహాయ సహకారాలు అందించాలని పాఠశాల కరస్పాండెంట్ కోరారు. ఈ కార్యక్రమంలో డైరెక్టర్ కాకర శ్రీనివాస్ రెడ్డి, హెడ్మాస్టర్ రాజేష్, అకాడమిక్ డైరెక్టర్ యజ్ఞశ్రీ,, అనిత ఉపాధ్యాయులు, ఉపాధ్యాయునిలు తల్లిదండ్రులు పిల్లలు పాల్గొన్నారు.

# సంపాదకీయం

## అధిక జనాభా వరమా!

కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వానికి ఇష్టమున్నా లేకున్నా జనాభా అంశంపై చర్చ ఊపందుకుంది. నియోజకవర్గాల పునర్విభజన ప్రక్రియ మరో ఏణ్ణర్థంలో ప్రారంభం కావాల్సిన నేపథ్యంలో ఈచర్చ ఎంతో అవసరమైనదీ, తప్పనిసరైనదీ. అయితే ఇందులో ఇమిడివున్న, దీనితో ముడిపడివున్న అనేకానేక ఇతర విషయాలను కూడా స్పృశిస్తే ఈ చర్చ అర్థవంతంగా ఉంటుంది. తమిళనాడు ముఖ్యమంత్రి ఎంకే స్టాలిన్ సామూహిక వివాహాల సందర్భంగా సోమవారం కొత్త దంపతుల్ని ఉద్దేశించి మాట్లాడుతూ, '2026లో జరగబోయే నియోజకవర్గాల పునర్విభజన పుణ్యమా అని చిన్న కుటుంబానికి బదులు ఎక్కువమంది సంతానాన్ని కనాలని ఆశీర్వదించే రోజులొచ్చేశాయి' అని వ్యాఖ్యానించటం గమనించదగ్గది. తెలుగునాట అష్టయిశ్వర్యాలు లభించాలని దంపతులను ఆశీర్వదించినట్టే తమిళగడ్డపై కొత్త దంపతులకు 16 రకాల సంపదలు చేకూరాలని ఆకాంక్షించటం సంప్రదాయం. ఆ ఆకాంక్షను పొడిగించి ఎక్కువమంది పిల్లల్ని కనాలని ఆశీర్వదించాల్సి వస్తుందన్నది ఆయన చమత్కారం. ఆ మాటల వెనక ఆంతర్యం చిన్నదేమీ కాదు. పునర్విభజన ప్రక్రియ పూర్తయ్యాక లోక్‌సభలో ప్రస్తుతం ఉన్న 543 స్థానాలూ అమాంతం 753కు చేరుకుంటాయని నిపుణులు చెబుతున్నారు. అంటే ఒక్కసారిగా 210 స్థానాలు పెరుగుతాయన్న మాట! ఆ నిష్పత్తిలో శాసన సభల్లో సైతం సీట్ల పెరుగుదల ఉంటుంది. జనాభా పెరుగుదల రేటులో తీవ్ర వ్యత్యాసాలు కనబడుతున్న నేపథ్యంలో అధిక జనాభాగల ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువ లోక్‌సభ స్థానాలూ... ఆ పెరుగుదల అంతగా లేని దక్షిణాది రాష్ట్రాలకు తక్కువ సంఖ్యలో స్థానాలూ వస్తాయన్నది ఒక అంచనా. మరో మాటలో చెప్పాలంటే జనాభా నియంత్రణపైనా, విద్యపైనా, ఆర్థికాభివృద్ధిపైనా పెద్దగా దృష్టి పెట్టని రాష్ట్రాలు లాభపడబోతున్నాయన్నమాట! దేశంలో చివరిసారిగా 1976లో పునర్విభజన జరిగింది. ఈ ప్రక్రియ క్రమం తప్పకుండా చేస్తే సమస్యలకు దారి తీయొచ్చన్న కారణంతో 42వ రాజ్యాంగ సవరణ తీసుకొచ్చి పునర్విభజన ప్రక్రియను 2000 వరకూ స్తంభింపజేశారు. అయితే 2001లో 84వ రాజ్యాంగ సవరణ ద్వారా నియోజకవర్గాల పరిధిలోని ప్రాంతాల హేతుబద్ధీకరణకు చర్యలు తీసుకోవాలని ప్రతిపాదించారు. దాని ప్రకారం లోక్‌సభ స్థానాల సంఖ్య, వాటి పరిధి 2026 తర్వాత జరిగే జనగణన వరకూ మారదు. అయితే ఆ పరిధిలోని అసెంబ్లీ స్థానాలను హేతుబద్ధీకరించవచ్చు. దాని పర్యవసానంగా ఉమ్మడి ఏపీ అసెంబ్లీలోని 294 స్థానాల సంఖ్య మారకపోయినా ఆంధ్ర, తెలంగాణ, రాయలసీమ ప్రాంతాల్లో జిల్లాలవారీగా సీట్ల సంఖ్య మారింది. అన్ని రాష్ట్రాల్లోనూ ఇలాగే జరిగింది. ప్రతి రాష్ట్రానికీ దాని జనాభా నిష్పత్తికి అనుగుణంగా లోక్‌సభలో ప్రాతినిధ్యం కల్పించాలని మన రాజ్యాంగం నిర్దేశిస్తోంది. దేశంలో ప్రతి ఒక్కరి ఓటు విలువా ఒకేవిధంగా ఉండాలన్నది దీని ఆంతర్యం. 2021లో జరగాల్సిన జనగణన కరోనా కారణంగా వాయిదా వేయక తప్పలేదని కేంద్రం ప్రకటించింది. కనుక వాస్తవ జనాభా ఎంతన్నది తెలియకపోయినా కేంద్ర ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖలోని సాంకేతిక బృందం ఇచ్చిన నివేదిక ఆధారంగా ఆ సంఖ్యను 142 కోట్లుగా లెక్కేస్తున్నారు. రాష్ట్రాలవారీగా జనాభా ఎంతన్న అంచనాలు కూడా వచ్చాయి. దాన్నే పరిగణనలోకి తీసుకుంటే ఉత్తరప్రదేశ్ నుంచి ప్రస్తుతం ఉన్న లోక్‌సభ స్థానాలు 80 కాస్తా 128కి చేరుతాయి. బిహార్‌కు ఇప్పుడు 40 స్థానాలున్నాయి. అవి 70కి ఎగబాకుతాయి. అలాగే మధ్యప్రదేశ్‌కు ఇప్పుడున్న 29 నుంచి 47కూ, రాజస్థాన్‌కు ప్రస్తుతం ఉన్న 25 కాస్తా 44కు పెరుగుతాయని అంచనా. మహారాష్ట్రకు ప్రస్తుతం 48 ఉండగా అవి 68కి వెళ్లే అవకాశం ఉందంటున్నారు. కానీ అదే సమయంలో జనాభా నియంత్రణలో విజయం సాధించిన ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు, కేరళ రాష్ట్రాల్లో పెరిగే సీట్ల సంఖ్య స్వల్పంగా ఉంటుంది. దేశ జనాభా వేగంగా పెరుగుతున్నదనీ, ఇదే కొనసాగితే భవిష్యత్తులో అందరికీ చాలినంత ఆహారం లభ్యం కావటం అసాధ్యమన్న అభిప్రాయం ఒకప్పుడుండేది. ఎమర్జెన్సీ రోజుల్లో బలవంతంగా కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు నిర్వహించిన ఉదంతాలకు లెక్కేలేదు. మొత్తంగా జనాభా పెరుగుతూనే ఉన్నా, ప్రపంచంలో అత్యధిక జనాభాగల దేశం మనదే అయినా గడిచిన దశాబ్దాల్లో పెరుగుదల రేటు తగ్గింది. ఈ తగ్గుదల సమంగా లేదు. దక్షిణాది రాష్ట్రాల్లో అధికంగా, ఉత్తరాది రాష్ట్రాల్లో స్వల్పంగా నమోదవుతోంది. ఉదాహరణకు 1951లో తమిళనాడు జనాభా బిహార్ కంటే స్వల్పంగా అధికం. 6 దశాబ్దాల తర్వాత బిహార్ జనాభా తమిళనాడుకన్నా ఒకటిన్నర రెట్లు ఎక్కువ! దక్షిణాదిన జనాభా పెరుగుదల పెద్దగా లేకపోవటానికి ఆర్థికాభివృద్ధి, స్త్రీలు బాగా చదువుకోవటం, దారిద్ర్యం తగ్గటం ప్రధాన కారణాలు. దేశ జనాభాలో 18 శాతంగల దక్షిణాది రాష్ట్రాలు దేశ జీడీపీకి 35 శాతం వాటా అందిస్తున్నాయి. కుటుంబాల్లో స్త్రీల నిర్ణయాత్మక పాత్ర ఉత్తరాదితో పోలిస్తే పెరిగింది. కీలకాంశాల్లో ఉత్తరాది రాష్ట్రాలు ఘోరంగా విఫలమయ్యాయి. ఈ వైఫల్యం వరం కావటంన్యాయమేనా? స్టాలిన్ మాటల ఆంతర్యం అదే. మరి కొందరు నేతలు జనాభా పెంచమంటూ మసిమసి నవ్వులతో సభల్లో చెబుతున్నారు. ఇది నవ్వులాట వ్యవహారం కాదు. పునరుత్పాదక హక్కు పూర్తిగా మహిళలకే ఉండటం, అంతిమ నిర్ణయంవారిదే కావటం కీలకం. అసలుపునర్విభజనకు జనాభా మాత్రమే కాక, ఇతరేతర అభివృద్ధి సూచీ లనూ, దేశ ఆర్థికాభివృద్ధిలో రాష్ట్రాల పాత్రనూ పరిగణనలోకి తీసుకోవటం అవసరం. ఈ విషయంలో విఫలమైతే దక్షిణాది లోతుకు పోసం తృప్తి పెరగటం ఖాయమని కేంద్రం గుర్తించాలి.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు

**- రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**



**నస్పూర్, జనవరి 4 (తెలంగాణ పత్రిక):** రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాల నియంత్రణపై పటిష్టమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని, ఈ నేపథ్యంలో రహదారి భద్రతా మాసోత్సవాలను విజయవంతం చేయాలని రాష్ట్ర రవాణా, వెనుకబడిన తరగతుల సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ అన్నారు. శనివారం హైదరాబాద్ నుండి రవాణా శాఖ ముఖ్య కార్యదర్శి వికాస్‌రాజ్, ఇతర ఉన్నతాధికారులతో కలిసి వీడియోకాన్ఫరెన్స్ ద్వారా అన్ని జిల్లాల కలెక్టర్లు, పోలీసు ఉన్నతాధికారులు, రవాణా, విద్యా శాఖల అధికారులు, ఆర్.టి.సి. అధికారులతో రహదారి భద్రత మాసోత్సవాల నిర్వహణపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర మంత్రి మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా ఈ నెల 31వ తేదీ వరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన రహదారి భద్రత మాసోత్సవాలను విజయవంతం చేసే దిశగా అధికారులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు. రహదారులపై ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని, ప్రమాదాలు జరిగే ప్రాంతాలు (బ్లాక్ స్పాట్) లను గుర్తించి వాహనదారులకు తెలిసే విధంగా సూచిక బోర్డులు ఏర్పాటు చేయాలని, ప్రతి జిల్లాలో రోడ్డు భద్రత అవగాహన కేంద్రాల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రమాదాలు జరిగిన వెంటనే గాయపడిన వారిని అంబులెన్స్‌ల ద్వారా సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందించే విధంగా ప్రణాళికలు రూపొందించాలని, అంబులెన్స్, ఆసుపత్రులు, రహదారులకు లింకేజ్ చేయాలని తెలిపారు. ప్రతి ఒక్కరు రోడ్డు భద్రత నియమాలు తెలుసుకొని ఉండాలని, మండల, జిల్లా కేంద్రాలలో విద్యార్థులతో ర్యాలీ, రంగోలి కార్యక్రమాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను విద్యార్థులకు పాఠ్యాంశాలలో చేర్చే విధంగా చర్యలు తీసుకుంటామని, రోడ్డు భద్రతా నియమాలను ఒకసారి కంటే ఎక్కువగా ఉల్లంఘించిన వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో తిరిగి లైసెన్స్ జారీకి వీలు లేకుండా సాఫ్ట్‌వేర్ రూపొందిస్తున్నామని తెలిపారు. రోడ్డు భద్రత నిబంధనలపై సామాజిక మాధ్యమాల వేదికగా విస్తృత ప్రచారం కల్పించాలని, ఎంపిక చేయబడిన పాఠశాలల్లో (ట్రాఫిక్ పార్క్) ఏర్పాటు, ప్రజాప్రతినిధులు, ప్రముఖులను భాగస్వామ్యం చేస్తూ అవగాహన శిబిరాలు నిర్వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతా నియమ, నిబంధనల పుస్తకాలను స్థానిక భాషలోకి అనువదించి జిల్లా అధికారిక వెబ్‌సైట్‌లో నమోదు చేయాలని, మీడియా ద్వారా విస్తృత ప్రచారం నిర్వహించాలని తెలిపారు. రోడ్డు భద్రతా మాసోత్సవాలలో చురుగ్గా పని చేసిన వారిని గుర్తించి జనవరి 26న గణతంత్ర దినోత్సవం సందర్భంగా జ్ఞాపికలు అందించి ప్రోత్సహించాలని, విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ నియమాలపై అవగాహన కల్పించాలని తెలిపారు. జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ మాట్లాడుతూ రహదారి భద్రత మాసోత్సవాలను జిల్లాలో విజయవంతం చేసే దిశగా అధికారుల సమన్వయంతో కృషి చేస్తామని తెలిపారు. జిల్లాలో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించి ప్రమాదాల నియంత్రణకు అవసరమైన చర్యలు చేపట్టడం జరుగుతుందని, మూలమలుపులు, వేగనిరోధకాలు, వేగ పరిమితి, యు టర్న్ ఇతర సూచికలను ఏర్పాటు చేసి వాహనదారుల రక్షణకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. రహదారుల మరమ్మత్తులు జరిగే ప్రాంతాలలో సూచిక బోర్డులు ఏర్పాటు చేయడం జరుగుతుందని, ప్రమాదాల నియంత్రణలో భాగంగా విస్తృతస్థాయి తనిఖీలు చేపట్టి (డంక్ అండ్ డ్రైవ్ కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. రోడ్డు




భద్రత మాసోత్సవాలపై విస్తృతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, విద్యార్థులతో ర్యాలీలు, పాఠశాలలు, కళాశాలలు, వసతి గృహాలలో విద్యార్థులకు ప్రమాదాల నియంత్రణపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. ద్విచక్ర వాహనదారులు హెల్మెట్, కారు, ఇతర వాహనచోదకులు సీట్‌బెల్ట్ తప్పనిసరిగా ధరించేలా ప్రజలకు వివరించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎ.సి.పి. ప్రకాష్, జిల్లా రవాణా శాఖ అధికారి సంతోష్‌కుమార్, రోడ్లు-భవనాల శాఖ అధికారి రాము, జిల్లా మైనార్టీ సంక్షేమశాఖ అధికారి నీరటి రాజేశ్వరి, జిల్లా విద్యాధికారి ఎస్.యాదయ్య, జిల్లా వెనుకబడిన తరగతుల అభివృద్ధి శాఖ అధికారి పురుషోత్తం నాయక్, ఎక్సైజ్ సి.ఐ., మున్సిపల్ కమీషనర్లు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయి

**- అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్**






**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 04:** నిజామాబాద్ కలెక్టర్ బైపాస్ స్నేహ సొసైటీలో నిర్వహించిన లూయి బ్రెయిలీ 216వ జయంతి వేడుకలకు ముఖ్యఅతిథిగా నిజామాబాద్ అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ పాల్గొన్నారు. లూయి గారి విగ్రహానికి పూల మాల వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం ఎమ్మెల్యే గారు మాట్లాడుతు...చెప్పులు కుట్టే కుటుంబంలో జన్మించి, రెక్కడితే కాని కడుపు నిండని పరిస్థితుల్లో చిన్న వయసులో ప్రమాదవశాత్తు కంటి చూపు కోల్పోయిన చదువుకోవాలనే తపనే ఈ రోజు ప్రపంచం గర్వించదగ్గ మహోన్నత శక్తిగా ఏదిగిన వ్యక్తి లూయి అని కొనియాడారు. అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన చీకటి సూర్యుడు లూయిస్ బ్రెయిలీ అని తనతో పాటు తోటి అంధులైనవారి జీవితాల్లో వెలుగులు నింపాలనే తపనతో అంధుల కోసం ప్రత్యేక లిపిని నిర్మించడం జరిగిందని అన్నారు. బ్రెయిల్ లిపిని అందించి అంధులకు విద్య ప్రదానం చేసిన మహనీయుని దినోత్సవాన్ని జనవరి 4 ప్రపంచ బ్రెయిల్ దినోత్సవంగా మనం ఈ రోజు జరుపుకోవడం చాలా సంతోషకరం అన్నారు అటువంటి మహనీయుడు బ్రతికిఉన్నప్పుడు అతని లిపిని గుర్తించలేదని చనిపోయిన తరువాత గుర్తించిన, ఆధునిక ప్రపంచానికి అనుగుణంగా బ్రెయిల్ లిపిని అభివృద్ధి చేసి అంధులందరికి ఉచితంగా విద్య అందించడమే మనం ఆయనకు ఇచ్చే నిజమైన గౌరవం అన్నారు. విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతు విద్యార్థులందరు కూడా లూయి గారిని ఆదర్శంగా తీసుకొని ఉన్నత స్థాయిలో నిలవాలని అన్నారు వేదు వివిధ ప్రభుత్వ శాఖల్లో అంధులు ఉద్యోగాలు చేస్తున్నారు అంటే ఆనాడు లూయి అందించిన లిపి అని గుర్తు చేసారు, పరిస్థితులు ఎంత కఠినంగా ఉన్న సంకల్పం గట్టిగ ఉంటే అనుకున్న లక్ష్యం తప్పకుండ చేరుకుంటాం కాబట్టి మీరు ఉన్నత లక్ష్యాలు పెట్టుకొని రాణించాలని సూచించారు. కేంద్ర %ఆ% రాష్ట్ర ప్రభుత్వల నుండి తగిన సహాయ సహకారాలు అందేవిధంగా కృషి చేస్తానని అంధుల హక్కులైన విద్య %ఆ% వైద్యం అందించే దిశగా ఎల్లవేళలా అండగా ఉంటానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో స్నేహ సొసైటీ స్కూల్ సెక్రటరీ, సిద్దయ్య , %జబొ% రసూల్.బి ,ప్రభుత్వం ఆసుపత్రి సూపరింటెండెంట్ ప్రతిమరాజ్ , తదితరులు పాల్గొన్నారు.




## సీఎం రిలీఫ్ పేదలకు వరం ఎమ్మెల్యే గడ్డం వినోద్



**బెల్లంపల్లి జనవరి 4 (తెలంగాణ పత్రిక)** నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయనిధి పథకం వరం లాగ పని చేస్తుందని బెల్లంపల్లి ఎమ్మెల్యే గడ్డం వినోద్ అన్నారు. పట్టణంలోని పదవ వార్డుకు చెందిన షబానా బేగం ఫరీదు ప్రభుత్వం నుంచి మంజూరైన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ.నిరుపేదలకు ప్రజా ప్రభుత్వం కార్పొరేట్ చికిత్సను సీఎం పథకం ద్వారా అందిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో వార్డ్ కౌన్సిలర్, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు ఉన్నారు.

## మృతుని కుటుంబానికి పరామర్శ



**కుకునూరుపల్లి, జనవరి 04,(తెలంగాణ పత్రిక):** గజ్వేల్ నియోజకవర్గంలోని కుకునూరుపల్లి మండల కేంద్రంలో శనివారం కుమ్మరి లక్ష్మయ్య అనే వ్యక్తి మృతిచెందాడు. ఈ విషయం తెలుసుకున్న ఎన్‌ఆర్ఈజీఎస్ స్టేట్ కౌన్సిల్ మాజీ సభ్యులు, బిఆర్ఎస్ మహిళా నాయకురాలు కోల సద్గుణరవీందర్ మృతుని కుటుంబాన్ని పరామర్శించారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబానికి ఆమె ఐదు వేల రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ఆమె వెంట బిఆర్ఎస్ నాయకులు బూరమైన నర్సింలు గౌడ్, కొంతం రవీందర్ తదితరులు ఉన్నారు.

# అమ్మవారు ఉత్సవాలను విజయవంతం చేయండి



**అశ్వారావుపేట జనవరి 4 (తెలంగాణ పత్రిక)** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట మండల పరిధిలోని వినాయక పురం గ్రామం నందు వెలసిన అడవి బిడ్డల ఆరాధ దైవం శ్రీశ్రీశ్రీ చిలకల గండి ముత్యాలమ్మ వారి దేవస్థానం నందు నూతన సంవత్సరం 2025 ఉగాది ఉత్సవాలు మార్చి 25 -2025 నుండి.4-4-2025 వరకు సుమారు ఏడు రోజులు మేరకు ఉత్సవాల కార్యక్రమాలు కొనసాగుతున్నట్లు దేవాదాయ ధర్మాదాయ శాఖ అధికారికంగా ప్రకటన తెలిపింది ఈ ఉత్సవాలకు సంబంధించిన టెండర్లను 9-1 -2025 గురువారం మధ్యాహ్నం 30 గంటల ఇరవై నిమిషాలకు శ్రీశ్రీశ్రీ చిలకల గండ ముత్యాలమ్మ ఆలయం సన్నిధానం నందు దేవాదాయ శాఖ అధికారుల సమక్షంలో టెండర్ కం వేలంపాట నిర్వహించడం జరుగుతుంది. ఈ సెంటర్ నందు ఆలయం ప్రాంగణం లో 26-3-2025 నుండి1-4-2025 వరకు సుమారు ఏడు రోజుల వరకు (జాయింట్ వీల్) రంగులరాట్నం ఇప్పటకు రెండు లక్షల రూపాయల వరకు ధారావత్తు. 26-3-2025నుండి1-4-2025 వరకు కొబ్బరికాయలు మరియు పూజా సామాగ్రి విక్రయాలు జరిపేందుకు



25వేల రూపాయలు ధారావత్ మరియు26-3-2025నుండి1-4-2025 వరకు కొబ్బరి చెప్పులు పోగు చేసుకొనుటకు 20వేల రూపాయలు దారావత్తు మరియు26-3-2025నుండి1-4-2025 వరకు ఐస్ క్రీము మరియు కూల్ డ్రింక్ అమ్ముకొనుటకు 25 వేల రూపాయలు ధారావత్తు మరియు 26-3-2025నుండి1-4-2025 వరకు లడ్డు పులిహోర ప్రసాదములు అమ్ముకొనుటకు ఏడు రోజులు విక్రయాలు జరిపేందుకు టెండర్ల ద్వారా వేలం ప్రకటించడం జరిగిందని ముందుగా వేలంపాటలో పాల్గొనవలసిన వారు డిపాజిట్ పైకాన్ని డిడి రూపంలోనే దేవస్థానం నిర్వాహణ అధికారి వారి పేరున యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా వినాయకపురం బ్రాంచ్ నందు చెల్లించి డిడి తీయాలని అటువంటి డిడి జిరాక్స్ ను టెండర్ ఫామ్ కు అంటించాలని టెండర్ ఫార్మ్ కేవలం 100 రూపాయల మాత్రమే నిర్ణయించడం జరిగిందని ఇటువంటి వాటిని 5-1-2025నుండి7-1-2025 మంగళవారం వరకు దేవస్థానంలో ఆహ్వానించబడతాయని దేవస్థానం అధికారులు ప్రకటన రూపంలో తెలిపారు.

## రాములు కన్నుమూత బాధాకరం

**ఎమ్మెల్యే మురళి నాయక్**



**(తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 4:** మండలంలోని ఆలేరు గ్రామానికి చెందిన పోతరాజు రాములు కన్నుమూత బాధాకరమని ఎమ్మెల్యే డా.మురళి నాయక్ విచారం వ్యక్తం చేశారు. శనివారం ఆయన ఆలేరుకు వెళ్లి రాములు భౌతిక కాయాన్ని పూలమాల ఉంచి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి, అండగా ఉంటామన్నారు. ఎమ్మెల్యేతో కాంగ్రెస్ సీనియర్ నాయకులు సత్యపాల్ రెడ్డి, లక్ష్మారెడ్డి, బాలాజీ నాయక్, డైరెక్టర్, మల్లేశం, నజీమ్, శివ, సుమన్, యుగేందర్, గౌస్, సుధాకర్ ఉన్నారు.

## నమ్మలేక పోతున్నానే లవ్ సాంగ్ రిలీజ్ చేసిన పల్లవి ప్రశాంత్



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 4, (తెలంగాణ పత్రిక) సిద్దు ప్రొడక్షన్స్ యూట్యూబ్ ఛానల్లో నమ్మలేక పోతున్నానే లవ్ ఫెయిల్యూర్ సాంగ్ ను బిగ్ బాస్ 7 విన్నర్ పల్లవి ప్రశాంత్ చేతుల మీదుగా పాటను యూనిట్ సభ్యులు శనివారం రిలీజ్ చేసారు. ఈ పాటకు నిర్మాతగా శ్రీరసాగరం సిద్దు, కథ, లిరిక్స్, దర్శకత్వం నాగరాజ్ పెర్క, సంగీతం ఇంద్రజిత్, సింగర్ హన్మంత్ యాదవ్, కెమరామెన్ చిక్కు నంది, నటీనటులుగా నజీమ్, వాణి అగర్వాల్, రాజు ఎర్నాదై, జగదీష్, ధనలక్ష్మి, లావణ్య, భాస్కర్, దేవేందర్, సౌందర్య తదితరులు వ్యవహరించారు. ఈ కార్యక్రమంలో వారందరూ పాల్గొన్నారు.

## సోషల్ టాలెంట్ టెస్ట్ లో ZPHS స్కూల్ విద్యార్థుల ప్రభంజనం...

**మల్లాపూర్ జనవరి 4 2025 తెలంగాణ పత్రిక)** మల్లాపూర్ మండలంలోని వి.వి.రావ్ పేట జెడ్పీహెచ్ఎస్ హై స్కూల్ కు చెందిన విద్యార్థులు జగిత్యాల జిల్లాలో జరిగిన ఇంగ్లీష్ సోషల్ టాలెంట్ టెస్ట్ లో ప్రతిభ కనబరిచారు. దీనిలో మొదటి స్థానం %వీ%. హన్షిత్ రెండవ స్థానంలో J గీతిక లకు ఉపాధ్యాయుని ఉపాధ్యాయుల బృందం అభినందనలు తెలియజేశారు



# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు

**-రాష్ట్ర బీసి, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్**




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4:**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలిజిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రొడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీగురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలిరోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ విస్తృతంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్%డ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు.

రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్లు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల పాఠ్యాంశం లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి డ్రైవింగ్ లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార పదార్థాల నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, నిత్యావసర సరుకులు సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్లు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్ మాట్లాడుతూ, రోడ్డు భద్రతా మాసోత్సవాల సందర్భంగా




విస్తృతంగా జిల్లా ప్రచార కార్యక్రమాలు, ర్యాలీలు,రంగోలి, వ్యాస రచన పోటీలు నిర్వహించాలని అన్నారు. జిల్లాలో తెలంగాణ సాంస్కృతిక సారధుల చే గ్రామ గ్రామాన పాటల రూపంలో ప్రజలకు అవగాహన కల్పించాలని అన్నారు.

ప్రమాదాలు జరిగిన వెంటనే బాధితులను అంబులెన్స్ లో ఏ ఆసుపత్రికి తీసుకవెళ్లలో తెలిపే విధంగా ఆసుపత్రుల వివరాల బోర్డులు ఏర్పాటుచేయాలని సూచించారు.జిల్లాలో బ్లాక్ స్పాట్ లను గుర్తించి ఆయా ప్రాంతాల్లోని హాస్పిటల్ లో వైద్య సౌకర్యాలు ఉండే విధంగా ఏర్పాట్లు చేయాలనీ తెలిపారు. జాతీయ రహదార్లు, ఆర్.టీ.సి. లలో కంటి పరీక్షలు నిర్వహించాలని తెలిపారు.

ప్రమాదాల నివారణకు ప్రతీ ఒక్కరు హెల్మెట్ ధరించే విధంగా అవగాహన కల్పించాలని తెలిపారు. పాఠశాలలు, కళాశాలల వద్ద ట్రాఫిక్ రూల్స్ తెలిపే విధంగా సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలని తెలిపారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ నరసింహారెడ్డి, జిల్లా రవాణా శాఖాధికారి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. చంద్రశేఖర్, జిల్లా విద్యా శాఖాధికారి రాజు, పంచాయతీరాజ్, రోడ్లు భవనాలు, తదితర శాఖల అధికారులు పాల్గొన్నారు.

# రహదారి భద్రతా మాసోత్సవాలపై అవగాహన కల్పించాలి

**- పాఠశాలల్లో ట్రాఫిక్ అవగాహన పార్కులు ఏర్పాటు చేయాలి**

**- జిల్లాల్లో ప్రమాదాలు జరిగే ప్రాంతాలను గుర్తించాలి- జిల్లా, మండల కేంద్రాల్లో భారీ ర్యాలీలు చేపట్టాలి- జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ లో మంత్రి పొన్నం ప్రభాకర్**



**సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 04 (తెలంగాణ పత్రిక):** జాతీయ రహదారి భద్రత మాసోత్సవాలలో భాగంగా గ్రామగ్రామాన రహదారి భద్రత పై అవగాహన కల్పించాలని రాష్ట్ర రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ గౌడ్ సూచించారు. ఈనెల 3 నుండి ప్రారంభమైన రహదారి భద్రతా మాసోత్సవాలు జనవరి 31 వరకు జరగనుండడంతో జిల్లాల్లో చేసే కార్యక్రమాలు వివిధ డిపార్ట్మెంట్ ల సమన్వయంతో సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్ లతో శనివారం విడియో కన్ఫరెన్స్ నిర్వహించారు. స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులు ,ఆర్టీసీ అధికారులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ప్రతి రోజూ రోడ్డు ప్రమాదాల్లో 20 మంది మరణిస్తున్నారని దానిని పూర్తిగా తగ్గించడానికి అందరూ కలిసి పని చేయాలని సూచించారు. రోడ్డు ప్రమాదాలు ప్రధానంగా అధిక వేగం, మద్యం సేవించి వాహనం నడపడం, ఫోన్ మాట్లాడుతూ డ్రైవింగ్ విశ్రాంతి లేకుండా డ్రైవింగ్ నడపడం లాంటి కారణాలవల్ల 80 శాతం ప్రమాదాలు జరుగుతున్నాయని తెలిపారు. రోడ్డు ప్రమాదాలను తగ్గించడానికి ట్రాఫిక్ నిబంధనల విషయంలో కఠినంగా వ్యవహరిస్తున్నామన్నారు. రోడ్డు నిబంధన ఉల్లంఘించిన వారిపై లైసెన్సులు రద్దు చేస్తున్నట్లు చెప్పారు. అలాగే చేస్తే జైలు శిక్ష విధించబడుతుందనీ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. 7 వ తేది రోడ్డు భద్రత పై జాతీయ మాసోత్సవాల్లో భాగంగా కేంద్ర రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కారీ సమావేశంలో చర్చిస్తామన్నారు.రహదారి భద్రతాపై జిల్లా స్థాయిలో నిర్వహించాల్సిన కార్యక్రమాలపై దిశా నిర్దేశం చేశారు. జిల్లాల్లో అవగాహన సదస్సులు, సెమినార్లు, వర్క్ షాప్ లు నిర్వహించాలి, పాఠశాలలు, కాలేజీలు, గురుకుల విద్యా సంస్థలు, వృత్తి శిక్షణ సంస్థల్లో ప్రత్యేక అవగాహన కార్యక్రమాలు ఏర్పాటు చేయాలని సూచించారు. రహదారి భద్రతా నిబంధనల పై ప్రచార రథాలు, పోస్టర్ క్యాంపెయిన్ లు ఏర్పాటు చేయాలని సూచించారు. ప్రమాదాలు నివారించడానికి ట్రాఫిక్ నియంత్రణపై అవగాహన కల్పించడం, ప్రమాద ప్రదేశాలను గుర్తించి సైన్ బోర్డులు ఏర్పాటు చేయడం, ముఖ్య రహదారుల్లో రహదారి నిబంధనల పర్యవేక్షణ చేయాలని చెప్పారు. అతివేగం, మద్యం సేవించి వాహనాలు నడపడం.. మొబైల్ మాట్లాడుతూ డ్రైవింగ్ చేస్తున్న వారిపై ఎన్ఫోర్స్మెంట్ తనిఖీలు, హెల్మెట్, సీట్ బెల్ట్ ల వినియోగం కఠిన నియమాలు అమలు చేయడం చేయాలన్నారు. రవాణా శాఖ, ఆర్ అండ్ బి శాఖ, పోలీస్ శాఖ, పాఠశాల విద్యా శాఖ, నేషనల్ హైవేస్ అథారిటీ, ఇతర సంబంధిత శాఖలతోజిల్లా రోడ్డు భద్రతా కమిటీ సమావేశాలు ఏర్పాటు చేయాలని సూచించారు. జిల్లాలో మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు స్థానిక ప్రజా ప్రతినిధులు ప్రముఖ వ్యక్తులను రోడ్డు భద్రతా మాసోత్సవాల్లో భాగస్వామ్యం చేయాలని, స్థానిక ప్రింట్, ఎలక్ట్రానిక్ మీడియా ద్వారా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలన్నారు. పాఠశాల విద్యార్థులకు డ్రాయింగ్, వ్యాసరచన, రహదారి భద్రతాపై క్విజ్ పోటీలు నిర్వహించాలని... పాఠశాల విద్యార్థుల చేత జిల్లా మరియు మండల కేంద్రాల్లో హెల్మెట్ ధరించిన వాహనదారులతో బైక్ ర్యాలీలు తీయాలని




చెప్పారు. విద్యాశాఖ ఆధ్వర్యంలో ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో ట్రాఫిక్ చిల్డ్రన్ అవగాహన పార్క్ ఏర్పాటు చేసేలా చూడాలి ఇందుకు సంబంధిత జిల్లా కలెక్టర్, జిల్లా విద్యాశాఖ అధికారులు చొరవ తీసుకోవాలని అన్నారు. బస్ స్టాండ్లు, రైల్వే స్టేషన్లు ట్రాఫిక్ కూడళ్ళ వద్ద అవగాహన బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని, డ్రైవర్లకు హెల్త్ క్యాంప్ లు ఏర్పాటు చేయాలన్నారు. టోల్ గేట్ల వద్ద వాహనదారులు సీట్ బెల్ట్ ధరించడం రోడ్ సేఫ్టీపై అవగాహన కల్పించాలి. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో హుస్నాబాద్ ఆర్డీఓ కార్యాలయం నుండి జిల్లా కలెక్టర్ ఎం.మనుచౌదరి పాల్గొన్నారు.




# కారు ఢీకొని బీహార్ వ్యక్తి మృతి



**తెలంగాణ పత్రిక, మిర్యాలగూడ జనవరి 04**:కారు ఢీకొని బీహార్ కు చెందిన వ్యక్తి మృతి.వివరాలు ప్రకారం దోరగా సహాని (45) బీహార్ రాష్ట్రానికి చెందిన వ్యక్తి జీవనోపాధి కోసం నల్లగొండ జిల్లా మిర్యాలగూడ సమీపంలో మహర్షి రైస్ మిల్ నందు పనిచేయుచున్నాడు.శుక్రవారం రాత్రి 10 గంటల 45 నిమిషాలకు రైస్ మిల్ ముందు ఉన్న అద్దంకి నార్కట్పల్లి రహదారి దాటుతున్న క్రమంలో ఆ సమయంలో గుంటూరు నుంచి హైదరాబాద్ వైపు వెళుతున్న ఒక తార్ ఎరుపు రంగు కారు సహానిని ఢీకొట్టడంతో వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు.వ్యక్తి మరణానికి కారణమైన కారు ఆపకుండా అక్కడి నుంచి తప్పించుకుని వెళ్ళిపోయింది. సమాచారం మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపడుతున్నట్లు వేములపల్లి ఎస్సై డి.వెంకటేశ్వర్లు తెలిపారు.

## వాకిలి ఊడుస్తుండగా గొలుసు అపహరణ..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 04వృద్ధురాలి మెడలో నుంచి గొలుసు ఎత్తుకెళ్లిన ఘటన నగరంలో చోటు చేసుకుంది. మూడో టౌన్ పరిధిలోని గౌతమ్ నగర్లో అనసూయ అనే వృద్ధురాలు శనివారం తెల్లవారుజామున ఇంటి ముందు వాకిలి ఊడుస్తోంది. ఈ సమయంలో దుండగుడు నడుచుకుంటూ వచ్చి వృద్ధురాలి మెడలో నుంచి రెండు తులాల గొలుసు లాక్కుని పరారయ్యాడు. బాధితురాలి ఫిర్యాదు మేరకు మూడో టౌన్ పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# ఘనంగా అక్షరం ప్రదాత లూయిస్ బ్రెయిలీ జయంతి

**కోటగిరి( తెలంగాణ పత్రిక) జనవరి 4**వ.వికలాంగుల హక్కుల జాతీయ వేదిక ఎన్ .పి.ఆర్.డి. నిజామాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో 216 లూయిస్ బ్రెయిలీ ప్రపంచంలోనే విద్య అభివృద్ధి కోసం నిరంతరం కృషి చేసి ప్రత్యేక లిపిని కనిపెట్టి జీవితాల్లో వెలుగు నింపిన మహనీయుడు లూయిస్ బ్రెయిలీ అని పేర్కొన్నారు....... అక్షరం ప్రదాత లూయిస్ బ్రెయిలీ 2001వ. జయంతి బోధన్ పట్టణంలోని లయన్స్ కంటి ఆస్పటల్ ఆవరణలో జిల్లా అధ్యక్షుడు గైని రాములు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమం సందర్భంగా జిల్లా ప్రధాన కార్యదర్శి ఏ శాల గంగాధర్.. మాట్లాడుతూ ....లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్నటువంటి అనేకమంది చీకటి జీవితాల్లో వెలుగుని నింపినా వారిని ఆదర్శవంతంగా తీసుకొవలన్నారు. నేడు ఉన్నటువంటి అందులు వికలాంగులు విద్యను నేర్చుకొని అనేక ప్రభుత్వ ఉద్యోగాలు ప్రైవేటు ఉద్యోగాలు సాధించి సమాజానికి సేవ చేస్తూ సకలంగులకు మేమేమి తక్కువ కాదని నిరూపించుకోవడం జరిగింది. వారి జీవితాన్ని



ఆ రకంగా ఆదర్శవంతంగా తీసుకొని ప్రపంచంలోని మేధావులుగా అందులు వికలాంగులు తయారు కావాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు షేక్ నజీర్ జిల్లా సాహ య కార్యదర్శి ముంజ సాయిలు జిల్లా కమిటీ సభ్యులు గంపల శంకర్ పల్లికొండ చింటూ నేహాల్ గంగారాం పోచయ్య లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులు చదువుతోపాటు క్రీడల్లో రాణించాలి - శెట్టిపల్లి

**తెలంగాణ పత్రిక ఖమ్మం: ఏన్కూర్ (జనవరి 4)**విద్యార్థులు క్రీడల్లో రాణించాలని ఏన్కూర్ సొసైటీ చైర్మన్ శెట్టిపల్లి వెంకటేశ్వరరావు అన్నారు. ఏన్కూర్ లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల క్రీడా మైదానాన్ని రోలర్ తో చదును చేయించే కార్యక్రమాన్ని శనివారం శెట్టిపల్లి వెంకటేశ్వరరావు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శెట్టిపల్లి నారాయణ, బసవమ్మ చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో ఖమ్మం పట్టణ ప్రముఖ వైద్యులు డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరరావు కళాశాల అభివృద్ధికి, క్రీడ మైదానాన్ని బాగు చేయించడం అభినందనీయమన్నారు. అధ్వానంగా ఉన్న క్రీడ మైదానాన్ని అందంగా తయారు చేశారని ఇది కళాశాల విద్యార్థులతో పాటు ప్రజలకు ఎంతో ఉపయోగపడుతుందన్నారు. ఈ సేవ స్ఫూర్తిని ప్రతి ఒక్కరూ ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కళాశాల క్రీడా మైదానాన్ని బాగు చేయించిన డాక్టర్ శెట్టిపల్లి నాగేశ్వరావు కు కళాశాల ప్రిన్సిపల్




ఎం సింహాచలం, అధ్యాపకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు కడియాల కోటేశ్వరరావు, గ్రామస్తులు దారా చక్రధర్ రావు , ఈఊరి సైదులు, అక్క సాని నాగేంద్రబాబు, అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# వైకల్యాన్ని అధిగమించి ఎంచుకున్న రంగాలలో విజయం సాధించాలి

**- మంచిర్యాల జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్**



**నస్పూర్, జనవరి 4 (తెలంగాణ పత్రిక)**: ఎందరో అంధ దివ్యాంగులు తమ వైకల్యాన్ని అధిగమించి తాము ఎంచున్న రంగాలలో విజయం సాధించారని, వారిని ఆదర్శంగా తీసుకొని జీవితంలో ముందుకు సాగాలని జిల్లా అదనపు కలెక్టర్ సబావత్ మోతిలాల్ అన్నారు. శనివారం లూయిస్ ట్రెయిలీ 216వ జయంతిని పురస్కరించుకొని జిల్లాలోని నస్పూర్లో గల సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో జిల్లా మహిళ, శిశు, దివ్యాంగులు, వయోవృద్ధుల సంక్షేమశాఖ ఆధ్వర్యంలో నిర్వహించిన వేడుకలలో జిల్లా సంక్షేమాధికారి రౌఫ్ఖాన్, ఎస్.సి. కార్పొరేషన్ ఈ. డి. దుర్గాప్రసాద్, జిల్లా యువజన క్రీడా శాఖ అధికారి కీర్తి రాజ్బీరు లతో కలిసి హాజరై అంధ




దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేశారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ దివ్యాంగులు వైకల్యం ఉందని నిరాశ పడకుండా వైకల్యాన్ని ఎదురించి ఉన్నత స్థాయిలో నిలిచిన వారిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగాలని తెలిపారు. లూయి ట్రెయిలీ అంధులకు అందించిన సేవలు చిరస్మరణీయమని, లూయి ట్రెయిలీ అందించిన బ్రెయిలీ లిపి ద్వారా ఎంతో మంది అంధులు ఉన్నత స్థానాలలో నిలిచారని అన్నారు. వైకల్యం అనేది శరీరానికి మాత్రమేనని మనసుకు, ఆలోచనకు కాదని, పిల్లలు అందరు కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి ఎదగాలని, ఎంచుకున్న లక్ష్యాన్ని అధిగమించి మరింత మందికి స్ఫూర్తిగా నిలువాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎఫ్. ఆర్. ఓ. ఫర్జానా బేగం, డి.సి.పి. ఓ. ఆనంద్, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# డిమాండ్స్ డే పోస్టర్ ఆవిష్కరణ

**(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 4:** రైతాంగ సమస్యల పరిష్కారం కోరుతూ ఈనెల 9 న, జిల్లా కేంద్రం మానుకోటలో నిర్వహించే ఆలిండియా డిమాండ్స్ డే ధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆ పోస్టర్ను శనివారం ఇనుగుర్తిలో ఎఐయుకెఎస్ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. కార్యక్రమంలో ఏఐయుకేఎస్ జిల్లా కార్యదర్శి పైండ్ల యాకయ్య,వ్యకస జిల్లా నాయకులు పెరుమాండ్ల జానకి రాములు,శ్రీశైలం,యాకయ్య వెంకట్, కొమురయ్య పాల్గొన్నారు.



# గంగపుత్ర అభివృద్ధి కమిటీ జనరల్ బాడీ సమావేశమై టి సాయిలు ఉపాధ్యక్షులుప్రెస్ మీట్..

**నిజామాబాద్ ( తెలంగాణ పత్రిక)** జిల్లా ప్రతినిధి జనవరి 04రోజున జిల్లా గంగపుత్ర అభివృద్ధి కమిటీ తోకల సాయిలు అధ్యక్షతన నిర్వహించడం జరిగినది ఈ సమావేశంలో అధ్యక్షులుగా పూర్తి బాధ్యతలు తోకల సాయిలకు ఇవ్వడం జరిగినది ఇట్టి సమావేశంలో జిల్లాలో 50% ఉచిత చాప పిల్లల పంపిణీ లో భాగంగా పంపిణీ జరగని సొసైటీలకు ఆర్థిక సాయం తో పాటు కౌలు రకం తాసిల్ మాఫీ చేయాలని సంఘం తీర్మానించినది జిల్లాలోజి హెూల్సేల్ ఫిష్ మార్కెట్ కొరకు నిధులుకేంద్ర ప్రభుత్వం కేటాయించి రెండు కోట్ల నిధులు కేటాయించిన సంవత్సరం కాలం పూర్తయినప్పటికీ ఇప్పటికీ పనులను ప్రారంభించలేదు ప్రభుత్వం వెంటనే చొరవ తీసుకొని హెూల్సేల్ ఫిష్ మార్కెట్ పనులను ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరడమైనది అదేవిధంగా మత్స్య శాఖకు సంబంధించిన అర్సపల్లి భూమి యొక్క ఆరు ఎకరాల 26 గుంటల భూమికి పోడు చే సి పట్ట పాసుబుక్కులను మత్స్యశాఖ కు ఇవ్వాలని కమిటీ కోరడమైనది అదే విధంగా డిచ్పల్లి ఫిష్ మార్కెట్ కొరకు గత ప్రభుత్వము 50 లక్షల నిధులను కేటాయించినప్పటికీ దాని నుండి 25 లక్షలు నిధులు వచ్చిన ఇప్పటివరకు పనులు ప్రారంభించలేదు వెంటనే పనులు ప్రారంభించాలని కమిటీ తీర్మానించనైనది ప్రభుత్వము ఏదైతే పారదర్శకంగా ఇంద్ర క్రాంతి పథకం కింద సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా జిల్లాకు ఒక మొబైల్ ఫిష్ వేకిల్ ను ప్రవేశపెట్టిందో దానిని జిల్లాకే పరిమితం కాకుండా ప్రతి మండలానికి ఒక వెహికల్ ఇచ్చే విధంగా ప్రభుత్వం చర్య తీసుకోవాలని ప్రభుత్వాన్ని




కమిటీ కోరడం జరిగినది %ణఖీజం% ఎన్నికలను జిల్లాలో నిర్వహించాలని కమిటీ తీర్మానించనైనది ఇట్టి సమావేశంలో అధ్యక్షులు తోకల సాయిలు ఉపాధ్యక్షులు మీసాల రవి ప్రధాన కార్యదర్శి బాలగంగాధర్ కోశాధికారి దుంపల సుధీర్ కుమార్ ప్రచార కార్యదర్శి శ్రీనివాస్ లింగం ముఖ్య సలహాదారులు బాలయ్య పల్లికొండ నరసయ్య లీగల్ అడ్వైజర్ దుబ్బాక రవి %ణజజదీ% డైరెక్టర్ కోరట్పల్లి ఆనంద్ కార్యవర్గ సభ్యులు పాముల శంకర్ ఉస్కెల గంగారం రాంబుల్ల పోతన్న పల్లికొండ పోశెట్టి దుంపల నరసయ్య జులారి నర్సయ్య తోపారం రాజేశ్వర్ డి గంగాధర్ తేదీ7-1-2025 రోజున గంగపుత్ర పితామహులు సంధిరి బాలయ్య గారి 58వ వర్ధంతి అభివృద్ధి సంఘం ఆధ్వర్యంలో జిల్లాలో నిర్వహించాలని అర్సపల్లిలో జరపాలని తీర్మానించినది అదే విధంగా ప్రతి గ్రామంలో వారి ఫోటోలు పెట్టి పూలదండలతో అలంకరించి 58వ వర్ధంతి సభలు నిర్వహించాలని గ్రామ సొసైటీలలో పెద్ద ఎత్తున నిర్వహించాలని కమిటీ తీర్మానించనైనది ఇట్టి సమావేశంలో జిల్లా గంగ పుత్రులు పాల్గొనడం జరిగినది ఆధ్వర్యంలో సమావేశమైఅధ్యక్షతన సమావేశం.

# నూతన రెవెన్యూ చట్టంతో ( ఎల్ టి ఆర్ )1/70 చట్టానికి తూట్లు



**వెంకటాపురం, (తెలంగాణ పత్రిక) జనవరి 4** ములుగు జిల్లా వెంకటాపురం మండలంలో ఆలుబాక గ్రామంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ సమావేశం ఏర్పాటు చేయడం జరిగింది. ఈ సమావేశంలో ఆదివాసి సంక్షేమ పరిషత్ వెంకటాపురం మండల ఉపాధ్యక్షులు తాటి రాంబాబు మాట్లాడుతూ ఐదవ షెడ్యూల్ ప్రాంతంలో తెలంగాణ రాష్ట్రం ఆవిర్భావం నాటి నుండి నేటి వరకు ఆదివాసుల స్థితిగతులు ఇబ్బందికరంగా మారాయని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల వైఫల్యాలు ఆదివాసుల పట్ల ఇరంకుశ వైఖరి ఆదివాసి హక్కులను చట్టాలను హరించడం కోసమే అని మండిపడ్డారు. భారత రాజ్యాంగం ఆదివాసుల భూములకు సంబంధించిన క్షేత్ర స్థాయి పరిశీలన చేసి రక్షణ కవచం కల్పించే ( ఎల్ టి ఆర్) 1/70 చట్టాన్ని తూట్లు పొడిచే విధంగా నూతన రెవెన్యూ చట్టం తో రాష్ట్ర ప్రభుత్వం కుట్ర పూర్తిగా వ్యవహరిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏజెన్సీ ప్రాంతంలో నూతన రెవెన్యూ చట్టాన్ని అమలు చేయవద్దని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు. ఆదివాసులు సాగులో ఉన్న ప్రభుత్వ అసైన్మెంట్ భూములకు పట్టాలు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మీడియం అర్జున్, సంధ కన్నయ్య, మడకం ప్రసాద్ , మడి సమ్మయ్య, కుంజ నాగేశ్వరరావు, తదితరులు పాల్గొన్నారు

# జిఎంఆర్ పాలిటెక్నిక్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలి

**- యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 04, (తెలంగాణ పత్రిక):**గజ్వేల్ పట్టణ కేంద్రంలో ఉన్న జిఎంఆర్ పాలిటెక్నిక్ హాస్టల్ విద్యార్థుల సమస్యలు వెంటనే పరిష్కరించాలని యుఎస్ఎఫ్ఐ గజ్వేల్ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో శనివారం నిరసన వ్యక్తం చేశారు. అనంతరం యుఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ సభ్యులు నాచారం శేఖర్ మాట్లాడుతూ ప్రభుత్వం స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేయకపోవడంతో మెస్ బిల్లులు కట్టలేక హస్టల్ విద్యార్థులు ఇబ్బందులకు గురవుతున్నారని అన్నారు. గతంలో రెసిడెన్షియల్ హాస్టల్ గా ఉండేది, దానిని స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ గా మార్చి విద్యార్థులే హాస్టల్ నడుపుకోవాలి, ప్రతినెల బిల్లు కట్టుకోవాలి అని ప్రైవేటు హాస్టల్ మాదిరిగా జిఎంఆర్ పాలిటెక్నిక్ హాస్టల్ మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. దీని కారణంగా పేద మధ్యతరగతి విద్యార్థులు మాత్రమే చదువుకుంటున్న హాస్టల్లో ఈ విధంగా మెస్ బిల్లులు కట్టుకోవడం అనేది వారికి తీవ్ర ఇబ్బందికి గురి చేస్తుందని అన్నారు. విద్యార్థులు మేము మెస్ బిల్లులు కట్టలేక పోతున్నామని విన్నవించుకుంటే బిల్లు కట్టకపోతే హాస్టల్ కొనసాగదు, దాని కారణంగా హాస్టల్ మూసి వేయాల్సి వస్తుందని ప్రభుత్వం హాస్టల్ ఇన్చార్జిలపై ఒత్తిడి తేవడంతో గత్యంతరం లేక హాస్టల్ ఇన్చార్జులు విద్యార్థులపై ఒత్తిడి తేవడం కొంతమంది విద్యార్థులు కళాశాలకు రావడం లేదని, కొంతమంది కట్టలేని స్థితిలో ఉన్నారని పేర్కొన్నారు. దీని కారణంగా నిత్యవసర సరుకు నెలలు తరబడి బిల్లులు కట్టలేక హాస్టల్ ఇన్చార్జిలకు హాస్టల్ కొనసాగించడం కష్టంగా మారిందన్నారు. జిఎంఆర్ పాలిటెక్నిక్ కళాశాలలో చదువు కునే విద్యార్థులు అందరూ నాన్ లోకల్ వారు కావడంతో హాస్టల్ లో తప్పనిసరిగా ఉండాల్సి వస్తుందని స్పష్టం చేశారు. విద్యార్థులు అప్లికేషన్ చేసుకునేటప్పుడు జిఎంఆర్ పాలిటెక్నిక్ అని చూసే రెసిడెన్షియల్ హాస్టల్ ఉంటుందనే నమ్మకంతో విద్యార్థులు వస్తే వారికి మెస్ బిల్లులు కట్టాలి అని చెప్పడంతో చాలామంది కట్టలేని స్థితిలో ఉండడం జరుగుతుందన్నారు. దీని కారణంగా హాస్టల్ మూసివేయాల్సి వస్తుంది కాబట్టి ప్రభుత్వం ఈ సమస్యను దృష్టిలో పెట్టుకొని స్కాలర్షిప్, రియంబర్స్మెంట్ విడుదల చేసి ఈ హాస్టల్ని మళ్లీ రెసిడెన్షియల్ చేయాలని వారు ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. గత




ప్రభుత్వం రెసిడెన్షియల్ హాస్టల్ నుండి స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ గా మార్చింది, ప్రజా పాలన అని చెప్పుకునే ఈ ప్రభుత్వం స్టూడెంట్ మేనేజ్మెంట్ హాస్టల్ నీ రెసిడెన్షియల్ హాస్టల్ గా మార్చాలని ప్రభుత్వాన్ని కోరారు. లేనియెడల విద్యార్థులతో పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో యుఎస్ఎఫ్ఐ డివిజన్ నాయకులు ప్రవీణ్, రంజిత్ విద్యార్థులు పాల్గొన్నారు.

# యుటిఎఫ్ క్యాలెండర్ ఆవిష్కరణ




**కొండపాక, జనవరి 04, (తెలంగాణ పత్రిక):**తెలంగాణ రాష్ట్ర యుటిఎఫ్ క్యాలెండర్ ను దుద్దెడ గ్రామంలోని హైస్కూల్లో శనివారం ఆవిష్కరించారు. కాంప్లెక్స్ హెచ్ఎం లక్ష్మి చేతుల మీదుగా దుద్దెడ హైస్కూల్లో ఆవిష్కరించారు. అనంతరం జిల్లా ప్రధాన కార్యదర్శి యాదగిరి ఆధ్వర్యంలో గురుకుల పాఠశాల కేంద్రంగా ఆవిష్కరించారు. ఆయా కార్యక్రమాల్లో గురుకులాల జిల్లా కన్వీనర్ కృష్ణ, పాఠశాలల ఉపాధ్యాయ బృందం, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ స్టేషన్ నుండి ఎత్తుకెళ్లిన బైక్ మహారాష్ట్రలో లభ్యం చోరీకి పాల్పడింది ఎవరనే విషయంపై పోలీస్ ల ఆరా

**నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 02**ట్రాఫిక్ పోలీసు స్టేషన్ నుండి చోరీకి గురైన ద్విచక్ర వాహనం మహారాష్ట్ర లభ్యమై%శీ%ది. గత వారం రోజుల క్రితం ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి వాహనం చోరీకి గురి కావడం చర్చనీయాంశంగా మారింది. నగరంలోని ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి ద్విచక్ర వాహనంచోరీకి గురి కావడం పోలీసుల నిర్లక్ష్యానికి నిదర్శనంగా నిలిచింది. . తీర్మ న్ పల్లికి చెందిన నాగరాజు అనే వ్యక్తి వారం రోజుల క్రితం జిల్లా కేంద్రానికి వచ్చాడు. ట్రాఫిక్ పోలీసుల వాహనాల తనిఖీలో భాగంగా త్రిబుల్ రైడ్ తో వెళ్తున్న నాగరాజును పోలీసులు పట్టుకున్నారు. ట్రాఫిక్ పోలీసులు పట్టుకుని బైక్ ను పోలీస్ స్టేషన్ కు తరలించారు. పోలీస్ స్టేషన్లో స్థలం లేకపోవడంతో స్టేషన్ బయట వాహనాన్ని పార్క్ చేశారు. మరుసటి రోజు వాహనదారుడు చాలాన్ చెల్లించి వాహనం తీసుకెళ్లేందుకు పోలీస్ స్టేషన్ కు వచ్చాడు. తన బైక్ కనిపించకపోవడంతో తీవ్ర ఆందోళనకు గురయ్యాడు. ఇదే విషయాన్ని ట్రాఫిక్ పోలీసులకు అడగడంతో వారు సరైన సమాధానం చెప్పలేదు. తన బైకు చోరీకి గురిందని భావించి వెంటనే సంబంధిత వన్ టౌన్ పోలీస్ స్టేషన్ లో ఫిర్యాదు చేశాడు. బాధితులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకున్న పోలీసులు చోరీకి గురైన వాహనం కోసం గాలింపు చర్యలు చేపట్టారు. చోరీ జరిగిన వాహనం



మహారాష్ట్రలో ఉన్నట్టు గుర్తించి వాహనాన్ని స్వాధీనం చేసుకున్నారు. ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ లో బైక్ దొంగతనం జరగడం చర్చకు దారి తీసింది. వాహనాన్ని చోరీచేసిన దొంగలు ఎవరనే విషయాన్ని పోలీసులు గోప్యంగా ఉంచారు. వాహన చోరీ కేసులో ఓ కానిస్టేబుల్,, ఓ విలేఖరి ఉన్నట్లు ప్రచారం జరుగుతుంది. వారి పేర్లు వెల్లడించేందుకు పోలీస్ అధికారులు నిరాకరించడం పై పలు అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. పోలీసుల రక్షణ వలయంగా నిలిచిన ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నుండి తనిఖీలో పట్టుకున్న వాహనం చోరీకి గురికావడం జరిగే పని కాదని తెలుస్తుంది. దీని వెనుక బలమైన వారే ఉండడం వల్లే వివాహనం చోరీకి గురైనట్లు సమాచారం.

# నిషేధిత చైనా మాంజాను అమ్మితే చర్యలు తప్పవు

**- వినియోగించినా చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటాం**

**- మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నాం**

**- పోలీస్ కమిషనర్ డాక్టర్ బి.అనురాధ**

సిద్దిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 4, (తెలంగాణ పత్రిక):ప్రభుత్వం నిషేధించిన చైనా మాంజాను జిల్లాలో ఎక్కడైనా క్రయవిక్రయాలు జరిగినా.. వినియోగించినా కఠిన చర్యలు తీసుకుంటామని పోలీస్ కమీషనర్ డాక్టర్ అనురాధ హెచ్చరించారు. జిల్లా పరిధిలో చైనా మాంజా విక్రయాలపై స్పెషల్ డ్రైవ్ నిర్వహిస్తున్నట్లు ఆమె పేర్కొన్నారు. చైనా మంజాతో మనుషులతో పాటు పక్షులకు ప్రమాదం పొంచి ఉ ందని అన్నారు. చైనా మాంజాతో తలెత్తే అనర్థాలపై అందరూ అవగాహన కలిగి ఉండాలని అన్నారు. నైలాన్, సింథటిక్ దారాలు పక్షులకు, పర్యావరణానికి, మనుషులకు హాని చేస్తాయని అన్నారు. జాతీయ హరిత ట్రైబ్యునల్ ఆదేశాలను అనుసరించి రాష్ట్రంలో చైనా



మాంజా వినియోగాన్ని పూర్తిగా నిషేధించడం జరిగిందని అన్నారు. ఈ యొక్క చైనా మాంజాను అమ్మినా, రవాణా చేసినా సమాచారం ఉంటే సంబంధిత పోలీస్ స్టేషన్ లకు గాని, డయల్ 100 కిగాని ఫోన్ చేసి సమాచారం అందించాలని సీపీ సూచించారు.

# సీఎం రిలీఫ్ ఫండ్ పేదలకు వరం

**కౌన్సిలర్ దేశిడీ శేఖర్ రెడ్డి**


తెలంగాణ పత్రిక,మిర్యాలగూడ జనవరి 04:మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో గల పులిమెడు ఆశ్రమంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి సహకారంతో రెడ్డి కాలనీ కౌన్సిలర్ దేశిడి శేఖర్ రెడ్డి కాలనీకి చెందిన అయితే గాని మల్లికార్జున్ కి సీఎం రిలీఫ్ చెక్ పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి 25 వ వార్డు ఇంచార్జ్ గోదాల జానకి రామ్ రెడ్డి మాట్లాడుతూ గత ప్రభుత్వం కంటే సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మెరుగైన ప్రజా పాలన అందిస్తూ సీఎం సహాయ నిధికి అప్లై చేసుకున్నా కొద్ది వ్యవధిలోనే ఆపద్బాంధవుడు లాగా అతి త్వరలో చెక్కులు మంజూరు చేయడం జరుగుతుంది అని తెలియజేస్తూ ఈనాటి కాంగ్రెస్ ప్రభుత్వానికి సీఎం రేవంత్ రెడ్డి కి స్థానిక ఎమ్మెల్యే బత్తుల లక్ష్మారెడ్డి కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేస్తూ వర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో 27 వ వార్డు ఇంచార్జ్ గొట్టిముక్కల లక్ష్మణ్ యాది రెడ్డి,డప్పు శ్రీనివాస్, కుప్పాల



శ్రీనివాసరావు, పాలగడి రంగారావు,దేషిడి కిషోర్ రెడ్డి శ్రీనివాస్,తాళ్ల వెంకటరెడ్డి,యెర్నేని రామారావు,ఆంజనేయులు, ఖర్జూర రవి,శ్యాం సుందర్ రెడ్డి,రాజా, శివ,కొండల్,నరేందర్,శి వకోటి శివ. రమేష్ గౌడ్. ఓంకార్ రెడ్డి.దినేష్ రెడ్డి. వెంకటేశ్వర్లు సైదా ఆర్టిసి వెంకన్న రవి తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ పతకాలకు ఎంపికైన వారిని అభినందించిన జిల్లా ఎస్పీ

**జనవరి 4 (తెలంగాణ పత్రిక)** జగిత్యాల పట్టణంపోలీస్శాఖలో విశేషమైన సేవలందించినందుకు గాను రాష్ట్ర ప్రభుత్వం అందించే అత్యంత ప్రతిష్టాత్మకమైన పోలీస్ పతకాలు ఎంపికైన పోలీస్ సిబ్బంది జిల్లా ఎస్పీని పోలీస్ ప్రదాన కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలవడం జరిగింది. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. విధినిర్వహణలో భాగంగా కష్టించి పనిచేసే వారికి గుర్తింపు వస్తుందని అన్నారు. రానున్న రోజుల్లో కూడా ప్రజలకు ఉత్తమమైన సేవలు అందించి విధినిర్వహణలో నిజాయితీని కనబరుస్తూ మరెన్నో పథకాలు అందుకోవాలని ఎస్పి ఆకాంక్షించారు. పథకాలు సాధించిన వారి వివరాలుహెడ్ కానిస్టేబుల్ రాములు ( సేవ పథకం)హెడ్ కానిస్టేబుల్ ఉపేందర్ రాజు ( సేవ పథకం)హెడ్ కానిస్టేబుల్ మొయినుద్దీన్ (సేవ పథకం)హెడ్ కానిస్టేబుల్ నసీముద్దీన్ (సేవ పథకం)హెడ్ కానిస్టేబుల్ -శంకరయ్య (సేవ పథకం) హెడ్ కానిస్టేబుల్ - సయ్యద్ తకీయుద్దన్ (సేవ పథకం)హెడ్ కానిస్టేబుల్ పోచయ్య-(సేవ పథకం)హెడ్ కానిస్టేబుల్ మోహన్ లాల్-(సేవ పథకం).



# వానరానికి అంతక్రియలు చేసి వీడ్కోలు

**కుకునూరుపల్లి,జనవరి 04, (తెలంగాణ పత్రిక):**ప్రమాదవశాత్తు రాజీవ్ రహదారిపై వాహనం ఢీకొని మృతి చెందిన వానరాన్ని స్థానికులు అంత్యక్రియలు నిర్వహించి భక్తి భావంతో కూడిన మానవత్వాన్ని చాటుకున్నారు. కుకునూరు పల్లి మండల కేంద్రంలో శనివారం జరిగిన ఈ కార్యక్రమాన్ని చత్రపతి శివాజీ యూత్ సభ్యులు నిర్వహించారు. హిందూ సాంప్రదాయ పద్ధతిలో వానరానికి పూలమాలతో నివాళు లర్పించారు. అనంతరం సమాధి వద్ద ధహన సంస్కారాలు నిర్వహిం చారు. వానరానికి తది వేడుకలు పలికారు. కార్యక్రమంలో యూత్ సభ్యులు సంతోష్, రాజేష్ గౌడ్, మహేష్ గౌడ్, ఆకాష్ ముదిరాజ్, సాయి, పోలీస్ కానిస్టేబుల్ రవి తదితరులు పాల్గొన్నారు.



# నూతన బోర్ ను ప్రారంభించిన మున్సిపల్ చైర్మన్ గడ్డం ఇందుప్రియ చంద్రశేఖర్ రెడ్డి

**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4:** శనివారం కామారెడ్డి పట్టణంలోని అడ్లూరు 1వ, వార్డులో నీటి సమస్య ఉంది అని కౌన్సిలర్ చైర్ పర్సన్ దృష్టికి తీసుకురావడం వల్ల వెంటనే స్పందించి బోర్ వేయించడం జరిగింది. సమస్య తీర్చడానికి మున్సిపల్ చైర్మన్ కొబ్బరి కాయ కొట్టి బోర్ ప్రారంభించడం జరిగింది. అనంతరం చైర్ పర్సన్ మాట్లాడుతూ... చెట్లు నాటడం ప్రతి ఒక్కరి బాధ్యత అని, పర్యావరణాన్ని కాపాడిన వారిమౌతామన్నారు. సీజనల్ వ్యాధులు వ్యాపిస్తుందున ప్రతి ఒక్కరు ఇంటి చుట్టుపక్కల పరిశు భ్రతను పాటించాలని పరిసరాలు నీటిగా ఉంచుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలోని,వార్డ్ కౌన్సిలర్, గడ్డమీది రాని మహేష్, సంతోష్, భూమయ్య, మహేష్, ఈశ్వర్, రాజేందర్, చంద్రం, కాలనీ వాసులు, పాల్గొన్నారు.



# అంధుల కోసం లూయీ బ్రేల్ ప్రత్యేకంగా బ్రెయిలీ లిపిని కనుగొన్న అక్షర ప్రధాత

**- జిల్లా కలెక్టర్ ఆశిష్ సాంగ్వాన్**





తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4:శనివారం కలెక్టరేట్ లో లూయీ బ్రెల్ 216 వ జన్మదిన వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్ర పటం ముందు జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, అంధుల సౌకర్యార్థం విద్యను అభ్యాసించుటకు బ్రెయిలీ లో అక్షరాలను కనుగొన్న వ్యక్తి అని అన్నారు. దివ్యంగులకు, అంధులకు ప్రభుత్వం చేయూత నిస్తున్నదని తెలిపారు. ఎన్నికల్లో అంధులు తమ ఓటు హక్కు వినియోగించుకొనుటకు బ్రెయిలీ లిపి లో బ్యాలెట్ పేపర్ ను కూడా ఎన్నికల కమీషన్ ఏర్పాటుచేయడం జరిగిందని అన్నారు. జిల్లాలో ప్రత్యేకంగా గ్రంధాలయం ఏర్పాటు చేయుటకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అనంతరం తెలంగాణా రాష్ట్ర వికలాంగుల సహకార సంస్థ వారిచే బ్రెయిలీ లిపి లో ప్రచురించబడిన బ్రేల్ క్యాలెండర్ ను కలెక్టర్ ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ అధికారిణి ప్రమీల, సి.డి.పి.ఒ. రోచిష్మ , దివ్యంగుల సంఘాల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

# మోడల్ స్కూల్ లో విద్యార్థులు కొట్టుకున్నారని తల్లితండ్రులు ప్రిన్సిపాల్ ను తిట్టినందుకు తల్లితండ్రులపై కేసు నమోదు

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 04)** రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం తేదీ 03/01/ 2025 రోజున బోయినిపల్లి మండలం లోని మోడల్ స్కూల్ నందు కొంతమంది విద్యార్థులు కొట్టుకున్నారని అట్టి విద్యార్థుల తల్లిదండ్రులు మోడల్ స్కూల్ కి వెళ్లి ప్రిన్సిపాల్ ను తిట్టగా అట్టి విద్యార్థుల తల్లిదండ్రులపై మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ బోయినిపల్లి పోలీస్ స్టేషన్ లో దరఖాస్తు ఇవ్వగా కేసు నమోదుచేసి దర్యాప్తు ప్రారంభించినట్లు ఎస్ ఐ పృథ్వీదర్ గౌడ్ తెలిపారు.




# అమ్మపల్లి ఆలయ ప్రాకార పనులను పరిశీలించిన

**- మాజీ జెడ్పిటిసి నీరటి తన్వి రాజు ముదిరాజ్**

**శంషాబాద్ ప్రతినిధి,జనవరి 04, తెలంగాణ పత్రిక..**శ్రీ సీతారామచంద్రస్వామి దేవస్థానం అమ్మపల్లి ఆలయ ప్రాకార పనులను శనివారం నాడు శంషాబాద్ మండలం మాజీ జెడ్పిటిసి నీరటి తన్విరాజ్ ముదిరాజ్ ,అమ్మపల్లి ఆలయ డైరెక్టర్ గుండాల లావణ్య విశ్వనాథం, అతీక్ సిద్ధికి, ఆర్కిటెక్చర్ భావన రెడ్డి తో కలసి పరిశీలించారు నిర్మాణం లో నాణ్యత లోపం లేకుండా చూసుకోవాలని సూచించినట్లు తెలిపారు.



# సంగారెడ్డి లో జరిగే సిపిఎం రాష్ట్ర నాలుగో మహాసభలు విజయవంతం చేయండి

**-సిపిఎం జిల్లా కార్యదర్శి చంద్రశేఖర్**




**తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4:**కామారెడ్డి జిల్లా కేంద్రంలోని స్థానిక సిపిఎం జిల్లా కార్యాలయంలో సిపిఎం నాలుగో మహాసభల కరపత్రాలను విడుదల చేయడం జరిగింది. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి కే చంద్రశేఖర్ మాట్లాడుతూ ఈనెల 25 నుండి 28వ తేదీ వరకు సంగారెడ్డి పట్టణంలో భారత కమ్యూనిస్టు పార్టీ (మార్క్సిస్టు) సిపిఎం రాష్ట్ర మహాసభలు జరగనున్నాయని ఆ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు రాష్ట్ర మహాసభల సందర్భంగా ఇంటింటికి సిపిఎం పేరుతో ఈ 20 రోజుల పాటు సిపిఎం కార్యకర్తలు ప్రతి ఒక్క ఇంటికి వెళ్తారని కావున ప్రజలు సహకరించాలని అన్నారు అదేవిధంగా ఈ రాష్ట్ర మహాసభలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై చర్చలు జరిపి వారి సమస్యల పరిష్కారం కోసం భవిష్యత్తు కార్యాచరణ రూపొందిస్తామని కావున ప్రజలు ఈ మహాసభలను విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వెంకాట్ గౌడ్, మోతిరామ్ నాయక్, కొత్త నర్సింలు ,జిల్లా కమిటీ సభ్యులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ సహకార సంఘం ఏర్పాటు చేయాలి



**మల్లాపూర్: జనవరి 4 2025 (తెలంగాణ పత్రిక)**ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం పునర్విభజన లో భాగంగా మొగిలిపేట గ్రామాన్ని నూతన ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాన్ని ఏర్పాటు చేయవలసిందిగా మొగిలిపేట్ గ్రామ అభివృద్ధి కమిటీ సభ్యులు జిల్లా సహకార అధికారి మనోజ్ కుమార్ ను కలిసి వినతి పత్రం అందజేయడం జరిగింది.

# కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షుడిగా జోసెఫ్ సురేష్

**-కార్యదర్శిగా ఖాతా ఫిలిప్**

కేసముద్రం ప్రతినిధి, డిసెంబర్ 4( తెలంగాణ పత్రిక)కేసముద్రం మండల పాస్టర్స్ ఫెలోషిప్ అధ్యక్షులుగా జోసెఫ్ సురేష్ , కార్యదర్శిగా



ఖాతా ఫిలిప్ ఏకగ్రీవంగాఎన్నుకున్నారు, మండల పాస్టర్స్ ఫెలోషిప్ ఎన్నికలు ప్రతి సంవత్సరం జరగగా ఈ సంవత్సరం మండలంలోని పాస్టర్స్ అందరు కలిసి ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్టు ఆయన తెలిపారు ,మండలంలో సేవా కార్యక్రమాలు పాల్గొంటూ దేవుని పరిచర్య ఐక్యతగా ఉంటూ చేసేందుకు ఈ కమిటీ నిర్వహిస్తుందని నిన్ను వలె నీ పొరుగు వారిని ప్రేమించు అనే ఏసుప్రభు ఆజ్ఞ మాటలు శిరసా వహిస్తూ ప్రజల్లో ప్రేమ శాంతి సమాధానము ఐక్యత కొరకు ప్రార్థిస్తామని అందరూ సుఖసంతోషాలతో ఉండాలని ఈ కమిటీ పాటుపడుతుందని ఆయన తెలిపారు ఈ కమిటీలు ఉపాధ్యక్షులుగా వల్లందాసు సుధాకర్ సహాయ కార్యదర్శిగా కొండేబోయినరూబెన్ పాల్ ట్రెజరర్ గా జల్లె ఇశ్రాయిల్ ముఖ్య సలహాదారులు అప్పల పేతురు, పిల్లి కుమారస్వామి, ఈఎస్ ప్రభు జీవన్, కాగా కమిటీ వెంబర్లు పిల్లి సారంగపాణి ,బానోతు విక్టర్ పాల్ ,వలల కాశీనాథ్ ,కాలేపాక మహేందర్, రిపిక పృథ్వీరాజ్, ఎమ్మెస్ రత్నం ,బిర్రు జకరయ్య, పౌలు ఈసం పెల్లి పేతురు వడ్లకొండ కిరణ్, విక్టరీ పాల్, జల్లె జోసెఫ్ ,రామ్ సింగ్, రమేష్ ,తదితరులు పాల్గొన్నారు.



# నేడు గజ్వేల్ లో జరిగే మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయండి

**- ఎమ్మార్పీఎస్ నాయకులు పోసాన్ పల్లి రాజు**

**గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి(జగదేవపూర్), జనవరి 04, (తెలంగాణ పత్రిక):**మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని ఎమ్మార్పీఎస్ నాయకులు పోసాన్ పల్లి రాజు మాదిగ అన్నారు. శనివారం సిద్దిపేట జిల్లా జగదేవపూర్ మండలం తిమ్మాపూర్ లో మాదిగల ఆత్మీయ సమ్మేళనం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా పోసాన్ పల్లి రాజు మాదిగ మాట్లాడుతూ గజ్వేల్ లో ఆదివారం నిర్వహించే మాదిగల ఆత్మీయ సమ్మేళనం విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో పోసాన్ పల్లి కనకయ్య, ఉప్పలయ్య, మైసయ్య, నరసయ్య, కిష్టయ్య, స్వామి, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# అప్పుల బాధ భరించలేక వ్యక్తి మృతి

**గంగాధర డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక) :** గంగాధర మండలం హిమ్మత్ నగర్ గ్రామానికి చెందిన వేముల బాలమల్లు (36) సంవత్సరాల వయసు గల అతను గత కొంత కాలంగా అప్పుల బాధతో బాధపడుతూ తీసుకున్న అప్పు చెల్లించలేక శుక్రవారం ఇంటి వద్ద పురుగుల మందు తీసుకొని తాగగా చికిత్స నిమిత్తం వరంగల్ హాస్పిటల్ కి తరలిస్తువుండగా మార్గమధ్యంలో చనిపోయినాడు . అతని భార్య వేమల పద్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి విచారణ చేపట్టామని గంగాధర ఎస్సై నరేందర్ రెడ్డి తెలిపారు.

# ప్రభుత్వ పాఠశాల విద్యార్థుల నడుమ కేఆర్ దిలీప్ రాజ్ జన్మదిన వేడుకలు

**హన్మకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 4(తెలంగాణ పత్రిక)**నేడు వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు కేఆర్ దిలీప్ రాజ్ జన్మదినం సందర్భంగా హసన్ పర్తి మండలంలోని వివిధ గ్రామాలలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న సుమారు 1000 మంది విద్యార్థులకు పరీక్ష పాడ్ లను బహుకరించి.. అనంతరం విద్యార్థుల నడుమ కేక్ కట్ చేసి ఘనంగా జన్మదిన వేడుకలను నిర్వహించిన వరంగల్ అర్బన్ జిల్లా యూత్ కాంగ్రెస్ ప్రధాన గడ్డం వరుణ్. ఈ సందర్భంగా వరుణ్ మాట్లాడుతూ దిలీప్ జన్మదినాన్ని పురస్కరించుకొని వృధా ఖర్చులు చేయకుండా విద్యార్థులకు ఉపయోగపడే పాడ్ లను అందించామని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు గడ్డం శివరాం ప్రసాద్, సీనియర్ నాయకులు రాయికంఠి సుధాకర్, యుగంధర్, వర్ధన్నపేట యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆవుల పవన్ కళ్యాణ్, హసన్ పర్తి మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు వీర సుధాకర్, ఎర్రగట్టుగుట్ట దేవస్థాన పాలక మండలి సభ్యులు చల్లా సుమంత్, యూత్ నాయకులు నాగరాజు, మురళీ, రాజేష్, వంశీ, హరీష్, చింటూ, ప్రభాస్, తదితరులు పాల్గొన్నారు.




# చెత్త సేకరణలో ఆదాయ మార్గాలు

కరీంనగర్ :నివాసిత ఇళ్ల నుంచి గత కొన్నేళ్లుగా చెత్త సేకరణకు నెలవారీ రుసుము వసూలు చేస్తుండగా.. అదే తరహాలో వాణిజ్య సంస్థలు, దుకాణాల నుంచి చెత్త సేకరణను పూర్తిగా ప్రైవేటుకు అప్పగించాలని నిర్ణయించారు. హైదరాబాద్ జీహెచ్ఎంసీ మాదిరిగా ప్రధాన, అంతర్గత రహదారులలో ఉన్న దుకాణాల నుంచి చెత్త తీసుకెళ్లడానికి ప్రైవేటు ఏజెన్సీకి టెండర్ ద్వారా అప్పగించేందుకు కసరత్తు చేస్తున్నారు. నగర పాలికకు ఆదాయం పెరగడంతోపాటు బల్దియాపై భారం తప్పనుంది. ఈ మేరకు ఇటీవల జరిగిన సర్వసభ్య సమావేశంలో పాలకవర్గ సభ్యులు తీర్మానం చేశారు. త్వరలోనే టెండర్ నిర్వహించి ఆదాయం పెంచుకుంటామని నగర మేయర్ వై.సునీల్‌రావు తెలిపారు. నగరంలోని దుకాణాలు, ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాలు, ఆసుపత్రులు, కల్యాణ మండపాలు, హోటళ్లు, రెస్టారెంట్లు, టిఫిన్ సెంటర్లు, బేకరీలు, మెస్‌లు, కిరాణ దుకాణాలు, గెస్ట్ హౌస్ తదితర వాణిజ్య సంస్థల ద్వారా వచ్చే తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేందుకు టెండర్ నిర్వహించనున్నారు. వీటి కోసం ప్రస్తుతం నాలుగు ట్రాక్టర్లు, 16 మంది కార్మికులు పని చేస్తుండగా ఏడాదికి రూ.30 లక్షలు ఖర్చు అవుతుంది. ఆ మొత్తాన్ని యూజర్ ఛార్జీల చొప్పున వసూలు చేస్తున్నారు. పైగా ఫిర్యాదులు కూడా వస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే ఇళ్ల తరహాలోనే వీటికి ప్రైవేటుగా అప్పగించేలా వివరాలు సేకరించారు. రూ.40 లక్షలకు తగ్గకుండా ఆదాయం వచ్చేలా కార్యాచరణ తీసుకుంటున్నారు. నగరపాలికకు సైతం కార్మికులు, నాలుగు ట్రాక్టర్లు ఇతర డివిజన్ అవసరాలకు వినియోగించుకోవడానికి వెసులుబాటు కలుగుతుంది. ప్రతి దుకాణం నుంచి, సంస్థ నుంచి ప్రైవేటుగా చెత్త సేకరించనున్నారు. ప్రస్తుతం రాత్రి, ఉదయం చెత్తంతా రోడ్ల మీద పడేస్తున్నారు. పారిశుద్ధ్య పనులకు విఘాతం కలుగుతుంది. ప్రైవేటు ఏజెన్సీల ద్వారా చెత్తను సేకరించి యూజర్ ఛార్జీలు వసూలు చేయనున్నారు. చెత్త వేసినా, వేయకపోయినా ప్రతి దుకాణం నుంచి నిర్ణీత మొత్తాన్ని వసూలు చేస్తారు. రోడ్డుపై చెత్త వేయడం తగ్గుతుందని అధికారులు భావిస్తున్నారు. స్వచ్ఛ ఆటోలు కేవలం నివాసిత ఇళ్ల నుంచే చెత్తను క్రమం తప్పకుండా తీసుకెళ్లే అవకాశాలుంటాయి. ప్రస్తుతం కొన్ని డివిజన్లలో వాణిజ్య సంస్థలకే ప్రాధాన్యం ఇస్తూ ఇళ్ల నుంచి చెత్తను తీసుకేళ్లేందుకు మొండికేస్తున్నారు.




# విద్యార్థులకు పరిశీలన విజ్ఞానాన్ని పెంపొందించాలి





**కుకునూరుపల్లి, జనవరి 04, (తెలంగాణ పత్రిక):**ప్రాథమిక స్థాయి నుంచే విద్యార్థులకు పరిశీలన పరిశోధన విజ్ఞానాన్ని పెంపొందించేలా ఉపాధ్యాయులు కృషి చేయాలని కుకునూరుపల్లి మండల విద్యాశాఖ అధికారి బచ్చలి సత్తయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని మేదిని పూర్, రాముని పల్లి, ముద్దాపూర్ ప్రాథమిక పాఠశాలలను సందర్శించి విద్యార్థుల పరిజ్ఞానాన్ని పరిశీలించారు. అలాగే ఉపాధ్యాయుల బోధనను పరిశీలించారు. కనీస సామర్థ్యాల పెంపొందించడంతోపాటు అన్ని అంశాల్లో విజ్ఞానం పెంపొదేలా చూడాలన్నారు. సంస్కారవంతమైన విద్యను అందించేందుకు కృషి చేయాలన్నారు. ఎఫ్ఎ, ఎఫ్ఎల్ఎన్ పరీక్ష ఫలితాలను పరిశీలించారు. ఈ కార్యక్రమాలలో ఆయా పాఠశాలల ఉపాధ్యాయులు ఉన్నారు.

# కబ్జాదారుల ఆగడాలకు ముకుతాడు

పెద్దపల్లి కలెక్టరేట్: ప్రభుత్వ స్థలాలు యథేచ్ఛగా కబ్జాకు గురవుతున్నాయి. రూ.కోట్ల విలువైన భూములు హారతికర్పూరంలా కరిగిపోతున్నాయి. చెరువు శిఖం భూములు కనుమరుగవుతున్నాయి. ఆయా అంశాలపై కలెక్టర్ కోయ శ్రీహర్ష దృష్టి సారించారు. ప్రభుత్వ భూముల ఆక్రమణలకు అడ్డుకట్ట వేసేందుకు చర్యలు ప్రారంభించారు. ఇందులో రెవెన్యూ, పోలీసు, నీటిపారుదల, గనుల శాఖలను భాగస్వామ్యం చేశారు. జిల్లా స్థాయిలో ప్రభుత్వ ఆస్తుల పరిరక్షణ టాస్క్‌ఫోర్స్ కమిటీని నియమించారు. ఎక్కడ అడుగు స్థలం కబ్జాకు గురయినా అధికారులు బాధ్యులపై చర్యలు తీసుకోనున్నారు.జిల్లాలో ఇప్పటి వరకు భూముల కబ్జాపై ఎవరైనా ఫిర్యాదు చేస్తే అధికారులు చూసీచూడనట్లు వ్యవహరించారు. ఇక నుంచి ఎక్కడ చిన్న కబ్జా జరిగినా అధికారులు ఘటనా స్థలానికి చేరుకొని సత్వరం విచారణ చేపడతారు.శిథిలమైన ప్రభుత్వ భవనాలు, భూసేకరణ చేసిన భూములు, ప్రభుత్వ స్థలాల్లో అంగుళం కబ్జాకాకుండా నిరంతరం పర్యవేక్షించనున్నారు. సంబంధిత శాఖల సమన్వయంతో హద్దులు నిర్ణయిస్తారు.గత కొన్నాళ్లుగా చెరువులు, కుంటల శిఖం భూములు రీసర్వేకు నోచుకోవడంలేదు. ఆయకట్టు రైతులు మొరపెట్టుకున్నా. .అధికారులు పట్టించుకోవడంలేదనే ఆరోపణలున్నాయి.



# రేషన్ బియ్యం అవినీతిని అరికట్టండి

**మండల సిపిఎం పార్టీ విజ్ఞప్తి**

**బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి, 04)**రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలంలో పలు గ్రామాలలో ఇ ప్పటికీ చనిపోయిన వ్యక్తుల పేర్ల మీద రేషన్ బియ్యం పంపిణీ చేయడం జరుగుతుంది. గత కొన్ని సంవత్సరాల నుంచి. బియ్యం తీసుకోవడం జరుగుతుంది గ్రామాలలో, ఇప్పటికైనా రేషన్ బియ్యం పక్కదారి పట్టకుండా మండల స్థాయి అధికారులు విచారణ జరిపి రేషన్ డీలర్ల ద్వారా వారి పేర్లు డిలీట్ చేసి రాని వారు ఎవరైతే ఉన్నారో కొత్త రేషన్ కార్డు మంజూరు చేసి బియ్యంరాని వారు ఎవరైతే ఉన్నారో పారదర్శకంగా బియ్యం పంపిణీ చేయాలని, రేషన్ బియ్యం అవినీతిని అరికట్టాలని అలాగే రేషన్ డీలర్లు ఎవరైతే ఉన్నారో చనిపోయిన వ్యక్తుల మీద బియ్యం జారీ చేసే డీలర్ల మీద చర్యలు తీసుకొని వారికి మెమో జారీ చేయాలని పత్రిక సమావేశం సందర్భంగా పేద ప్రజల పక్షాన మండల స్థాయి అధికారులకు సిపిఎం పార్టీ పక్షాన విజ్ఞప్తి చేయడం జరుగుతుంది.



# అక్కరకు రాని అభివృద్ధి పనులు

గోదావరిఖని: అధికారులు, పాలకుల అనాలోచిత అభివృద్ధి పనులతో రామగుండం ప్రజలకు పాట్లు తప్పడం లేదు. అవసరమైన చోట పనులు చేపట్టకుండా.. అవసరం లేనిచోట చేపట్టడంతో ప్రజాధనం వృథా అవుతుంది. రామగుండం నగరపాలికలో గత రెండు దశాబ్దాల్లో ఇలా రూ.కోట్ల పనులు జరిగాయి. ఈ ప్రాంతాభివృద్ధి కోసం ప్రభుత్వం నిధులు కేటాయిస్తే వాటిని సక్రమంగా వినియోగించి ప్రజలకు సదుపాయాలు కల్పించాల్సిన అధికారులు స్థానిక అవసరాలను గుర్తించకుండా నిర్మాణాలు చేపడుతున్నారనే ఆరోపణలు ఉన్నాయి. పూర్తి చేసిన నిర్మాణాలను వినియోగంలోకి తేవడంలో వారు నిర్లక్ష్యం చూపుతున్నారు. పలు నగరపాలిక భవనాలు వినియోగానికి నోచుకోకుండానే శిథిలమౌతున్నాయి.

## టెండర్ ద్వారా సోమేశ్వర ఆలయానికి రూ. 4,20,000 ఆదాయం



పాలకుర్తి,జనవరి 04(తెలంగాణ పత్రిక): శ్రీ సోమేశ్వర లక్ష్మీనరసింహ స్వామి ఆలయంలో అభిషేకము ,వాహన పూజ సామాగ్రి సామాగ్రి సప్లై చేయుటకు టెండర్ డ్రా ద్వారా రూ.4,20,000 ఆదాయం వచ్చినట్లు ఆలయం ఈవో సల్వాది మోహన్ బాబు తెలిపారు. శనివారం ఆల యంలోని కల్యాణమండపంలో సీల్డ్ టెండర్, డ్రా ద్వారా నిర్వహించారు. ఆలయంలో అభిషేకము,వాహన పూజ సామాగ్రి సామాగ్రి సప్లై చేయుటకు 42 మంది షెడ్యూల్ కొనుగోలు చేయగా, పాలకుర్తి ఎస్సై దూలం పవన్ కుమార్ డ్రా తీయగా డ్రా ద్వారా పాలకుర్తి మండల కేంద్రానికి చెందిన సింగ శ్రీలత టెండర్ దక్కించుకున్నారు. మొత్తం 18 రకాల టెండర్లకు 09 టెండర్లు పూర్తి కాగా, మిగతా తొమ్మిది రకాల టెండర్లు వాయిదా వేసినట్లు ఈవో తెలిపారు. వాయిదా పడిన తొమ్మిది రకాల టెండర్లకు తిరిగి సీల్డ్ టెండర్లు నిర్వహించే తేదీని త్వరలో ప్రకటిస్తామని ఈవో తెలిపారు. ఈ కార్యక్రమంలో కొడవటూరు దేవస్థానం ఈవో వంశీ , ఆలయ సూపర్డెంట్ కొత్తపల్లి వెంకటయ్య, ఆర్ ఐ రాకేష్, ఆలయ సిబ్బంది,టెండర్ దారులు పాల్గొన్నారు.

## జనవరి 8వ తారీకు వాజేడు మండల కేంద్రంలో మాదిగల కళాకారుల ప్రదర్శన తరలి రండి. - వాజేడు మండల అధ్యక్షులు చెన్నం స్వామి మాదిగ.



తెలంగాణ పత్రిక వాజేడు జనవరి 4. తెలంగాణ పత్రిక : వాజేడు మండల కేంద్రంలో జనవరి 8వ తారీఖున మాదిగల కళాకారుల బృందం వాజేడు మండల కేంద్రానికి వచ్చి ఉన్న సందర్భంగా. ప్రతి గ్రామం నుండి మాదిగ బిడ్డలు వాజేడు మండల కేంద్రానికి వచ్చి మన మాదిగల కళాకారుల ప్రదర్శనను విజయవంతం చేయాలని అందు నిమిత్తము. గడపగడపకు పల్లె పల్లెకు మన మాదిగ బిడ్డలు ప్రతి ఒక్కరు వచ్చి యొక్క కళాకారుల ప్రదర్శనను విజయవంతం చేయాలని. ఎం ఎస్ పి ములుగు జిల్లా నాయకులు. మండిపల్లి శ్యామ్ మాదిగ పిలుపునివ్వడం జరిగింది .ఈ కార్యక్రమానికిజిల్లా అధికారి ప్రతినిధి గజ్జల ప్రసాద్ మాదిగ వాజేడు వెంకటాపురం మండల ఇన్చార్జి వావిలాల స్వామి మాదిగ,వావిలాల సాంబశివరావు మాదిగ లేగల రవి మాదిగ, చిట్యాల రాకేష్ మాదిగ, కీసరరాజు మాదిగ సీనియర్ నాయకులు తిప్పనపల్లి రాజు మాదిగ. పాల్గొనడం జరిగింది

## కోరుట్ల పట్టణంలో 3 దుకాణాల్లో వరస చోరీలు మూడు షెటర్లు పగల కొట్టిన వైనం




జాతీయ రహదారిపై చోరీ జగిత్యాల జిల్లా జనవరి 4 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి):కోరుట్ల పట్టణంలో గుర్తు తెలియని గుర్తుతెలియని వ్యక్తులు జాతీయ రహదారిపై గల వరుస 3 దుకాణాల షెటర్లు పగలగొట్టి చోరీ కి పాల్పడ్డారు.ఇద్దరు వ్యక్తులు ముసుగులు వేసుకుని చోరీ కి పాల్పడ్డ దొంగలు సీసీ కెమెరా ఫుటేజ్ లో రికార్డు, ఎస్సై శ్రీకాంత్ కేసు నమోదు చేశారు.

## వెయ్యి గొంతులు - లక్ష డప్పుల మండల కమిటీ ఎన్నిక

గరిడేపల్లి,జనవరి 04(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో శనివారం నూతన మండల కమిటీ జిల్లా ఇన్చార్జి కోట వీరస్వామి,డప్పు కళాకారుడు అమరవరపు సతీష్,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మంద బిక్షం మాదిగ, పిచ్చయ్య ఆదివారం ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేవరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 3 న హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతు గల కార్యక్రమానికి విజయవంతం చేయాలని మండల వ్యాప్తంగా భారీ ఎత్తున తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అధ్యక్షుడిగా నకిరేకంటి వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి గోపాల్ దాస్,వీరబాబు, మండల మహిళా అధ్యక్షురాలుగా అప్పన్నపేట గ్రామానికి చెందిన చిలక సంధ్య,ఉపాధ్యక్షురాలుగా పొనుగోడు గ్రామానికి చెందిన రామ్ రాణి ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో గుర్వయ్య,రామయ్య కల్పనా,శోభన్,శ్యామ్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.



## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మెపై
# ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

కరీంనగర్ జనవరి 4 తెలంగాణ పత్రిక : సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, హమాలీ కార్మికుల కూలీరెట్ల పెంపు మరియు ఇతర సంక్షేమ పథకాల వర్తింపు కోసం తక్షణమే ప్రభుత్వం జీవో విడుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులు గత నాలుగు రోజులుగా వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం, కూలి రేట్ల పెంపు కోసం చేస్తున్న సమ్మె శిబిరాన్ని శనివారం కరీంనగర్ లో వెంకటరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వెంకటరెడ్డి మాట్లాడుతూ హమాలీ కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని , ప్రభుత్వం మరియు సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ వారు హమాలీకూలీరెట్ల పెంపు,బకాయిల చెల్లింపు కోసం అధికారులు హామీ ఇచ్చి దాదాపుగా సంవత్సరం గడుస్తున్న నేటికీ అమలు కాకపోవడం దురదృష్టకరమని, స్వయంగా సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ డిఎస్ చౌహన్ కార్మిక సంఘాలతో గత సంవత్సరం అక్టోబర్ లో చర్చలు జరిపి హామీ ఇచ్చారని నేటికీ అమలు కాకపోవడం మూలంగా గత్యంతరం లేక హమాలీలు సమ్మె చేస్తున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, హమాలీ కార్మికుల కూలి రేట్లు పెరగకపోవడం బాధాకరమని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా నాలుగువేల మంది హమాలీ కార్మికులు, మహిళా కార్మికులు అన్ని పాయింట్లు




పనిచేస్తున్నారని వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇలా కాలయాపన చేయడం తగదని వెంకటరెడ్డి అన్నారు. కార్మికులు చేస్తున్న సమ్మెను విచ్చిన్నం చేయడానికి అధికారులు చేసే ప్రయత్నాలను మానుకోవాలని, తక్షణమే సంబంధిత మంత్రి ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేయాలని వెంకటరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ హమాలీ యూనియన్ నాయకులు ఎం అంజయ్య, ఏ రాజయ్య, శ్రీధర్ ఏ మల్లయ్య, గొర్రె కనకయ్య, గడ్డి లక్ష్మయ్య, లక్ష్మి, మల్లయ్య,రాజమల్లు హమాలి కార్మికులు పాల్గొన్నారు

# అక్రమంగా భూమి రిజిస్ట్రేషన్ చేసి సస్పెన్షన్ లో ఉన్న తాసిల్దార్ నరేష్ అరెస్ట్

## చందుర్తి సిఐ జి.వెంకటేశ్వర్లు.




చందుర్తి, జనవరి 04,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా చందుర్తి మండలం కేంద్రంలోని ఓమహిళకు చెందిన ఎకరం భూమిలో నుండి 36 గుంటల భూమిని మరొక వ్యక్తి పేరు మీదకి అక్రమంగా పట్టా చేసిన తాసిల్దార్ నరేష్ని అరెస్టు చేసి రిమాండ్ కి తరలించడం జరిగిందని,నరేష్ మూడు కేసులలో ఉన్నాడని చందుర్తి సీఐ వెంకటేశ్వర్లు శనివారం రోజున తెలిపారు.సీఐ కథనం ప్రకారం మండలంలోని మల్యాల గ్రామానికి చెందిన సంటి లస్మవ్వ కు గ్రామ శివారులో సర్వే నెంబర్ 322/4/1 లొ ఒక ఎకరం భూమి కలదు.గత 40 సంవత్సరాల నుండి సాగులో ఉన్నారు.భూమి సంబందించిన రైతుబంధు డబ్బులు కూడా వచ్చాయి.గత రైతుబంధు డబ్బులు రాకపోగా, లస్మవ్వ కూతురు ప్రమీల అధికారులను సంప్రదించగా ధరణి పోర్టల్ నందు 40 గుంటలకు బదులు 06 గుంటల స్థలం మాత్రమే చూపించడంతో చందుర్తి రెవెన్యూ కార్యాలయంలో విచారణ చేయగా మిగితా 34 గుంటల వ్యవసాయ భూమిని మల్యాల గ్రామానికి చెందిన గోంటి రాజానర్సు పై అప్పటి తహసీల్దార్ నరేష్ అక్రమంగా 2018-19 లో పట్టా మార్పు చేసినట్లు గుర్తిచింది. దింతో తన తల్లి లస్మవ్వ పేరుపై ఉన్న ఎకరం భూమిని అక్రమంగా పట్టా చేయించుకున్న గొంటి రాజనర్సు,పట్టా మార్పు చేసిన అప్పటి తాసిల్దార్ నరేష్ తో పాటు అధికారులపై చర్యలు తీసుకొని న్యాయం చేయాలని లస్మవ్వ కూతురు సంటి ప్రమీల 27 నవంబర్ 2024 న చేసిన పిర్యాదు మేరకు కేసు నమోదు చేసి ఇప్పటికే మూడు కేసుల్లో ఉండి సస్పెన్షన్ లో ఉన్న తహసీల్దార్ నరేష్ ని అరెస్ట్ చేసి ఈ రోజు రిమాండ్ కు తరలించడం జరిగిందని,పట్టా మార్పు చేయించుకున్న గుంటి రాజనర్సు మృతి చెందినట్లు సీఐ వెంకటేశ్వర్లు తెలిపారు. నిబంధనలకు విరుద్ధంగా అక్రమంగా పట్టా చేసిన గతంలో చందుర్తి మండల తహసీల్దార్గా పని చేసి రిటైర్డ్ అయిన ఇద్దరు పై రెండు కేసులు,నరేష్ పై మూడు కేసులు నమోదు కావడం జరిగిందన్నారు.

# గరిడేపల్లి సర్పంచ్ స్థానం ఎస్సీకి కేటాయించాలి

గరిడేపల్లి,జనవరి 04(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్ర గ్రామ పంచాయితీ స్థానం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ చేయాలని జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో గరిడేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి సర్పంచ్ స్థానం కోసం ఎన్నికల రిజర్వేషన్ కి సంబంధించిన సమాచారం కోరుతూ సమాచార హక్కు చట్టం కింద వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటినా గరిడేపల్లి మండల కేంద్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు స్థానిక సంస్థల్లో సర్పంచ్ రిజర్వేషన్ షెడ్యూల్డ్ క్యాస్ట్ (ఎస్సీ)కి కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు.సూర్యాపేట జిల్లాలోనే మేజర్ గ్రామ పంచాయితీ అయిన గరిడేపల్లి సర్పంచ్ పదవి ఎస్సీ రిజర్వేషన్ రాలేదని,గరిడేపల్లి గ్రామంలో షెడ్యూల్ క్యాస్ట్ జనాభా 1000 మంది,ఓటర్లు 650 కి పైగా ఉన్నారన్నారు.500 మంది ఓటర్స్ కలిగిన గ్రామాలను కూడా గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి,సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,ఇక్కడ ఎస్సీలకు కనీసం రిజర్వేషన్ కూడా ఇవ్వలేరా అని ప్రశ్నించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గరిడేపల్లి గ్రామ పంచాయ



తీ సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సికి కేటాయించాలని డిమాండ్చేశారు.ఈ కార్యక్రమంలో బరిగెల విజయ్ కుమార్, అబిరెడ్డిగూడెం ఎంఆర్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేవూరి సాయికిరణ్,అల్లంపల్లి శేఖర్, మాచర్ల వెంకటేశ్వర్లు,పిట్ట నాగరాజు,నాగార్జున,నవీన్, రాము,మచ్చ గురేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ మోడల్ హౌస్
# నిర్మాణానికి శంఖుస్థాపన చేసిన ఎమ్మెల్యే



కేసముద్రం ప్రతినిధి, జనవరి 4( తెలంగాణ పత్రిక) కేసముద్రం మండల కేంద్రంలో ఎంపీడీవో ఆఫీస్ ప్రాంగణంలో శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపడుతున్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి సంబంధించిన మోడల్ హౌస్ పనులను శంకుస్థాపన చేసిన మహబూబాబాద్ శాసనసభ్యులు డాక్టర్ భూక్యా మురళీ నాయక్, అనంతరం మురళి నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించిన ఆరు గ్యారంటీలలో భాగంగా కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇల్లు పంపిణీ కార్యక్రమం జరుగుతున్నందున పేద ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న 500000 లక్షల రూపాయలతో ఇంటి నిర్మాణం చేపట్టాలని అందుకు ప్రజలకు ఎలాంటి ఆర్థిక ఇబ్బందులు ఎదురవకుండా ఐదు లక్షల రూపాయలతో ఇల్లు నిర్మాణం చేపట్టేందుకు ప్రత్యేకంగా ఇల్లు నిర్మాణానికి సంబంధించిన మెటీరియల్ ప్రజలకు అధిక భారం పడకుండా ఉండేందుకు తక్కువ ఖర్చుతో ప్రత్యేకంగా మెటీరియల్ తయారు చేస్తుందని తెలిపారు. అదే ప్రకారంగా ఈ మోడల్ హౌస్ నిర్మాణం అతి తక్కువ ఖర్చుతో చేస్తుందని పేద ప్రజలు అపోహలకు గురికావద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ గంట సంజీవరెడ్డి, కేసముద్రం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు అల్లం నాగేశ్వర్ రావు, ఎంపిడిఓ క్రాంతి కుమారి,మాజీ జడ్పీటీసీ బండారు వెంకన్న,డిసిసి ఉపాధ్యక్షుడు మహేందర్ రెడ్డి,మాజీ ఎంపీపీ కదిరే సురేందర్, వేముల శ్రీనివాస్ రెడ్డి,మార్కెట్ కమిటీ డైరెక్టర్స్ ఎండీ ఆయాబ్ ఖాన్,నారాయణ రెడ్డి, సిహెచ్ యాదగిరి, కాకి విజయ, మాజీఉప సర్పంచ్ వెంకన్న, యూత్ కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షుడు అల్లం గణేష్, ఎస్టీ సెల్ మండల అధ్యక్షులు వెంకన్న,గ్రామ కమిటీ అధ్యక్షులు పోలేపల్లి వెంకట్ రెడ్డి,నూకలవెంకటేశ్వర్లు,నరేటీ కొమరయ్య, యాకూబ్, రాము,రమేష్,సాట్ల శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, నాయ కులు, అధికారులు, మాజీ ప్రజా ప్రతినిధులు,తదితరులు పాల్గొన్నారు..

## లూయిస్ బ్రెయిలీ ని ఆదర్శం గా తీసుకుందాం

### - వికలాంగుల హక్కుల పోరాట సమితి నాయకులు



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4: కామారెడ్డి లో వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో ఘనంగా లూయిస్ బ్రెయిలీ జయంతినీ పురస్కరించుకొని పలు కార్యక్రమాలు నిర్వహించారు.అందత్వాన్నికూడా ఆయుదంగా మలచి ఎందరో అందులజీవితాల్లో వెలుగు నింపిన సాధకుడు, పరిశోధకుడు, నవయుగ వైతాళికుడు బ్రెయిలీ అని అతడు సృష్టించిన లిపి అందుల జీవితాల్లో వెలుగు నింపిందన్నారు. మేధావి లూయిస్ బ్రెయిలీ అని అతనిని ఆదర్శంగా తీసుకొని ముందుకు సాగుదాం అన్నారు. వికలాంగులను సన్మానించుకున్నారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతితిగా మహంతి సామెల్ హాజరు కాగా, జిల్లా అధ్యక్షులు కోలా బాలరాజ్ గౌడ్,ఆధ్వర్యంలో జరిగిన ఈ కార్యక్రమంలో వచ్చిన వికలాంగులు షైక్ హుసన్, బాలిరెడ్డి, సిద్దారములు, రాజనర్స్, సాయిలు, మహిళా అధ్యక్షులు సుజాత, ఎమ్మార్పీఎస్ నాయకులు బట్ట వెంకట్రాములు, లక్ష్మి, లావణ్య, యాదగిరి తదితరులు పాలొగొన్నారు.

## కోడిపందేలు ఆడుతున్న 13మంది అరెస్ట్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 04 ఆర్మూర్ మండలంలోని దూదేకుల కాలనీలో కోడి పందేలు ఆడుతున్న 13 మందిని అరెస్ట్ చేసినట్లు పట్టణ సీఐ సత్యనారాయణ తెలిపారు. ఆర్మూర్ పోలీస్ స్టేషన్లో నిందితుల వివరాలను వెల్లడించారు. నిందితుల నుంచి కోడి కత్తులు, రూ. 7,380 నగదు, 11 సెల్ ఫోన్లు, 4 పందెం కోళ్లను స్వాధీనం చేసుకుని కేసు నమోదు చేసినట్లు చెప్పారు.

## నిజాంషుగర్స్ ను తెరిపిస్తాం..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి04 నిజాంషుగర్ ఫ్యాక్టరీని త్వరలోనే తెరిపిస్తామని ఎమ్మెల్యే సుదర్శన్ రెడ్డి అన్నారు. శనివారం ఎడపల్లి మండలంలో చెరుకు రైతులతో నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఫ్యాక్టరీకి చెందిన రూ.60కోట్ల అప్పు చెల్లించామని, ఫ్యాక్టరీని తెరిపించేందుకు కాంగ్రెస్ ప్రభుత్వం సిద్ధంగా ఉందన్నారు. రైతులు చెరుకు సాగు చేయాలని సూచించారు. కార్యక్రమంలో వ్యవసాయ సలహాదారు పోచారం శ్రీనివాస్ రెడ్డి, రూరల్ ఎమ్మెల్యే భూప తిరెడ్డి, మాజీ మంత్రి మండవ, కేన్ కమిషనర్ మన్సూర్, కలెక్టర్ రాజీవ్ గాంధీ హన్మంతు, బోధన్ సబ్ కలెక్టర్ వికాస్ మహతో, రైతులు పాల్గొన్నారు.

## మంజీర కళాశాలలో జాబ్ మేళా విజయవంతం

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4:కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మంజీరా డిగ్రీ, పేజీ కళాశాలలో ఎమ్మెస్ఎన్ కంపెనీ, టాస్క్ ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా నిర్వహించిన జాబ్ మేళా విజయవంతం అయిందని కళాశాల చైర్మన్ కే. గురువేందర్ రెడ్డి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల చైర్మన్ కే. గురువేందర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ అర్హతకు తగ్గ ఉపాధి లభించినప్పుడే జీవితానికి సంతృప్తి లభిస్తుందని, కావున ప్రతి ఒక్కరూ తమ చదువు తర్వాత ఉపాధిని సంపాదించుకోవాలన్నారు. ఈ జాబ్ మేళాలో వందకు పైగా నిరుద్యోగులు హాజరయ్యారన్నారనీ పేర్కొన్నారు. కంపెనీ ప్రతినిధులు జనార్ధన్, సీతారాం, టాస్క్ ప్రతినిధులు తుకారాం, శ్రీకాంత్, కళాశాల ప్రిన్సిపల్ సత్యనారాయణ, డైరెక్టర్ సురేష్ గౌడ్, అధ్యాపకులు, విద్యార్థులు, నిరుద్యోగులు పాల్గొన్నారు.



# నేడు గజ్వేల్ లో టీపీసీసీ అధికార ప్రతినిధి శ్రీకాంత్ రావు బర్త్ డే వేడుకలు

## పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు మోహన్నగారి మదన్మోహన్ రెడ్డి



గజ్వేల్ నియోజకవర్గం ప్రతినిధి, జనవరి 04, (తెలంగాణ పత్రిక):గజ్వేల్ నియోజకవర్గం సీనియర్ నాయకులు, టిపిసి సి అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు పుట్టినరోజు వేడుకలను ఆదివారం గజ్వేల్ పట్టణంలో ఘనంగా నిర్వహిస్తున్నట్లు గజ్వేల్ ప్రజ్ఞాపూర్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మోహన్ అన్నమదన్మోహన్ రెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన గజ్వేల్ లో విలేకరులతో మాట్లాడుతూ శ్రీకాంత్ రావు బర్త్ డే వేడుకలను పురస్కరించుకొని పిడిచేడు రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్దగల గ్రౌండ్లో ఆదివారం ఉదయం పది గంటలకు సమావేశం ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సమావేశానికి గజ్వేల్ నియోజకవర్గంలోని వివిధ మండలాల పార్టీ అధ్యక్షులు, కాంగ్రెస్ పార్టీ సీని యర్ నాయకులు, యువజన కాంగ్రెస్ నాయకులు, బ్లాక్ కాంగ్రెస్ నాయకులు, మండల కాంగ్రెస్ అధ్యక్షులు, నాయకులు, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు సకాలంలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ప్రియతమ నాయకులు, కాంగ్రెస్ పార్టీ యువ కెరటం, తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధికార ప్రతినిధి బండారు శ్రీకాంత్ రావు జన్మదినం సందర్భంగా ఉదయం పది గంటల కు గజ్వేల్ పట్టణ కేంద్రంలోని పిడిచెడ్ రోడ్డులో గల ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ వద్ద గల గ్రౌండ్ వద్ద సమావేశం అయిన తర్వాత ఇందిర పార్క్ చౌరస్తా వద్ద కేక్ కటింగ్, అన్న దాన కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు ఆయన స్పష్టం చేశారు. కావున కాంగ్రెస్ పార్టీ నాయకులు అందరూ పెద్ద ఎత్తున తరలివచ్చి సమావేశాన్ని, పుట్టినరోజు వేడుకలను విజయవంతం చేయాలని మనవి చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

# శంషాబాద్ విమానాశ్రయంలో జరిగిన రన్, రిలాక్స్ అండ్ ఎంజాయ్ కార్యక్రమం విజయవంతం





రాజేంద్రనగర్,జనవరి 04, తెలంగాణ పత్రిక.. శంషాబాద్ రాజీవ్ గాంధీ అంతర్జాతీయ విమానాశ్రయం లో నిర్వహించిన 'హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ రన్' నాలుగో ఎడిషన్ లో 5కే, 10కే కేటగిరీల్లో దాదాపు 4,300 మంది ఉత్సాహవంతులైన రన్నర్లు పాల్గొన్నారు. 'రన్, రిలాక్స్ అండ్ న్జాయ్' జరిగిన ఈ కార్యక్రమం ఎయిర్పోర్టు, సిటీ కమ్యూనిటీలను ఏకతాటిపైకి తెచ్చింది. ఈ సందర్భంగాజీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ %ు%??లిమిటెడ్ సీఈఓ ప్రదీప్ పాణికర్ ఇతర ప్రతినిధులు సభికుల చప్పట్ల మధ్య ఈ కార్యక్రమాన్ని లాంఛనంగా ప్రారంభించారు. 5కె ఫన్ రన్ లో పురుషులు మహిళలు ఇద్దరికీ ఓపెన్ కేటగిరీ. ఈ ఏడాది 10కె టైమ్డ్ రన్ లో 18 నుంచి 39 ఏళ్లు (పురుషులు, మహిళలు), 40 నుంచి 59 ఏళ్లు (పురుషులు, మహిళలు), 60 ఏళ్లు, అంతకంటే ఎక్కువ వయసున్నవారు (పురుషులు, మహిళలు) ఉన్నారని తెలిపారు. రన్ విజేతలను , జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ సీఈవో ప్రదీప్ పాణికర్ పతకాలు, బహుమతులతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో జీఎంఆర్ హైదరాబాద్ ఇంటర్నేషనల్ ఎయిర్ పోర్ట్ లిమిటెడ్ సిఇఒ శ్రీ ప్రదీప్ పణికర్ మాట్లాడుతూ, "వార్షిక హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ రన్ ఫిట్ నెస్ వినోదం ద్వారా ఆరోగ్యకరమైన అనుసంధానించబడిన కమ్యూనిటీని పెంపొందించడానికి మా నిబద్ధతకు నిదర్శనం అన్నారు. రన్నర్లు క్రీడ ఔత్సాహికుల మధ్య ఫిట్నెస్ ఐక్యత పట్ల భాగస్వామ్య అభిరుచిని ఈ సంవత్సరం అధిక భాగస్వామ్యం ప్రదర్శిస్తుందని ఆరోగ్యం, వినోదం స్నేహాన్ని మిళితం చేసే ఒక వేదికను అందించడానికి మేము గర్విస్తున్నాము అన్నారు. రాబోయే సంవత్సరాలలో మరింత ఎత్తులకు చేరుకోవాలని మేము ఎదురుచూస్తున్నాము అని తెలిపారు.పరుగు అనంతరం బ్లాక్ బస్టర్ చిత్రం 'పుష్ప'లో సంగీతానికి ప్రసిద్ధి చెందిన నకాష్ అజీజ్ లైవ్ పెర్ఫార్మెన్స్ తో సాయంత్రం పండుగ సంబరంగా మారింది అన్నారు. ఆయన అద్భుతమైన నటనకు ప్రేక్షకులు ముగ్ధులయ్యారు. ఈ కార్యక్రమంలో ఫ్యూజన్ నృత్య ప్రదర్శనలు, ఫ్లాష్ మాబ్లతో సహా అనేక ఆకర్షణీయమైన కార్యకలాపాలు కూడా ఉన్నాయి అనిబీ నెయిల్ ఆర్ట్ స్టాల్స్, ఫ్లీ మార్కెట్, పిల్లల కోసం ప్లే జోన్, వివిధ ఫుడ్ స్టాల్స్ ఏర్పాటు చేశామని కుటుంబ-స్నేహపూర్వక కార్యక్రమంగా రూపొందించబడిన ఇది పాల్గొనేవారికి, విమానాశ్రయ కమ్యూనిటీకి వారి కుటుంబాలకు వినోదం వినోదాన్ని అందించింది అన్నారు. ఈ కార్యక్రమం లోరికార్డు స్థాయిలో పాల్గొనడం ఉత్సాహభరితమైన ఉత్సవాలతో, హైదరాబాద్ ఎయిర్ పోర్ట్ రన్ నాల్గవ ఎడిషన్ నిజంగా ఈ ప్రాంతంలోని కమ్యూనిటీ ఫిట్ నెస్ ఈవెంట్ లకు ఒక బెంచ్ మార్క్ ను సెట్ చేసింది అన్నారు.

# హెచ్.ఎం.పి.వి. వైరస్ పట్ల జాగ్రత్తలు పాటించండి-రాష్ట్ర ఆరోగ్య శాఖ మన దగ్గర (దేశంలో-రాష్ట్రంలో) అలాంటి కేసులు నమోదు కాలేదు.



నిర్మల్ జిల్లా ప్రతినిధి-తెలంగాణ పత్రిక-జనవరి 4:- ఈ మధ్య కాలంలో చైనాలో మరో కొత్తరకం వైరస్ వ్యాపిస్తోంది అని అనేక ప్రసార మాధ్యమాల ద్వార తెలుసుకుంటున్న రాష్ట్ర ప్రజల ఆరోగ్యం పట్ల డా.బి.రవీందర్ నాయక్ పబ్లిక్ హెల్త్ మరియు ఫ్యామిలీ వెల్ఫేర్ డైరెక్టర్ తెలంగాణ తరపున తెలంగాణ ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకుని వివిధ ఎలక్ట్రానిక్ మరియు ప్రింట్ మీడియా లలో చైనాలో హ్యూమన్ మెటాప్న్యూమోవైరస్ (హెచ్.ఎం.పి.వి) వ్యాప్తి గురించి వార్తలు వస్తున్న నేపథ్యంలో ఈ విధంగా జాగ్రత్తలు తీసుకోవాలని కోరుతూ ప్రకటన జారీ చేసింది. ఇప్పటివరకు అటు దేశ వ్యాప్తంగా మరియు తెలంగాణ రాష్ట్రంలో ఎక్కడా ఎలాంటి కేసు నమోదు కాలేదని తెలిపారు. అయినప్పటికీ ప్రజలు కొన్ని జాగ్రత్తలు పాటిస్తే బాగుంటుంది అని తెలుపుతూ.. కొన్ని అంశాలను ప్రజలకి తెలియజేసే ప్రయత్నం చేస్తోంది. అందులో ముఖ్యంగా..మీరు దగ్గినప్పుడు లేదా తుమ్మినప్పుడు మీ నోరు మరియు ముక్కును రుమాలు లేదా టిష్యూ పేపర్తో కప్పుకోండి. మీ చేతులను తరచుగా సబ్బు మరియు నీరు లేదా ఆల్కహాల్ ఆధారిత శానిటైజర్తో కడగాలి. రద్దీగా ఉండే ప్రదేశాలను నివారించండి. ఫ్లూతో బాధపడుతున్న వ్యక్తుల నుండి ఒక చేయి పొడవు కంటే ఎక్కువ దూరంలో ఉండండి. మీకు జ్వరం, దగ్గు మరియు తుమ్ములు ఉంటే బహిరంగ ప్రదేశాలకు దూరంగా ఉండండి. పుష్కలంగా నీరు త్రాగండి మరియు పౌష్టికాహారం తినండి. ప్రసారాన్ని తగ్గించడానికి అన్ని సెట్టింగ్‌లలో బహిరంగ గాలితో తగినంత వెంటిలేషన్ సిఫార్సు చేయబడింది. మీరు అనారోగ్యంతో ఉంటే ఇంట్లోనే ఉండండి మరియు ఇతరులతో సంబంధాన్ని పరిమితం చేయండి. బాగా నిద్రపోండి. చేయకూడని పనులు:- చేయకూడనివి కరచాలనం. టిష్యూ పేపర్ %ు% రుమాలు పునర్వినియోగం. అనారోగ్యంతో ఉన్న వ్యక్తులతో సన్నిహిత సంబంధాలు. కళ్ళు, ముక్కు %ు% నోటిని తరచుగా తాకడం. బహిరంగ ప్రదేశాల్లో ఉమ్మివేయడం. వైద్యుని సంప్రదించకుండా మందులు (స్వీయ-మందులు) తీసుకోవడం లాంటివి చేయకూడదు. అంటూ అప్రమత్తంగా ఉండాలని ఆ ప్రకటన ద్వారా సూచించారు.

# నాలుగవ రోజుకు చేరిన సివిల్ సప్లై హమాలీల సమ్మె

## - అంబేద్కర్ కు వినతి పత్రం ఇచ్చిన హమాలీలు




తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4: తమ సమస్యలు పరిష్కారం చేయాలని కోరుతూ సివిల్ సప్లై హమాలీలు (ఏఐటీయూసీ) చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం నాటికి 4 వ రోజుకు చేరుకుంది. హమాలీలు కామారెడ్డి ఆర్డీఓ కార్యాలయం నుండి తమ సమస్యలు పరిష్కరించాలని ర్యాలీగా బయలుదేరి రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి అంబేద్కర్ విగ్రహం నిక్వి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు పి బాలరాజు మాట్లాడుతూ ఎగుమతి దిగుమతి రేట్లు 29 రూపాయలు ఇవ్వాలని గత అక్టోబర్ లో 18 వ తారీఖున సివిల్ సప్లై రాష్ట్ర కమిషనర్ చౌహాన్ కు సమ్మె నోటీసు ఇవ్వడం జరిగిందన్నారు. సమస్యల పరిష్కరిస్తామని ఆమె ఇవ్వడం జరిగిందనీ, అయినా గత మూడు సంవత్సరాలుగా 26 నుండి 29 రూపాయలు పెంచవలసిన ఒప్పందాన్ని రాష్ట్ర ప్రభుత్వము మర్చిపోయిందన్నారు. హమాలీలకు కనీస జీవో అమలు చేస్తూ ఎగుమతి దిగుమతి రేట్లు పెంచాలని, ఈఎస్ఐ సౌకర్యం, పెన్షన్, ప్రమాదవశాత్తు మరణిస్తే కార్మికులను ప్రభుత్వం ఆదుకోవాలన్నారు. ఇప్పటికైనా రాష్ట్ర ప్రభుత్వం డిసెంబర్ 18న రాష్ట్ర కార్యాలయమును ముట్టడించిన రాష్ట్ర ప్రభుత్వ స్పందించకపోవడం కార్మికుల పట్ల ప్రేమ లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా జిల్లా ఇన్చార్జి మంత్రి, సివిల్ సప్లై రాష్ట్ర అధికారులు స్పందించి కార్మికుల డిమాండ్లను పరిష్కరించాలన్నారు. సమస్యల పరిష్కారం కోరుతూ ర్యాలీగా ఆర్డీఓ కార్యాలయం నుండి స్టేషన్ రోడ్డు మీదుగా అంబేద్కర్ విగ్రహానికి వినతి పత్రం ఇవ్వడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ఉపాధ్యక్షులు .ఎల్. దశరథ్, సివిల్ సప్లై హమాలీ నాయకులు బీరయ్య, కృష్ణ, గంగరాజు, బాజీ, సంపత్, మహేష్, ఎల్లేశం, ప్రవీణ్, కే సాయిలు, రాజశేఖర్, ప్రసాద్, బాలమల్లు, భీమయ్య, పద్మ, శ్రీకాంత్, లింబాద్రి, ప్రవీణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ముఖ్యమంత్రి మాటలను ఖండిస్తున్నాం - సమగ్ర శిక్ష ఉద్యోగులకు ఇచ్చిన హామీ మరిచారా?



తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4:కామారెడ్డి జిల్లాలో సమగ్ర శిక్ష ఉద్యోగులు చేపడుతున్న నిరవధిక సమ్మెలో భాగంగా 26వ రోజు ప్రభుత్వం తమ సేవలను గుర్తించి రెగ్యులర్ చేయాలని సమగ్ర శిక్ష ఉద్యోగులు కామారెడ్డి మున్సిపల్ ఆఫీస్ నుంచి ర్యాలీగా వెళ్లి నిజం సాగర్ చౌరస్తాలో మానవహారం నిర్వహించి అనంతరం రోడ్డుపై బైటాయించారు. ఈ సందర్భంగా ఉద్యోగులు మాట్లాడుతూ సీఎం సమగ్ర శిక్ష ఉద్యోగులను రెగ్యులర్ చేయమని స్కీమ్ అని అన్న మాటలను ఖండించారు.ఎన్నికల్లో ఇచ్చిన హామీ గత ప్రభుత్వంలో సమ్మె చేస్తున్నప్పుడు ఇచ్చిన హామీని సీఎం ,మంత్రులు మర్చిపోయి క్రమబద్ధీకరణ సాధ్యం కాదని చెప్పడం విడ్డూరమన్నారు. పంజాబ్, హర్యానా, సిక్కిం,జమ్ము కాశ్మీర్, హిమాచల్ ప్రదేశ్ ఇలాంటి ఇతర రాష్ట్రాలలో సమగ్ర శిక్ష ఉద్యోగులు రెగ్యులర్ చేశారని, పే స్కెల్ అమలు చేస్తున్నారని, తెలంగాణ రాష్ట్రంలో ఎందుకు సాధ్యం కాదు అని ప్రశ్నించారు. జిల్లా అధ్యక్షులు సత్యనారాయణ మాట్లాడుతూ హైకోర్టు ఇచ్చిన 16 జీవో క్రమబద్ధీకరణకు అడ్డొస్తే సుప్రీంకోర్టు ఇచ్చిన తీర్పు సమాన పనికి సమాన వేతనం ఎందుకు ఇవ్వరని, ఇదేనా కాంగ్రెస్ ప్రజా పాలన అంటే అని ఆవేదన వ్యక్తం చేశారు. త్వరగా క్యాబినెట్ సమావేశంలో తమ అంశాన్ని చర్చించి పరిష్కారం చూపాలని ఉద్యోగులు డిమాండ్ చేశారు.తెలంగాణ లో అడ్డబిడ్డలు రోడ్డు ఎక్కి ఆవేదన వ్యక్తం చేస్తున్న ప్రభుత్వం తీరు బాగలేదు అన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వకేట్ ఆజాద్, విద్యార్థి నాయకులు బివిఎం విట్టల్, సమగ్ర శిక్ష ఉద్యోగుల సంఘం జిల్లా జనరల్ సెక్రెటరీ సంపత్, మహిళా అధ్యక్షురాలు వాసంతి, నాయకులు సంతోష్ రెడ్డి, రాములు, వనజ,రమేష్, శ్రీవాణి,శైలజా,కాళిదాసు, వీణ,చిరంజీవి, కృష్ణ, శ్రీనివాస్,మాధవి,సంధ్యా,దినేష్,శంకర్,ఇతరులు పాల్గొన్నారు.

# గరిడేపల్లి సర్పంచ్ స్థానం ఎస్సీకి కేటాయించాలి



గరిడేపల్లి,జనవరి 04(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండల కేంద్ర గ్రామ పంచాయితీ స్థానం రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో ఎస్సీ రిజర్వేషన్ చేయాలని జై భీమ్ షెడ్యూల్ క్యాస్ట్ డెవలప్మెంట్ కమిటీ అధ్యక్షుడు కొత్తపల్లి రవి డిమాండ్ చేశారు. శనివారం సంఘం ఆధ్వర్యంలో గరిడేపల్లి గ్రామపంచాయతీ కార్యదర్శికి సర్పంచ్ స్థానం కోసం ఎన్నికల రిజర్వేషన్ కి సంబంధించిన సమాచారం కోరుతూ సమాచార హక్కు చట్టం కింద వినతిపత్రం అందజేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ భారతదేశానికి స్వాతంత్రం వచ్చి 77 ఏళ్లు దాటినా గరిడేపల్లి మండల కేంద్రం ఏర్పడ్డ నాటి నుంచి నేటి వరకు స్థానిక సంస్థల్లో సర్పంచ్ రిజర్వేషన్ షెడ్యూల్ క్యాస్ట్ (ఎస్సీ)కి కేటాయించకపోవడం చాలా బాధాకరమన్నారు.సూర్యాపేట జిల్లాలోనే మేజర్ గ్రామ పంచాయితీ అయిన గరిడేపల్లి సర్పంచ్ పదవి ఎస్సీ రిజర్వేషన్ రాలేదని,గరిడేపల్లి గ్రామంలో షెడ్యూల్ క్యాస్ట్ జనాభా 1000 మంది,ఓటర్లు 650 కి పైగా ఉన్నారన్నారు.500 మంది ఓటర్స్ కలిగిన గ్రామాలను కూడా గ్రామపంచాయతీలుగా ఏర్పాటు చేసి,సర్పంచ్ ఎన్నికలు నిర్వహించడం జరుగుతుందని,ఇక్కడ ఎస్సీలకు కనీసం రిజర్వేషన్ కూడా ఇవ్వలేరా అని ప్రశ్నించారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో గరిడేపల్లి గ్రామ పంచాయతీ సర్పంచ్ రిజర్వేషన్ ఎస్సీకి కేటాయించాలని డిమాండ్చేశారు.ఈ కార్యక్రమంలో బరిగెల విజయ్ కుమార్, అలిరెడ్డి గూడెం ఎంఆర్పీఎస్ గ్రామశాఖ అధ్యక్షుడు రేపూరి సాయికిరణ్,అల్లంపల్లి శేఖర్, మాచర్ల వెంకటేశ్వర్లు,పిట్ల నాగరాజు,నాగార్జున,నవీన్, రాము,మచ్చ గురేష్ తదితరులు పాల్గొన్నారు.

# అంధుల జీవితాల్లో వెలుగులు నింపిన మహానీయుడు లూయిస్ బ్రెయిలీ


## -అంధులకు అండగా కాంగ్రెస్ ప్రభుత్వం-అంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తా..-వరంగల్ ఎంపీ డా. కడియం కావ్య



హన్మకొండ డిడబ్ల్యూఓ జయంతి, భూపాలపల్లి డిడబ్ల్యూఓ చెన్నయ్య, ప్రమోద్ హాస్పిటల్ ఎండి వెంకట్ రామ్ రెడ్డి, అనురాగ్ వెలిఫేర్ సొసైటీ అధ్యక్షురాలు అనిత రెడ్డి, తెలంగాణ అంధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం రాష్ట్ర అధ్యక్షులు రాజ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.


హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 4 (తెలంగాణ పత్రిక)అంధుల కోసం లిపిని సృష్టించి వారి జీవితంలో వెలుగులు నింపిన మహానీయుడు లూయిస్ బ్రెయిలీ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య అన్నారు. శనివారం హన్మకొండ జిల్లా పరిషత్ సమావేశ భవనంలో తెలంగాణ అంధ ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘం ఆధ్వర్యంలో లూయిస్ బ్రెయిలీ 216వ జయంతి వేడుకలకు ఎంపీ డాక్టర్ కడియం కావ్య ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ముందుగా లూయిస్ బ్రెయిలీ చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. జ్యోతి ప్రజ్వలన చేసి కార్య క్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీ మాట్లాడుతూ.. అంధులు సామాన్యులతో సమానంగా అన్ని రంగాల్లో ముందుండేలా ఆలోచించి లూయిస్ బ్రెయిలీ ఆరు చుక్కలతో కూడిన లిపిని తయారు చేశారన్నారు. లూయిస్ బ్రెయిలీ చూపు కోల్పోయి నందుకు నిరాశ చెందకుండా చూపులేని వారికోసం ప్రత్యేక లిపిని ఆవిష్కరించి ఆరాధ్య దైవంగా నిలిచాడని కొనియాడారు. నేటి ఆధునిక ఆవిష్కర్తలకు బ్రెయిలీ స్ఫూర్తి ప్రదాత అన్నారు. ప్రభుత్వ ఉద్యోగాల్లో స్థిరపడిన మీలో ప్రతి ఒక్కరు ఇతర విద్యార్థులకు ఆర్థికంగా అండగా నిలిచి చేయూత నందించి భవిష్యత్ తరాలకు స్ఫూర్తిగా నిలవాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం అంధులకు అండగా నిలుస్తోందన్నారు. అంధుల కొరకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి కృషి చేస్తానన్నారు. అనంతరం కేక్ కట్ చేసి అంధుల క్యాలెండర్ ను ఆవిష్కరించారు. బ్రెయిలీ లూయిస్ జన్మదినం సందర్భంగా రక్త దానం చేసిన చేసిన అంధులను ఎంపీ అభినందించి వారికి సర్టిఫికేట్ లను అందజేశారు. ఈ కార్యక్రమంలో వరంగల్ డిడబ్ల్యూఓ బి రాజమని,

# జాతర ఏర్పాట్లను పర్యవేక్షించిన చెరుకు శ్రీనివాస్ రెడ్డి



దుబ్బాక ప్రతినిధి,జనవరి04(తెలంగాణ పత్రిక):అక్బర్ పేట భూంపల్లి మండలంలోని కూడవెల్లి రామలింగేశ్వరస్వామి జాతర నెల 29న ప్రారంభం కానున్న జాతర ఏర్పాట్లను శనివారం పర్యవేక్షించిన దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి. శ్రీనివాస్ రెడ్డి ఆలయ పూజారులు ఘన స్వాగతం పలికారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా అన్ని ఏర్పాట్లను పూర్తిచేసి జాతరను అంగరంగ వైభవంగా నిర్వహిస్తామని తెలిపారు.వారంలోపు కూడవెల్లి దేవాలయం చైర్మన్ ను నియమిస్తామని తెలిపారు. భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా పోలీస్, రెవెన్యూ, విద్యుత్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేయాలని అధికారులను ఆదేశించారు. దుబ్బాక బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు పాతూరి వెంకటస్వామి గౌడ్, జిల్లా కార్యదర్శి ఏలూరి కమలాకర్, మండల ప్రధాన కార్యదర్శి కోనపురం బాలు యాదవ్, చొట్టపల్లి బాల గౌడ్, ఎస్సీ సెల్ జిల్లా కార్యదర్శి బ్యాగరి నవీన్, మాజీ ఎంపీటీసీ మంద చంద్రసాగర్, పాతూరి శ్రీనివాస్ గౌడ్, బాల్తే వెంకటేశం, మాజీ ఎంపీటీసీ లు, వివిధ మండలాల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# వెయ్యి గొంతులు - లక్ష డప్పుల మండల కమిటీ ఎన్నిక



గరిడేపల్లి,జనవరి 04(తెలంగాణ పత్రిక):సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలంలో శనివారం నూతన మండల కమిటీ జిల్లా ఇన్చార్జి కోట వీరస్వామి,డప్పు కళాకారుడు అమరవరపు సతీష్,ఎమ్మార్పీఎస్ మండల ఇన్చార్జి మంద బిక్షం మాదిగ, పిచ్చయ్య ఆదివారం ఎన్నుకోవడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణ అమలులోకి వచ్చేవరకు ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపక అధ్యక్షులు మందకృష్ణ మాదిగ పిలుపుమేరకు ఫిబ్రవరి 3 న హైదరాబాదులో జరగబోయే లక్ష డప్పులు వెయ్యి గొంతు గల కార్యక్రమానికి విజయవంతం చేయాలని మండల వ్యాప్తంగా భారీ ఎత్తున తరలివచ్చి ఈ యొక్క కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.అధ్యక్షుడిగా నకిరేకంటి వెంకటయ్య,ప్రధాన కార్యదర్శి గోపాల్ దాస్,వీరబాబు, మండల మహిళా అధ్యక్షురాలుగా అప్పన్నపేట గ్రామానికి చెందిన చిలక సంధ్య,ఉపాధ్యక్షురాలుగా పొనుగోడు గ్రామానికి చెందిన రామ్ రాణి ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో గుర్వయ్య,రామయ్య కల్పనా,శోభన్,శ్యామ్,సైదులు, తదితరులు పాల్గొన్నారు.

# మీ బాపు కేసీఆర్ మీద పోరాటం చెయ్ కవిత..

- ఫామ్ హౌస్ ముందు దీక్ష చేపట్టు..
- బిసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల టికెట్ల కేటాయింపులోనూ తీవ్ర అన్యాయం..
- ఈ సోయి ఆనాడు ఎందుకు లేదు ..- బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ఏంది..?
- బీఆర్ఎస్ లో కాంపిటీషన్ తట్టుకునేందుకే బీసీలపై కపట ప్రేమ
- కడుపులో కోపం పెట్టుకొని బీసీలను మభ్యపెట్టడమేంటి..?

కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇంచార్జ్ వెలిచాల రాజేందర్ రావు



కరీంనగర్ జనవరి 4 తెలంగాణ పత్రిక : నాడు అధికారంలో ఉ ండగా ఎవరికి చెప్పా పెట్టకుండా స్థానిక సంస్థల్లో 33 శాతం ఉన్న బీసీ రిజర్వేషన్ ను 23 శాతానికి తగ్గించి బీసీలను మోసం చేసిన మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ పై ఎమ్మెల్సీ కవిత పోరాటం చేయాలని కాంగ్రెస్ పార్టీ కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ ఇన్చార్జ్ వెలిచాల రాజేందర్ రావ్ డిమాండ్ చేశారు. అధికారంలో ఉన్న పదేళ్ల కాలంలో బీసీలకు అన్యాయం చేసినందుకు కెసిఆర్ ఫామ్ హౌస్ ముందు కవిత దీక్ష చేయాలని సూచించారు. శనివారం వెలిచాల రాజేందర్ రావు మీడియాతో మాట్లాడుతూ బీఆర్ఎస్ లో వారి కుటుంబం మధ్య ఉన్న కాంపిటీషన్ ను తట్టుకునేందుకే ఎమ్మెల్సీ కవిత బీసీల రిజర్వేషన్ పేరిట కొత్త డ్రామాలు ప్రారంభించిందని మండిపడ్డారు. కడుపులో బీసీలపై కోపం పెట్టుకొని బయటకు పోరాటం చేస్తున్నానని ప్రగల్భాలు పలుకు తున్నదని ఆరోపించారు. బీసీలపై ప్రేమ ఉంటే గత పది ఏళ్ల కాలంలో వారి రిజర్వేషన్ 42% పెంచాలని ఎందుకు ప్రశ్నించలేదని పేర్కొన్నారు. అధికారంలో ఉన్నప్పుడు ఒక మాట అధికారం కోల్పోవడంతో మరో మాట మాట్లాడడం బీఆర్ఎస్ నేతలకు అలవాటుగా మారిందన్నారు. 10 ఏండ్ల కాలంలో బీసీలకు ఎంపీ, ఎమ్మెల్యే టికెట్ల కేటాయింపులో సరైన న్యాయం చేయలేదని, అన్ని ఎన్నికల్లోనూ వారిని మోసం చేశారని మండిపడ్డారు. బీసీలకు సరిగా టికెట్లు కేటాయించేందుకు నాడు కవిత ఎందుకు కృషి చేయలేకపోయిందని ప్రశ్నించారు. బీసీలను అన్ని రంగాల్లో అనగదొక్కింది బీఆర్ఎస్ పార్టీయేనని, కాంగ్రెస్ ప్రభుత్వం పై విషయం చిమ్మడం సరైంది కాదని హితవు పలికారు. 2014 ఎన్నికల్లో తెలంగాణలో 119 స్థానాలు ఉండగా, బీఆర్ఎస్ నుంచి కేవలం 28 స్థానాల్లో బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు అందించారని పేర్కొన్నారు. సరిగా వారికి టిక్కెట్లు కేటాయించగా తీవ్ర అన్యాయం చేశారని మండిపడ్డారు. 28 మంది అభ్యర్థులకు టికెట్లు ఇస్తే 14 మంది అభ్యర్థులు గెలిచారని తెలిపారు. అదేవిధంగా 2018 ఎన్నికల్లో 24 మంది బీసీ అభ్యర్థులకు ఎమ్మెల్యే టికెట్లు కేటాయిస్తే 19 మంది గెలిచారని పేర్కొన్నారు. 2023 లో 22 మంది బీసీ ఎమ్మెల్యే అభ్యర్థులకు బీఆర్ఎస్ నుంచి టికెట్లు కేటాయిస్తే తొమ్మిది మంది విజయం సాధించారని పేర్కొన్నారు. 2014 పార్లమెంట్ ఎన్నికల్లో 17 స్థానాల్లో కేవలం రెండు స్థానాలు బీసీలకు కేటాయించారని, రెండు స్థానాల్లో అభ్యర్థులు విజయం సాధించారని పేర్కొన్నారు. 2019లో కేవలం ముగ్గురు బీసీ అభ్యర్థులకు టికెట్లు కేటాయిస్తే ఒక స్థానంలో విజయం సాధించారని చెప్పారు. గత సంవత్సరం 2024లో బీఆర్ఎస్ అభ్యర్థులు ఓడిపోతారను ముందే తెలుసుకొని ఆరుగురు అభ్యర్థులకు ఎంపీ టికెట్లు ఇచ్చారని పేర్కొన్నారు. ఆరు స్థానాల్లో అభ్యర్థులంతా ఓడిపోయారని, బీసీ అభ్యర్థులను మోసం చేసిన చరిత్ర కెసిఆర్ కేటీఆర్ హరీష్ రావుదని ఆరోపించారు. బిజెపితో పార్లమెంట్ ఎన్నికల్లో కుమ్మక్కై బీసీ అభ్యర్థులకు వెన్నుపోటు పొడిచారని పేర్కొన్నారు. పార్లమెంట్ ఎన్నికల్లోను బీసీలకు సరిగా టికెట్లు కేటాయించలేదని ఆరోపించారు. కెసిఆర్ కుటుంబంలోనే ఎప్పుడు పదవులు ఉండాలనే ఆలోచన ఉంటుందని, కానీ బీసీ బీఆర్ఎస్ నేతలను ఎంతో మందిని అనగదొక్కారని మండిపడ్డారు. నిజామాబాద్ లో బీసీ ఎంపీ అభ్యర్థి అరవింద్ చేతిలో ఓడిపోయిన కవితకు ఆరు నెలలోపే ఎమ్మెల్సీ ఉ ద్యోగం అందించిన ఘనత కెసిఆర్ దని పేర్కొన్నారు. అదే బీసీ నేతలకు అన్యాయం జరిగితే మాత్రం దగ్గరికి తీసిన దాఖలాలు లేని లేవని ధ్వజమెత్తారు. పదేళ్ల కాలంలో ఎమ్మెల్యేలుగా గెలిచిన బీసీ నేతలకు నామమాత్రమైన మంత్రి పదవులు అందించి వారిని అవమానించారని రాజేందర్ రావ్ ఆరోపించారు. బీసీ నేతలకు మంత్రి పదవులు కేటాయించడంలోనూ వివక్షత చూపారని పేర్కొన్నారు. బీఆర్ఎస్ హయం లో సీనియర్ మంత్రిగా పనిచేసిన ఈటెల రాజేందర్ ను అవమానకరంగా పార్టీ నుంచి బయటకు పంపించిన నీచ చరిత్ర కేసీఆర్ దని విమర్శించారు. కవితకు బీసీల గురించి మాట్లాడే అర్హత లేదని, కడుపులో కోపం పెట్టుకొని పైకి కత్తితో బీసీల సమస్యలపై పోరాటం చేస్తున్నానని కొత్త డ్రామాలు వేస్తున్నదని, ఎన్ని డ్రామాలు వేసిన ప్రజలు నమ్మే స్థితిలో లేరని పేర్కొన్నారు. బీసీల సంక్షేమం కాంగ్రెస్ ప్రభుత్వంతోని సాధ్యమవుతుందని, స్థానిక సంస్థలు ఎన్నికల్లో బీసీలకు అందాల్సిన రిజర్వేషన్లు కల్పించేందుకే కులగణన సర్వే చేపట్టిందని గుర్తు చేశారు. ఆ కుల గణన సర్వేలో కూడా కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు పాల్గొనకపోవడం దారుణమని మండిపడ్డారు. దీన్నిబట్టి చూస్తే బీసీ రిజర్వేషన్లకు వారు వ్యతిరేకమని అర్థమవుతున్నదని పేర్కొన్నారు. పైకి మాత్రం బీసీలపై కపట ప్రేమ ఒలకబోస్తున్నారని రాజేందర్ రావు తెలిపారు. కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ కేంద్రంలో అధికారంలోకి వస్తే రిజర్వేషన్లను 50% కంటే ఎక్కువగా పెంచి తీరుతామని స్పష్టం చేశారని, అందుకు అనుగుణంగానే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో సమగ్ర కులగనన సర్వే చేపట్టిందని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులు ఎన్ని వేషాలు వేసినా ప్రజలు ప్రస్తుతం నమ్మే స్థితిలో లేరని రాజేందర్ రావు తెలిపారు.

## పీసీసీ చీఫ్ ను కలిసిన ప్రైవేట్ కాలేజి మేనేజ్ మెంట్ అసోసియేషన్ సభ్యులు..




నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 04 పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు శనివారం హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలిసి నూతన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. దీంతో మహేష్ కుమార్ గౌడ్ స్పందించి సాధ్యమైనంత త్వరలో విడుదల చేస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంబోజి హరిప్రసాద్, అధికార ప్రతినిధి అరుణ్ కుమార్,సుజన్ రెడ్డి, మిగతా యాజమాన్య ప్రతినిధులు కూడా పాల్గొన్నారు.

## రైతుల అభిప్రాయ సేకరణ..

నస్పూర్, జనవరి 4 (తెలంగాణ పత్రిక): నస్పూర్ లోని సమీకృత జిల్లా కార్యాలయాల భవన సముదాయంలో రైతులు, ఇరిగేషన్ అధికారులు యాసంగి పంట నీటి విడుదల కార్యక్రమం గురించి అభిప్రాయ సేకరణ కార్యక్రమాన్ని నిర్వహించిన జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్, మంచిర్యాల శాసనసభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు అనంతరం రైతులతో మాట్లాడుతూ వారి అభిప్రాయాలను తెలుసుకున్న జిల్లా కలెక్టర్, ఎమ్మెల్యే ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సివిల్ సప్లై హమాలీ కార్మికుల సమ్మె పై ప్రభుత్వం తక్షణమే స్పందించాలి

కరీంనగర్ జనవరి 4 తెలంగాణ పత్రిక : సివిల్ సప్లై హమాలీ కార్మికులు చేస్తున్న సమ్మెపై ప్రభుత్వం తక్షణమే స్పందించాలని, హమాలీ కార్మికుల కూలీరెట్ల పెంపు మరియు ఇతర సంక్షేమ పథకాల వర్తింపు కోసం తక్షణమే ప్రభుత్వం జీవో విడుదల చేయాలని సీపీఐ జాతీయ కార్యవర్గ సభ్యులు,మాజీ శాసనసభ్యులు చాడ వెంకటరెడ్డి డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా సివిల్ సప్లై హమాలీ కార్మికులు గత నాలుగు రోజులుగా వారి న్యాయమైన డిమాండ్ల సాధన కోసం, కూలి రేట్ల పెంపు కోసం చేస్తున్న సమ్మె శిబిరాన్ని శనివారం కరీంనగర్ లో వెంకటరెడ్డి సందర్శించారు. ఈ సందర్భంగా కార్మికులను ఉద్దేశించి వెంకటరెడ్డి మాట్లాడుతూ హమాలీ కార్మికులు శ్రమదోపిడికి గురవుతున్నారని , ప్రభుత్వం మరియు సివిల్ సప్లై కార్పొరేషన్ లిమిటెడ్ వారు హమాలీకూలీరెట్ల పెంపు,బకాయిల చెల్లింపు కోసం అధికారులు హామీ ఇచ్చి దాదాపుగా సంవత్సరం గడుస్తున్న నేటికీ అమలు కాకపోవడం దురదృష్టకరమని, స్వయంగా సివిల్ సప్లై కార్పొరేషన్ కమిషనర్ డిఎస్ చౌహన్ కార్మిక సంఘాలతో గత సంవత్సరం అక్టోబర్ లో చర్చలు జరిపి హామీ ఇచ్చారని నేటికీ అమలు కాకపోవడం మూలంగా గత్యంతరం లేక హమాలీలు సమ్మె చేస్తున్నారని, నిత్యవసర వస్తువుల ధరలు రోజురోజుకు పెరుగుతున్నాయని, హమాలీ కార్మికుల కూలి రేట్లు పెరగకపోవడం బాధాకరమని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపుగా నాలుగువేల మంది హమాలీ కార్మికులు, మహిళా కార్మికులు అన్ని



పాయింట్లు పనిచేస్తున్నారని వారిని ఆదుకోవాల్సిన ప్రభుత్వం ఇలా కాలయాపన చేయడం తగదని వెంకటరెడ్డి అన్నారు.కార్మికులు చేస్తున్న సమ్మెను విచ్చిన్నం చేయడానికి అధికారులు చేసే ప్రయత్నాలను మానుకోవాలని, తక్షణమే సంబంధిత మంత్రి ప్రభుత్వం చొరవ తీసుకొని కార్మికుల న్యాయమైన డిమాండ్ల సాధనకు కృషి చేయాలని వెంకటరెడ్డి ప్రభుత్వానికి సూచించారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా ప్రధాన కార్యదర్శి టేకుమల్ల సమ్మయ్య, తెలంగాణ సివిల్ సప్లైస్ కార్పొరేషన్ హమాలీ యూనియన్ నాయకులు ఎం అంజయ్య, ఏ రాజయ్య, శ్రీధర్ ఏ మల్లయ్య, గొర్రె కనకయ్య, గడ్డి లక్ష్మయ్య, లక్ష్మి, మల్లయ్య,రాజమల్లు హమాలి కార్మికులు పాల్గొన్నారు

## ప్రపంచమునకు ఆధారమైనది శివుని రూపమే శివలింగం....
### రామలింగేశ్వర స్వామి టెంపుల్ ట్రస్టు చెర్మెన్ ఉప్పు శ్రీశైలం

అమనగల్లు ప్రతినిధి జనవరి 4 (తెలంగాణ పత్రిక)ప్రపంచమునకు ఆధారమైనది శివునకు చిహ్నమైనది శివలింగం, ఈ శివలింగంతో సంబంధాన్ని కలిగించి, తాపత్రయం అణిచి వేసేది దీక్ష! శివదీక్ష ! ఈ జన్మలోనే ఇచ్చాలన్నీ తీరిపోయి, మోక్షము పొంది, ఆ పరమాత్మలోనే ఐక్యం అయిపోయేలా చేసేందుకు ఈ శివదీక్ష ఉపయోగపడుతుందని రామలింగేశ్వర స్వామి టెంపుల్ ట్రస్ట్ చైర్మన్ ఉప్పు శ్రీశైలం అన్నారు. నాగర్ కర్నూల్ జిల్లా కల్వకుర్తి మండలం జిల్లెల్ల గ్రామంలో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో విలేకరుల సమావేశంలో చైర్మన్ ఉప్పు శ్రీశైలం మాట్లాడుతూ జగజ్జనని పార్వతీదేవి శివదీక్షను ఆచరించిందన్నారు . పాండవ మధ్యముడైన అర్జునుడు కూడా శివదీక్షను ఆచరించాడని మహాభారతంలో చెప్పబడిందన్నారు. ఆంగ్లశకం 660లో బాదామి చాళుక్యుడైన మొదటి విక్రమాదిత్యుడు శివదీక్షను మండలదీక్షగా స్వీకరించినట్లు శాసనాలు చెబుతున్నాయన్నారు. 660 నాటి ఒక రాగి శాసనములో బాదామి చాళుక్య ప్రభువు రెండవ విక్రమాదిత్యుడు శివ దీక్ష తీసుకున్నట్లు, అతనికి ఆ దీక్ష ప్రసాదించిన సుదర్శనాచార్యునకు ఈ పటంకర్ అను గ్రామమును దక్షిణగా ఇచ్చినట్లు తెలియవస్తోందన్నారు. కుషాణ . కుషాణ ప్రభువు బీంబ్రద్ ఫైసిస్ ఈ దీక్ష స్వీకరించి శివుని పూజించినటు ఆనాటి నాణెములు వలన తెలుస్తున్నదన్నారు. క్రీస్తుశకము పూర్వ కాలంలో కూడా ఎంతోమంది రాజులు ఈ శివ దీక్షను స్వీకరించారని తెలిపారు.



ఈ మహత్తర శివ దీక్ష స్వీకరించి జ్యోతిముడితో శివలింగమును చూచి దీక్షను వదలట అత్యుత్తమైన కార్యమని మన పురాణాలు చెబుతున్నాయి. ఇలాంటి దీక్షను మన గ్రామంలో మన ఊరు ప్రజలు తీసుకోవడం పూర్వజన్మ సుకృతం అన్నారు. శివదీక్ష ను ఈనెల 6, 16 19 తేదీల్లో రామలింగేశ్వర స్వామి దేవాలయంలో మాలలు వేస్తారని తెలియజేశారు.

## కొండగట్టు అంజన్న దేవాలయం ఈవో బదిలీ వేములవాడ ఈవో వినోద్‌కు అదనపు బాధ్యతలు



జగిత్యాల జిల్లా జనవరి 04 (తెలంగాణ ప్రతిక జిల్లా ప్రతినిధి): మల్యాల మండల కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం ఈవో ఎం.రామ కృష్ణరావు బదిలీ అయ్యారు. సికింద్రాబాద్ లోని గణేశ్ టెంపుల్ ఈవోగా బదిలీ చేస్తూ దేవాదాయ శాఖ అడిషనల్ కమిషనర్ కె.జ్యోతి ఉత్తర్వులు జారీ చేశారు. దేవాదాయశాఖలో ఆర్‌జేసీగా కూడా అదనపు బాధ్యతలు చూస్తున్న రామకృష్ణారావుకు ఇటీవల దేవాదాయశాఖ తరుపున ప్రభుత్వ కార్య క్రమాలకు హాజరు అవడం, కొండగట్టు దూరం కావడంతో బదిలీ చేసినట్లు తెలుస్తోంది. రామ కృష్ణారావు కొండగట్టులో ఈవోగా ఆగస్టు 1న బాధ్యతలు చేపట్టి కేవలం అయిదు నెలలు మాత్రమే విధులు నిర్వహించారు. ఈ కాలం లో దేవస్థానం పరిధిలో అభివృద్ధి, పాలనలో, సిబ్బంది విధుల నిర్వహణలో పారదర్శకతకు కృషి చేశారు. రామకృష్ణా రావు స్థానంలో కొండగట్టుకు వేములవాడ రాజరాజేశ్వరస్వామి దేవస్థానం ఈవో కె.వినోద్‌కు అదనపు బాధ్యతలు అప్పగించారు. బదిలీ అయిన ఈవో రామకృష్ణారావు శుక్రవారం దేవస్థానం అధికారులు, సిబ్బంది, అర్చకులు సత్కరించారు. అంజన్న సన్నిధిలో పూజలు నిర్వహించిన అనంతరం సత్కరించారు. ఆయన అం దించిన సేవలను కొనియా డుతూ అభినందించారు.మేజర్ టెంపుల్స్ జేఏసీ నాయ కుడు ఉపాధ్యాయుల చంద్రశేఖర్, పర్యవేక్షకులు హరిహరనాథ్, అశోక్, రాములు ప్రధానర్చ కులు రామకృష్ణారావు, అర్చకులు తదితరులు పాల్గొన్నారు.

## గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడతాం
### - సిద్దిపేట జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ కేడం లింగమూర్తి



సిద్దిపేట జిల్లా ప్రతినిధి, డిసెంబర్ 04 (తెలంగాణ పత్రిక): రాష్ట్ర ప్రభుత్వం ద్వారా త్వరలోనే గ్రంథాలయాల అభివృద్ధికి పాటుపడతామని గ్రంథాలయ సంస్థ సిద్దిపేట జిల్లా చైర్మన్ కేడం లింగమూర్తి అన్నారు. కేంద్ర గ్రంథాలయ సంస్థ సిద్దిపేట చైర్మన్ కేడం లింగమూర్తి ఆధ్వర్యంలో శనివారం సర్వసభ్య సమావేశం సిద్దిపేట గ్రంథాలయంలో జరిగింది. ఈసందర్భంగా చైర్మన్ లింగమూర్తి మాట్లాడుతూ గ్రంథాలయాలు ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా, యువత ఉద్యోగాలు పొందేందుకు అనుగుణంగా ఉండాలన్నారు. పలు గ్రంథాలయాల అవసరాలకు అనుగుణంగా వనరుల గురించి సమీక్షించారు. హుస్నాబాద్, దుబ్బాక సిద్దిపేట, గజ్వేల్ పలు గ్రంథాలయాల అభివృద్ధి కొరకు తీర్మానాలు ప్రతిపాదించడం జరిగింది. కార్యక్రమంలో డీపిఆర్వో సీనియర్ అసిస్టెంట్ రాంబాబు, డిఈఓ కమ్యూనిటీ మొబైలిసింగ్ అధికారి రంగన్నాథన్, డ్యూప్యూటీ అడల్టేడ్యుకేషన్ సురేష్, కార్యదర్శి సుధీర్ తదితరులు పాల్గొన్నారు.

## పోలీసులకు సాక్ష్యాధారాల సేకరణలో కీలకమైన అంశాలను అందించిన లాయర్లు

తెలంగాణ పత్రిక కామారెడ్డి జిల్లా ప్రతినిధి జనవరి 4:ప్రతి నెల మొదటి శనివారం అసిస్టెంట్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ అశోక్ శివరామ్, జిల్లాలోని ప్రతి స్టేషన్ హౌస్ ఆఫీసర్‌లను (ఎస్‌హెచ్‌ఓ) కలిసి విచారణ సాక్ష్యాధారాల సేకరణలో కీలకమైన అంశాలను చర్చించడానికి లాయర్ల ఆధ్వర్యంలో సమావేశమై లాయర్ ద్వారా అవగాహన కలిగిస్తారు. శనివారం నిర్వహించిన ఈ సమావేశంలో ఏఎస్పీ చైతన్యరెడ్డి ఐపీఎస్, కామారెడ్డి, ఇతర పబ్లిక్ ప్రాసిక్యూటర్లు నిమ్మ దామోదర్‌రెడ్డి, రాజగోపాల్‌గౌడ్‌లు పాల్గొని విలువైన సూచనలు, సలహాలు పోలీసులకు అందించారు.ఆడియో, వీడియో, ఎలక్ట్రానిక్, సైంటిఫిక్ మోడ్‌లలో సాక్ష్యాలను సేకరించడం యొక్క ప్రాముఖ్యతపై సమావేశం ఏర్పాటు చేశారు. సాక్ష్యం సమగ్రంగా, విశ్వసనీయంగా, కోర్టులో ఆమోదయోగ్యమైనదిగా ఉండేలా దర్యాప్తు అధికారులు ఈ పద్ధతులకు ప్రాధాన్యత ఇవ్వాలని పబ్లిక్ ప్రాసిక్యూటర్లు వివరించారు. విచారణ ప్రక్రియలను క్రమబద్ధీకరించడం, ఉత్తమ అభ్యాసాలను ప్రోత్సహించడం, పబ్లిక్ ప్రాసిక్యూటర్లు ఎస్ హెచ్ ఓ ల మధ్య సహకారాన్ని పెంపొందించడం ఈ సమావేశం యొక్క ముఖ్య లక్ష్యం.



పటిష్టమైన సాక్ష్యాధారాల సేకరణ అవసరం అని, న్యాయ వ్యవస్థ యొక్క సామర్థ్యాన్ని , ప్రభావాన్ని పెంచాలని తెలియజేశారు. ఈ కార్యక్రమములో ఏపీపీ అశోక్ ,ఏఎస్పి చైతన్యరెడ్డి, పీపీలు రాజగోపాల్ గౌడ్ , దామోదర్ రెడ్డి,పట్టణ, గ్రామీణ, నగర్ సీఐలుచంద్ర శేఖర్ రెడ్డి,రామన్, సంతోష్ లతో పాటుగా, ఎస్ఐ లు, కోర్టు కానిస్టేబుల్ లు పాల్గొన్నారు..

## ప్రత్యేక దివ్యాంగుల కొరకు శిక్షణ పొందిన వారి నైపుణ్యత కొరకే ఈ శిక్షణ బీ మదనా చారి



సూర్యాపేట జిల్లా ప్రతినిధి జనవరి 04(తెలంగాణ పత్రిక ): ప్రత్యేక దివ్యాంగుల కొరకు శిక్షణ పొందిన వారు ఎవరైనా రాష్ట్రంలోని పలు ప్రాంతాల నుండి ఐదు సంవత్సరాల ఐఈ అర్ పిలు, మానసిక, అంధుల, బధిరుల కోరకు శిక్షణ పొందిన వారు ఈ కోర్సు పూర్తిచేసుకుని మూడు రోజుల శిక్షణ కార్యక్రమం లో 100 సిఆర్ ఈ పాయింట్లు సాధించడం కోసమే రాష్టం లోని వివిధ జిల్లా నుండి వచ్చిన ఐఈ ఆర్ పీలకు శిక్షణ నిర్వపొంచినట్లు అపూర్వ బధిరుల పాఠశాల కరస్పాండెంట్ మధనాచారి తెలిపారు. ఈనెల 2,3,4 తేదీల్లో స్థానిక అపూర్వ బధిరుల పాఠశాలలో నిర్వహించిన కాంటినెంటల్ రిహాబిలేషన్ ఎడ్యుకేషన్ శిక్షణ ముగింపులో ఆయన పాల్గొని మాట్లాడారు. ఐఈ ఆర్ వీలు, మానసిక, అంధుల, బధిరుల కోరకు శిక్షణ పొందిన స్పెషల్ ఎడ్యుకేషన్ లో భాగంగా 100 పాయింట్లు సాధించాల్సి ఉంటుందని ఈ శిక్షణలో తాము రోజుకు అరు పాయింట్లు చొప్పున మూడు రోజులకు సి ఆర్ ఈ 18 పాయింట్లు ఇచ్చినట్లు తెలిపారు. ఐఈ ఆర్ పి ల,మానసిక, అంధుల, బధిరుల కోరకు శిక్షణ పొందిన స్పెషల్ ఎడ్యుకేషన్ వారికి సర్టిఫికెట్లు ప్రతి ఐదేళ్లకోసారి రెన్యువల్ చేయాల్సి ఉంటుందని అందుకు 100 పాయింట్లు అవసరం ఉంటుందన్నారు. ఈ పాయింట్లు సాధించడం కోసం ఇలా శిక్షణ కార్యక్రమాలు ఏ రాష్ట్రంలోనైనా ఏ జిల్లా లోనైనా ఎక్కడ జరిగినా ఐఈ ఆర్ పీ,మానసిక, అంధుల, బధిరుల కోరకు శిక్షణ పొందిన వారు పాల్గొంటారని అలా పాల్గొంటేనే పాయింట్లు వస్తాయని తెలిపారు. ఈ శిక్షణకు వివిధ ప్రాంతాలకు చెందిన 150 మంది. ఐఈ ఆర్ పిలు హాజరైనట్లు వివరించారు. ఈ కార్యక్రమంలో ఆర్పిలు కల్పగిరి శ్రీనివాస్ , కే అప్పారావు, బలి రమేష్ శ్రీనివాస చారి, వి.కవిత, డి పావని తో పాటు ప్రత్యేక శిక్షణ పొందిన ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## జిల్లా యూత్ జనరల్ సెక్రటరీగా సందేబోయిన నాగరాజు యాదవ్

సిద్ధిపేట జిల్లా ప్రతినిధి, జనవరి 04 (తెలంగాణ పత్రిక): అఖిలభారత యాదవ మహా సభ జిల్లా యూత్ జనరల్ సెక్రటరీగా సందేబోయిన నాగరాజు యాదవ్ శనివారం నియమితులయ్యారు. ఈ మేరకు అఖిల భారత యాదవ మహాసభ రాష్ట్ర అధ్యక్షుడు బద్దుల బాబు రావు, యాదవ్ గౌరవ అధ్యక్షులు చింతల రవీందర్ యాదవ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పోచబోయిన శ్రీహరి యాదవ్, రాష్ట్ర యువత అధ్యక్షుడు గొర్ల యశ్వంత్ యాదవ్ లు నియామక పత్రాన్ని అందజేశారు. సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు మామిండ్ల ఐలయ్య యాదవ్ మరియు సిద్దిపేట జిల్లా యూత్ అధ్యక్షుడు బొల్లు రాము యాదవ్ల ల నాయకత్వంలో ఉమ్మడి మెదక్ జిల్లా ప్రస్తుత సిద్దిపేట జిల్లాలో పలు కార్యక్రమాల్లో చురుకుగా క్రియాశీలంగా చేస్తున్న తన పనిని గుర్తించి వారి సేవలో భవిష్యత్తులో మరింత సంఘానికి ఉపయోగపడాలని ఈ బాధ్యతలను అప్పగించారు. సందేబోయిన నాగరాజు యాదవ్ మాట్లాడుతూ తమపై నమ్మకం ఉంచి. బాధ్యతలు అప్పగించిన జాతీయ రాష్ట్ర, జిల్లా నాయకులకు హృదయపూర్వక కృతజ్ఞతలు తెలియజేశారు. అంకిత భావం చిత్తశుద్ధితో యాదవ యువతకు సేవ చేస్తూ గౌరవాన్ని నిలబెట్టి ముందుకు వెళ్తానన్నారు.

## పీసీసీ చీఫ్ ను కలిసిన ప్రైవేట్ కాలేజి మేనేజ్ మెంట్ అసోసియేషన్ సభ్యులు..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి 04 పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్ ను తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ సభ్యులు శనివారం హైదరాబాద్ లో ఆయన నివాసంలో కలిసి నూతన నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేశారు. గత రెండు సంవత్సరాల నుంచి పెండింగ్లో ఉన్నటువంటి ఫీజు రియంబర్స్ మెంట్ నిధులను వెంటనే విడుదల చేయాలని కోరారు. దీంతో మహేష్ కుమార్ గౌడ్ స్పందించి సాధ్యమైనంత త్వరలో విడుదల చేస్తామనిహామీ ఇచ్చారు. తెలంగాణ యూనివర్సిటీ ప్రైవేట్ కాలేజ్ మేనేజ్మెంట్ అసోసియేషన్ అధ్యక్షులు అంబోజి హరిప్రసాద్, అధికార ప్రతినిధి కుమార్,సుజన్ రెడ్డి, మిగతా యాజమాన్య ప్రతినిధులు పాల్గొన్నారు.

## క్యాలెండర్ ఆవిష్కరణ






కరీంనగర్ జనవరి 4 తెలంగాణ పత్రిక :తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్-475 ఆధ్వర్యంలో రూపొందించిన నూతన సంవత్సర క్యాలెండర్ కరీంనగర్ లోని జిల్లా ఇంటర్మీడియట్ కార్యాలయంలో డిఇఓ డాక్టర్ జగన్మోహన్ రెడ్డి ఆవిష్కరించారు ఈ కార్యక్రమంలో తెలంగాణ గెజిటెడ్ జూనియర్ లెక్చరర్ అసోసియేషన్ వర్కింగ్ ప్రెసిడెంట్ ఐ దేవేందర్ జనరల్ సెక్రెటరీ హెచ్ శ్రీనివాస్ కమిటీ సభ్యులు కత్తెర శాల కొండయ్య సంపత్ ఉమాదేవి మంజుల తదితరులు పాల్గొన్నారు


## రాష్ట్ర స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ కి ఇర్కోడ్ మోడల్ స్కూల్ విద్యార్థి ఎంపిక



సిద్ధిపేట, జనవరి 04 (తెలంగాణ పత్రిక): సిద్దిపేట జిల్లా సోషల్ స్టడీస్ ఫోరం నిర్వహించిన జిల్లా స్థాయి సోషల్ టాలెంట్ టెస్ట్ లో సిద్దిపేట రూరల్ మండలం ఇర్కోడ్ మోడల్ స్కూల్ విద్యార్థి కె.భార్గవ్ మూడవ ర్యాంక్ సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనట్లు ప్రిన్సిపల్ రవిందర్ గౌడ్ తెలిపారు. శనివారం టిటిసి భవన్ సిద్దిపేట నందు ఇంగ్లీషు మీడియం స్కూల్స్ విద్యార్థులు 40 మంది పరిక్ష రాయగా 67 మార్కులు సాధించి జిల్లా తృతీయ స్థానం సాధించి రాష్ట్ర స్థాయికి ఎంపికైనాడు. ఈ సందర్భంగా భార్గవ్ ని ఉపాధ్యాయులు స్నేహలత, శ్రీదేవి అభినందనలు తెలిపారు.

## విలాసాగర్ గ్రామ చెరువులో వింత జంతువులు..

బోయినిపల్లి(తెలంగాణ పత్రిక, జనవరి,04)రాజన్న సిరిసిల్ల జిల్లా బోయినిపల్లి మండలం లో శుక్రవారం వింత జీవులు కలకలం రేపాయి. బోయినిపల్లి మండలం విలాసాగర్ గ్రామంలోని చెరువులో వింత జంతు వులను స్థానికులు గుర్తించారు. గ్రామ చెరువు కట్ట మైసమ్మ వద్ద స్థానికులు చెరువు కట్ట వద్ద 10 నుంచి 15 వరకు ఉన్న ఈ వింత జీవులను చెరువులో చూశారు . వెంటనే గ్రామస్తులకు ఈ విషయాన్ని తెలిజేశారు . కొంత మంది వాటిని నీటి కుక్కలుగా అనుమానం వ్యక్తం చేశారు. గ్రామంలో ఇలాంటి వింత జీవులను మొదటి సారి చూసినట్టు చెపుతున్నరు.



## కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకిచ్చిన హామీలను నెరవేర్చాలి

### - డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి



గజ్వేల్ నియోజకవర్గంలో ప్రతినిధి, జనవరి 04, (తెలంగాణ పత్రిక):కేబినెట్ సమావేశంలో కౌలు రైతులకు, వ్యవసాయ కూలీలకు ఇచ్చిన హామీలు అమలుచేసే విధంగా నిర్ణయాలు తిసుకోవాలని డిబిఎఫ్ రాష్ట్ర కార్యదర్శి దాసరి ఏగొండ స్వామి డిమాండ్ చేశారు. శనివారం ఆయన గజ్వేల్ లో విలేకరుల సమావేశాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఏగొండ స్వామి మాట్లాడుతూ రాష్ట్రంలో 22 లక్షల కౌలు రైతులను ప్రభుత్వం గుర్తించి వారికి భూ అధీకృత సాగుదారుల చట్టం ప్రకారం ఋణం, ఇతర ప్రయోజనాలు చేకూరే విధంగా అర్హత కార్డులను జారి చేయాలని డిమాండ్ చేశారు. సాగుదారులకు రైతు భరోసా ఇస్తామని చెబుతూనే అసలైన సాగుదారులను గుర్తించకపోవడం కౌలు రైతులను దగా చేయడమవుతుందన్నారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి 2033 సెప్టెంబర్ 13 న కౌలు రైతులకు రాసిన బహిరంగ లేఖలో దాదాపు 40 శాతం కౌలు రైతులే భూమిని సాగుచేస్తున్నారని వీరికోసం 2011 కౌలు రైతులకు కార్డులు ఇచ్చేందుకు గత కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకొచ్చిన చట్టం ప్రకారం వారికి న్యాయం చేస్తామని చెప్పిన హామిని నిలబెట్టుకోవాలన్నారు. రైతు ఆత్మహత్య కుటుంబాలలో 75 శాతం మంది కౌలు రైతులే కాబట్టి వారికి న్యాయం చేకూర్చేవిధంగా నిర్ణయం తీసుకోవాలన్నారు. వ్యవసాయ కూలీ భరోసా కోసం ఆర్థిక సంవత్సరానికి 12 వేలు ఇచ్చేపథకానికి ఉపాధి హామీ కూలీలు 100 రోజులు పనిపూర్తిచేసిన వారికే ఇస్తామనే విషయం మిడియా ప్రకట ద్వారా తెలుస్తున్నందున ఇట్లా చేస్తే చాల కూలీ కుటుంబాలు నష్టపోయే అవకాశమున్నది గనుక జాబ్ కార్డు కలిగిన ప్రతి కుటుంబానికి, ఎకరం లోపు పేదలకు ఇవ్వాలని, అదే విధంగా రైతు భరోసా పది ఎకరాల లోపు వారికి వర్తింపచేసి ప్రజాధనం దుర్వినియోగం కాకుండా ఉండే విధంగా కేబినెట్లో నిర్ణయాలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు.

## టీజేయు ప్రెస్ క్లబ్ నూతన సంవత్సర క్యాలెండర్ ఆవిష్కరణ

### - హుజురాబాద్ కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జి ఓడితెల ప్రణవ్

కమలాపూర్ తెలంగాణ పత్రిక (జనవరి 4)ప్రజాస్వామ్యం లో జర్నలిస్టుల పాత్ర చాలా కీలకమని ఓడితెల ప్రణవ్ అన్నారు. హుజూరాబాద్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ నూతన సంవత్సర క్యాలెండర్ ను కాంగ్రెస్ పార్టీ హుజరాబాద్ నియోజకవర్గ ఇంచార్జ్ ఓడితెల ప్రణవ్ చేతుల మీదుగా ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రణవ్ మాట్లాడుతూ ప్రజలకు ప్రభుత్వానికి మధ్య వారదులుగా ఉంటూ నిరంతరం ప్రజా శ్రేయస్సు కోరే వాళ్ళు జర్నలిస్ట్ లని ఆయన అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్ట్ లకు అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని రిపోర్టర్స్ కి అన్ని విధాలుగా అండగా ఉంటామని ఈ సందర్భంగా ఆయన అన్నారు.అలాగే తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ పాత్రికేయ, ఎలక్ట్రికల్ విలేకరులకు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలుపుతూ రాష్ట్ర ప్రభుత్వం మీకు అన్ని విధాలుగా అండగా ఉంటుందని ఓడితెల ప్రణవ్ అన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ కాంగ్రెస్ పార్టీ మాజీ మండల అధ్యక్షులు డా,, గుండపు చరణ పటేల్ తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ గౌరవ అధ్యక్షులు డా,, మౌటం



కుమారస్వామీ, బ్లాక్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బాలసాని రమేష్ గౌడ్, కమలాపూర్ ప్రెస్ క్లబ్ అధ్యక్షులు పెర్క రమాకాంత్, ఉపాధ్యక్షులు పుల్ల రాజేష్, జిల్లా కార్యదర్శి వెంగళ విజయ్, మండల ప్రధాన కార్యదర్శి పెండెం రాజేంద్రప్రసాద్ , సహాయ కార్యదర్శి ఎండి సందాని, సంయుక్త కార్యదర్శి పుల్ల సందీప్, కార్యవర్గ సభ్యులు డాకూరి రాజశేఖర్, కొలుగూరి లక్ష్మణ్, కిన్నెర వేణు , తదితరులు పాల్గొన్నారు...

## ప్రైవేట్ హాస్పిటలల్స్ మేనేజ్మెంట్ మాఫియాదారుల ఖబర్దర్..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి04నిజామాబాద్ నగరంలోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తాలో కొన్ని ప్రైవేటు హాస్పిటల్స్ మెడికల్ ల్యాబ్ మరియు స్కానింగ్ సెంటర్ల మాఫియాను అరికట్టాలని డిమాండ్ చేస్తూ ప్రైవేట్ హాస్పిటల్ బాధితుల సమితి ఆధ్వర్యంలో హాస్పిటల్స్ మాఫియా దిష్టిబొమ్మ దగ్ధం చేయడం జరిగింది... ఈ సందర్భంగా సమితి సభ్యులు మాట్లాడుతూ నిజామాబాద్ నగరంలో కొన్ని ప్రైవేట్ హాస్పిటలలో మెడికల్ ల్యాబ్ మరియు స్కానింగ్ మాఫియా నడుస్తుందని కొంతమంది పేద మధ్యతరగతి బడుగు బలహీన వర్గాల ప్రజలను ఇబ్బందులకు గురి చేస్తున్నారని పల్లెల నుండి నగరానికి వైద్యం కోసం వస్తే కొంతమంది మాఫియా ధనర్జనే ధ్యేయంగా అవసరం లేని టెస్టులు రాస్తు డబ్బులు దండుకుంటున్నారని, గతంలో ఒక స్కానింగ్ సెంటర్లో మహిళలకు సంబంధించిన అసభ్య చిత్రాలు చిత్రీకరించారని తెలిస్తే ప్రభుత్వ యంత్రాంగం అధికారులు ఏం చర్యలు తీసుకున్నారో తెలపాలని, అంతే కాకుండా ఈ మధ్యకాలంలో ఒక ప్రైవేట్ హాస్పిటల్లో డాక్టర్ కన్సల్టేషన్ లేకుండానే రిసెప్షనిస్టు %వీ=×% రాసిన పరిస్థితిని చూసామని మరియు ఒక ప్రైవేట్ న్యూరో హాస్పిటల్లో మూడు రోజులకు సరిపడా టాబ్లెట్స్ డాక్టర్ రాసిస్తే మేము మూడు రోజులకు సరిపడా టాబ్లెట్స్ ఇవ్వము, మొత్తం టాబ్లెట్ షీట్ ఇస్తామని పేషెంట్లను ఇబ్బందులకు గురి చేస్తున్నారని



కావున ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా కొన్ని ప్రైవేట్ హాస్పిటల్స్ మెడికల్, ల్యాబ్ మరియు స్కానింగ్ మాఫియా పై సంబంధిత ప్రభుత్వ అధికారులు చర్యలు తీసుకోవాలని లేనిపక్షంలో ఆందోళన కార్యక్రమాలు ఉధృతం చేస్తామని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో, పిల్లి శ్రీకాంత్, హన్మాండ్లు(బుజ్జి), రాజ్ గణేష్, అజిగిరి రాకేష్, నల్ల నవీన్, సాయికుమార్, చంటి, సతీష్, నవీన్, మధు, ప్రశాంత్, సుజిత్, కళ్యాణ్, కృష్ణ, ప్రసాద్, అక్షయ్, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు..

## జిల్లాస్థాయి ప్రతిభా పరీక్ష విజయవంతం

నంగునూరు/సిద్ధిపేట, జనవరి 4 (తెలంగాణ పత్రిక):సిద్దిపేట జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం ఆధ్వర్యంలో జిల్లాస్థాయి సాంఘిక శాస్త్ర ప్రతిభా పరీక్ష శనివారం సిద్దిపేటలోని టిటిసి భవన్ లో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి శౌకత్ అలీ, జిల్లా ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ నియంత్రణ అధికారి (అసిస్టెంట్ కంట్రోలర్) లక్ష్మయ్య, సిద్దిపేట అర్బన్ మండల విద్యాధికారి రాజ ప్రభాకర్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరై పరీక్ష పత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా జిల్లా ఉమ్మడి పరీక్షల బోర్డు కార్యదర్శి శౌకత్ అలీ మాట్లాడుతూ విద్యార్థులు పోటీ తత్వం పెంచుకోవాలని సూచించారు. ప్రతి ఒక్కరిలో ప్రతిభ ఉంటుందని చెప్పారు. ప్రతిభను బయటకు తీసినప్పుడే విద్యార్థులు పురోగతి సాధిస్తారని తెలిపారు. ప్రతిభా పరీక్షకు హాజరైన విద్యార్థులంతా విజేతలేనని చెప్పారు. సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయ ఫోరం జిల్లా అధ్యక్షుడు పూర్ణచందర్ రావు, గౌరవ అధ్యక్షుడు మామిండ్ల లక్ష్మారెడ్డి మాట్లాడుతూ జిల్లాస్థాయి ప్రతిభా పరీక్షను విజయవంతం చేసిన జిల్లా సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు విద్యార్థిని విద్యార్థులకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్ష తెలంగాణ సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయుల ఫోరం, గాంధీ గ్లోబల్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈ నెల 25 వ తేదీన జరుగుతాయని తెలిపారు. జిల్లా విజేతలు ఈ పరీక్షకు హాజరు కావాలని కోరారు. ఈ కార్యక్రమంలో నుండి గజిటేడ్ హెడ్మాస్టర్ గా పదోన్నతి పొందిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు, ఉద్యోగ విరమణ చేసిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు సన్మానం చేశారు. విధి నిర్వహణలో మరణించిన సాంఘిక శాస్త్ర ఉపాధ్యాయులకు శ్రద్ధాంజలి ఘటించారు. ఈ పోటీలలో జిల్లా పరిషత్ విభాగం, కేజీబీవి , టి ఎస్ ఎం ఎస్ విభాగాలలో ఆంగ్ల మాధ్యమం, తెలుగు మాధ్యమం విద్యార్థులు పాల్గొన్నారు. ఈ పరీక్షలో విజేతల వివరాలు ఈ విధంగా ఉన్నాయిజిల్లా పరిషత్ పాఠశాలల విభాగం (ఆంగ్ల మాధ్యమం)లో ...ఈ. ప్రదీప్ కుమార్(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,కోహెడ) మొదటి బహుమతిని,టి.భువనేశ్వర్ రెడ్డి (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,ముస్త్యాల), ఎం.డి.అయాన్ (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరానగర్)లు రెండవ బహుమతిని, టి. శశి కుమార్



(జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, ఇందిరానగర్) మూడవ బహుమతిని అందుకున్నారు.జిల్లా పరిషత్ పాఠశాలల విభాగం (తెలుగు మాధ్యమం)లో.... ఏ.దీక్షిత (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, చీకోడు) మొదటి బహుమతి, కె.మౌనిక (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, వెల్కటూర్) రెండవ బహుమతి, బి కల్పన (జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల,వడ్డేపల్లి) మూడో బహుమతిని అందుకున్నారు. కేజీబీవీ, మోడల్ స్కూల్, సోషల్ వెల్ఫేర్ విభాగం ఆంగ్ల మాధ్యమంలో ఆర్.శ్రీనివాస్ రెడ్డి (మహాత్మ జ్యోతి బాపూలే వెనుక బడిన తరగతుల గురుకుల పాఠశాల, నారాయణ రావు పేట) మొదటి బహుమతి, జి.లోకేష్ (టీజీ మోడల్ స్కూల్, ముస్త్యాల) రెండవ బహుమతి కె.భార్గవ్ (టీజీ మోడల్ స్కూల్, ఇర్కోడ్) బి.భార్గవి (టీ ఎస్ డబ్ల్యు ఆర్ జి ఎస్ ములుగు) మూడవ బహుమతిని అందుకుని రాష్ట్రస్థాయి ప్రతిభా పరీక్షలకు ఎంపికయ్యారు.ఈ కార్యక్రమంలో వివిధ ఉపాధ్యాయ సంఘాల నాయకులు రఘువర్ధన్ రెడ్డి , పట్నం భూపాల్, శంకర్ నాయక్ , రాజిరెడ్డి , సమ్మయ్య, కొమ్మూరి పద్మ, పబ్బతి శ్రీనాకర్ రెడ్డి, గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు జానకి రెడ్డి, ఫోరం జిల్లా బాధ్యులు ,శ్రీనివాస్ రెడ్డి , వెంకటేశ్వర్లు, శ్రీదేవి, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకుని యువకుడి ఆత్మహత్య..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 04 నగరంలోని మూడవ టౌన్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఓ యువకుడు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. శనివారం హమాల్ వాడి లో నరేష్(34) అనే యువకుడు మధ్యాహ్నం తన ఇంట్లో ఎవరు లేని సమయంలో ఫ్యాన్ కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. శుక్రవారం రాత్రి భార్యభర్తల మధ్య గొడవ జరిగిందని దీంతో మనస్థాపానికి గురైన నరేష్ ఉరి వేసుకుని ఆత్మహ త్యకు పాల్పడ్డట్లు స్థానికులు తెలిపారు. కాలనీవాసులు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు సంఘటన స్థలానికి చేరుకుని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. భార్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## సి ఐ కి నూతన సంవత్సర శుభాకాంక్షల వెల్లువ



యాచారం జనవరి 04 (తెలంగాణ పత్రిక):-యాచారం మండలం సి.ఐ నర్సింహా రావుని కాంగ్రెస్ పార్టీ రంగారెడ్డి జిల్లా అధికారప్రతినిధి వరికుప్పల సుధాకర్ మర్యాదపూర్భకంగా కలసి శాలువాతో సన్మానించి నూతన సంవత్సర శుభాకాంక్షలు,అడ్వాన్స్ గా సంక్రాతి పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు.అదేవిధంగా యువతను డ్రగ్స్,గంజాయి బారిన పడకుండా కాపాడాలని,డ్రగ్స్ ను అరికట్టేందుకు చట్టపరమైన తగు చర్యలు తీసుకోవాలని కోరడమైనది.అదేవిధంగా యువతలో మార్పుకు తగిన అవగాహనా సదస్సులు కూడా నిర్వహిస్తే బాగుంటుందని తెలియచేసారు.యువత,పెద్దలు సైతం మద్యం మత్తులో వాహనాలు నడుపకుండా చర్యలు చేపట్టి డ్రంక్,డ్రైవ్ మరణాలను అరికట్టాలని,రాత్రిపూట దొంగతనాలను కూడా అరికట్టాలని కోరడం జరిగింది.

## బాధిత కుటుంబానికి అర్థిక సహాయం అందజేత



తంగళ్ళపల్లి తెలంగాణ పత్రిక జనవరి 04 తంగళ్ళపల్లి మండలం మండేపల్లి గ్రామానికి చెందిన షమీం గత నెల రోజుల క్రితం ఆత్మహత్య చేసుకున్నాడు.షమీం కుటుంబానికి మాజీ ఎంపీటీసీ బుస లింగం, కృష్ణారెడ్డి గ్రామస్తుల అందరి సహాయంతో విరాళాలు సేకరించి రూ. 47,600 రూపాయలను చనిపోయిన షమీం కూతురు పేరు మీద పిక్స్ డిపాజిట్ చేసి వారి కుటుంబ సభ్యులకు ఫిక్స్ డిపాజిట్ బాండును అందజేశారు. ఈ సందర్భంగా బాధిత కుటుంబ సభ్యులు వారికి ఆర్థిక సహాయం చేసిన ప్రతి ఒక్కరికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## పిసిసి అధ్యక్షులు మహేష్ గౌడ్ కు నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపిన రాహత్ పర్వీన్, నేతలు



హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 4 (తెలంగాణ పత్రిక)తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ రథసారథి ఎమ్మెల్సీ బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ ను హైదరాబాద్ లో శనివారం మాజీ గ్రేటర్ సిటి కాంగ్రెస్ ప్రెసిడెంట్ కేదారి శ్రీనివాస్, రాహత్ పర్వీన్ రాష్ట్ర మైనారిటీ ప్రధాన కార్యదర్శి 11 డివిజన్ కాంటెస్ట్ కాంగ్రెస్ కార్పొరేటర్ అభ్యర్థి, కాంటెస్టెడ్ కార్పొరేటర్ అభ్యర్థులు కందికొండ చిన్ని రాజు, సందెల విజయ్, కత్తుల కవిత, గుజ్జుల శ్రీనివాస్, మొహమ్మద్ జమీరుద్దీన్ డిస్టిక్ మైనారిటీ వైస్ చైర్మన్, హనుమకొండ, వరంగల్, రాజేష్ మర్యాద పూర్వకంగా కలిసి నూతన సంవత్సరం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పార్టీ శ్రేణులు, నాయకులు పాల్గొన్నారు.

## ఏకగ్రీవంగా తెలంగాణ
# వసతి గృహ అధికారుల ఫోరం ఎన్నికలు




ఏటూరునాగారం జనవరి04 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా అధ్యక్షులు పోలురాజు అధ్యక్షతన తెలంగాణ హాస్టల్ వెల్ఫేర్ అధికారుల ఫోరం ఎన్నికలు టీఎన్జీవోస్ భవన్ ములుగులో నిర్వహించడం జరిగింది. ఎన్నికల అధికారిగా మేడి చైతన్య జిల్లా కార్యదర్శి వ్యవహరించారు. ఫోరం అధ్యక్షురాలిగా లి సరిత, కార్యదర్శిగా జి. ప్రశాంత్ నులి ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది. వి .రంగారావు అసోసియేట్ ప్రెసిడెంట్, డి చక్రవర్తి కోశాధికారి, వైస్ ప్రెసిడెంట్ గా జె .శ్రీనివాస్, పి శ్రీలత, పి మానస, సహ కార్యదర్శులుగా టీ రవి, బి కుమారస్వామి, ఏ రేణుక, ఇ .ఓదెమ్మ ఆర్గనైజింగ్ సెక్రటరీ, ఎన్ .నాగరాజు పబ్లిసిటీ సెక్రటరీ, ఎం లక్ష్మి కల్చరల్ సెక్రెటరీ, ఇ.ప్రతాప్ ఆఫీస్ సెక్రటరీ మరియు ఈసీ మెంబర్లుగా ఎల్ రామదాస్ ఎస్ సదాలు, ఆర్ మనోజ్ కుమార్, ఎం. రామన్నలను ఎన్నుకోవడం జరిగింది.జిల్లా అధ్యక్షులు పోలురాజు ఎన్నుకోబడిన సభ్యులందరికీ శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఫోరం సభ్యులతో కలిసి ప్రస్తుతం వసతి గృహ అధికారులు ఎదుర్కొంటున్న సమస్యలపైన ఎం. సంపత్ రావు అడిషనల్ కలెక్టర్ లోకల్ బాడీస్ కి వినతి పత్రం అందజేయడం జరిగింది. వారు సానుకూలంగా స్పందించి సమస్య పరిష్కారానికి తోడ్పడుతానని హామీ ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలో టిఎన్జీవోస్ యూనియన్ ములుగు జిల్లా వైస్ ప్రెసిడెంట్ కుమారస్వామి ఆర్గనైజింగ్ సెక్రటరీ పి . శ్రీవాణి పాల్గొన్నారు

## నూతన అంబులెన్స్ సేవలను
# ప్రారంభించిన ఎమ్మెల్యే డా.మురళీ నాయక్

### అత్యవసర వాహనాల జిల్లా కో ఆర్డినేటర్ బత్తిని మహేష్



నర్సంపేట జనవరి 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి) గూడూరు మండలానికి ... అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన నూతన 108,102 అంబులెన్స్ సేవలను జెండా ఊపి ప్రారంభించిన మహబూబాబాద్ నియోజకవర్గ ఎమ్మెల్యే డా.భూక్యా మురళీ నాయక్ అనంతరం ఎమ్మెల్యే ని వైద్య అధికారులు శాలువాతో సత్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా.మురళీ నాయక్ మాట్లాడుతూ పేద ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టిసరించారు, మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుంది అని ఎమ్మెల్యే డా. మురళీ నాయక్ అన్నారుఈ విధంగా వైద్య శాఖ మంత్రివర్యులు దామోదర్ రాజనర్సింహా కి ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు చేర్చేందుకు 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగింది అన్నారు.గర్భిణులు, బాలింతలు వైద్య సేవల కోసం ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా 102 (అమ్మ వాహనం) అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పేద ప్రజల ఆరోగ్య రక్షణకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు చేపడుతుంది అని,ఆపద సమయంలో ఈ అంబులెన్స్ దోహదపడుతుందని తెలిపారు.అలాగే ఆపద సమయం లో అత్యవసర వాహనాల ను మండల ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని అత్యవసర వాహనాల జిల్లా కో ఆర్డినేటర్ బత్తిని మహేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మండల నాయకులు, అధికారులు, కార్యకర్తల తో పాటు పైలట్ లు కత్తి అనిల్, ప్రశాంత్, శ్రీకాంత్ ఈ ఎం టి లు బుచ్చి రెడ్డి, శ్రీనివాస్ తది తరులు పాల్గొన్నారు.

## దళిత ఉపాధ్యాయులు రాములు పై దాడి చేసిన
# దుండగులను వెంటనే అరెస్టు చేయాలి
### - ఉపాధ్యాయ, దళిత ప్రజా సంఘాల డిమాండ్



దుబ్బాక ప్రతినిధి,జనవరి04(తెలంగాణ పత్రిక):దళిత ప్రధానోపాధ్యాయులు రాములుపై దాడి చేసిన దుండ గులను వెంటనే అరెస్టు చేయాలని ఉపాధ్యాయ, దళిత ప్రజా సంఘాలు డిమాండ్ చేశాయి. శనివారం లకిడకపూల్ లోని శాంతిచక్ర ఆడిటోరియంలో బహుజన టీచర్స్ అసోసియేషన్ (బిటిఎ)రాష్ట్ర శాఖఆధ్వర్యంలో జరిగిన రౌండ్ టేబుల్ సమావేశంలో హెచ్ఎం రాములుపై దాడి చేసిన దుండగుల ను వెంటనే అరెస్టు చేయాలని బహుజన టీచర్స్ అసోసియే షన్ రాష్ట్ర కార్యదర్శి చైతన్య డిమాండ్ చేశారు.రౌండ్ టేబు ల్ సమావేశంలో పాల్గొన్న ఉపాధ్యాయ సంఘాలు అన్ని ముక్తకంఠంగా ఈ దాడినియావత్ తెలంగాణ ఉపాధ్యాయ సమాజంపై జరిగిన దాడిగా అభి వర్ణిం చారు.భవిష్యత్తులో ఉపాధ్యా యులపై దాడులు జరగకుండా ఉండాలంటే వెంటనే ప్రభుత్వం స్పందించి దుండగులను శిక్షించాలని లేనిపక్షంలో ఇలాంటి సంఘటనలు పునరావృతం అవుతాయని హెచ్చరించారు.రాష్ట్రవ్యా ప్తంగా ఉపాధ్యాయులంతా ఆందోళనలకు దిగుతారని తెలియజేశారు. వెంటనే స్పందించి ఉపాధ్యాయులకు విద్యార్థులకు తగిన నిబంధ నలు ఈ అయ్యప్ప మాలల విషయంలో కొన్ని నియమ నిబంధనలు తీసుకురా వాల్సిన అవసరం ఉందని తెలియజే శారు.దళిత బహుజన ఫ్రంట్ (డిబిఎఫ్) జాతీయ కార్యదర్శి పి.శంకర్ మాట్లాడుతూ దళితుడైన ప్రధానో పాధ్యా యులు రాములు పై పథకం ప్రకారం విహెచ్పి, భజరంగదళ్ దుండగుల దాడి చేయడం పిరికిపంద చర్య అన్నారు. మతోన్మాదుల దాడులను ఐక్యంగా ప్రతిఘటించాలన్నారు.ఈ కార్యక్ర మంలో ఎస్సీ, ఎస్టీ ఉపాధ్యాయ సంఘం అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు పెంట అంజయ్య, దానయ్య, బిటిఎ ప్రధాన కార్యదర్శి మార్వాడి గంగ రాజు, గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం నాయకులు వెంకట్రాంరెడ్డి, మురళికృష్ణ, మొహిద్దీన్, టిఎస్ టి యు అబ్దుల్లా, ఎస్.ఎల్ టిఎ నాయకులు గౌరీశంకర్, రాజకు మార్, యుటిఎ నాయకులు ఎండి షాఖిల్, దళిత బహుజన ఫ్రంట్ రాష్ట్ర కార్యదర్శి పులి కల్పన, పిఆర్టియు నాయకులు మహేందర్ రెడ్డి, కృష్ణారెడ్డి, యుటిఎఫ్ నాయకులు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# ఎఐసిటియు జిల్లా కార్యదర్శిగా మర్రిపెల్లి మొగిలి



కేసముద్రం ప్రతినిధి, జనవరి 4( తెలంగాణ పత్రిక)ఎంసిపిఐ అనుబంధ అఖిలభారత కార్మిక సంఘాల కేంద్రం (ఏఐసి టి యు) మహబూబాబాద్ జిల్లా కార్యదర్శిగా కేసముద్రం విలేజ్‌కి చెందిన మర్రిపెల్లి మొగిలిని ఎన్నుకున్నారు. కేసముద్రం మండలం అమినాపురంలో నిర్వహించిన సంఘ ఎన్నికల్లో ఆయన ఏకగ్రీవంగా ఎన్నికైనట్లు ఎఐసిటియు రాష్ట్ర కార్యదర్శి ఎన్.చంద్రశేఖర్ శనివారం ప్రకటించారు. ఈ కమిటీ జిల్లా అధ్యక్షురాలిగా అమినాపురానికి చెందిన ఇరుప ప్రియాంక, ఉపాధ్యక్షులుగా జాటోత్ బిచ్యానాయక్, శివనాగుల శ్రీను, సహాయ కార్యదర్శులుగా ఆరిద్రపు యాదమ్మ, బానోతు సుకిని, కార్యవర్గ సభ్యులుగా అజ్మీరా చందు, మాలోతు ఈరు, వాంకుడోత్ మొగిలి, గుగులోత్ కేశ్యా, గుగులోతు కిషన్, అరకాల స్వామి, వాంకుడోత్ శ్రీను, బోడ శంకర్, గుండు లక్ష్మణ్ లను ఎన్నుకున్నట్లు రాష్ట్ర కార్యదర్శి ప్రకటించారు. ఈ సందర్భంగా నూతన జిల్లా కార్యదర్శి మరిపెల్లి మొగిలి మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా పెట్రోల్ బంకుల్లో పనిచేస్తున్న కార్మికులకు కనీస వేతనాలు ఇవ్వకుండా యాజమాన్యాలు శ్రమ దోపిడీకి గురి చేస్తున్నాయని ఆరోపించారు. గ్రామపంచాయతీల్లో పనిచేస్తున్న కార్మికులకు గత ఎనిమిది నెలలుగా వేతనాలు పెండింగ్ లో ఉన్నాయని వాటిని వెంటనే చెల్లించాలని డిమాండ్ చేశారు. మధ్యాహ్న భోజనం కార్మికులకు ఇచ్చే చార్జీలను ప్రస్తుత ధరలకు అనుగుణంగా పెంచాలని కోరారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు ఆశా వర్కర్లను పర్మినెంట్ చేయాలని కోరారు. గ్రానైట్ క్వారీల్లో కార్మికుల సంక్షేమం కోసం అనుసరించాల్సిన నిబంధనలు పాటించడం లేదని అన్నారు. జాతీయ ఉపాధి హామీ పథకంలో ఫీల్డ్ అసిస్టెంట్ లకు పెండింగ్ లో ఉన్న వేతనాలను వెంటనే చెల్లించాలని, వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తిస్తూ పర్మినెంట్ చేయాలని కోరారు. ఐకెపి వివోఎలకు తక్కువ వేతనాన్ని ఇస్తున్నారని వారికి వేతనాన్ని పెంచాలని కోరారు. మార్కెట్లలో పనిచేస్తున్న సెక్యూరిటీ గార్డులు చాలా సంవత్సరాల నుంచి పనిచేస్తున్నారని, వారిని వెంటనే పర్మినెంట్ చేసి, కనీస వేతనాన్ని అమలు చేయాలని డిమాండ్ చేశారు.

## ఆర్ అండ్ బి అధికారులతో
# సమీక్షా నిర్వహించిన అర్బన్ ఎమ్మెల్యే ధన్ పాల్..



నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి04 నిజామాబాద్ సుభాష్ నగర్ అర్బన్ ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఆర్ అండ్ బి అధికారులతో అర్బన్ శాసనసభ్యులు ధన్ పాల్ సూర్యనారాయణ సమీక్షా నిర్వహించడం జరిగింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే నగరంలో పెండింగ్ లో ఉన్న పలు అభివృద్ధి పనులపైన అధికారులతో చర్చించి తగు సూచనలు తెలుపడం జరిగింది. నాగారం మరియు కలెక్టరేట్ బైపాస్ లో నిర్మించిన 648 డబుల్ బెడ్ రూమ్ ల మరమ్మతులకు ఇటీవల ప్రభుత్వం నుండి విడుదల అయినా 1.25 కోట్లతో డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను బ్లాక్ వైస్ విభజించి వీలైనంత త్వరగా మరమ్మతులు ప్రారంభించి పనులు పూర్తి చేయాలనీ సూచించారు. నగరంలో వర్ని రోడ్ నుండి నాగారం వరకు,బస్వాగార్డెన్ రోడ్,రాజీవ్ గాంధీ సర్కిల్ నుండి దత్తాత్రేయ గుడి వరకు మంజురైనా నాలుగు రోడ్ల నిర్మాణం, దత్తాత్రేయ గుడి బ్రిడ్జి పనులు వేగవంతం చేయాలనీ పనులు నాణ్యతతో చేపట్టాలని అధికారులు, కాంట్రాక్టర్లు చిత్తశుద్ధితో పని చేయాలనీ సూచించారు.
నగరంలో రోడ్ మరమ్మతులు జరగడం లేదని గుంతలు పడ్డ రోడ్లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని అధికారులపై ఆగ్రహం వ్యక్తం చేసారు, నగరంలో గుంతలు పుడ్చాలని అదేశించారు.

# ఈ నెల 6న ఆదిలాబాద్ లో కాంగ్రెస్ పార్టీ సమావేశం




నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 4:– రైతుల సంక్షేమమే ధ్యేయంగా రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పరిపాలన కొనసాగిస్తున్నారని నిర్మల్ జిల్లా డీసీసీ అధ్యక్షులు శ్రీహరి రావు అన్నారు. నిర్మల్ జిల్లా కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో శనివారం మీడియా సమావేశం నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల్లో ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందని తెలిపారు. ఈనెల ఆరవ తేదీన ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో పద్మనాయక ఫంక్షన్ హాల్లో పార్లమెంటరీ సమావేశం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. దీనికి ముఖ్య అతిథిగా ఏఐసిసి ప్రధాన కార్యదర్శి రాష్ట్ర ఇన్చార్జ్ దీపాదాస్ మున్షి, పిసిసి అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, ఉమ్మడి జిల్లా ఇన్చార్జి మంత్రి సీతక్క, ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు హాజరవుతున్నారని పేర్కొన్నారు. ఇటీవల జరిగిన పార్లమెంట్ ఎన్నికలపై విశ్లేషణ, రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలపై చర్చ ఉంటుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్, సారంగాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్లు సోమ భీమ్ రెడ్డి, అబ్దుల్ హదీ, పట్టణ అధ్యక్షులు నందెడపు చిన్ను, మండల పార్టీ అధ్యక్షులు కుంట వేణుగోపాల్, వోడ్నాల రాజేశ్వర్, భుజంగ శ్రీనివాస్ రెడ్డి నాయకులు సబా కలీం, మజర్, గాజుల రవి కుమార్, ఈటల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం
# సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం




తుంగతుర్తి నియోజకవర్గ : ప్రతినిధి షేక్ జానీ. తెలంగాణ పత్రిక జనవరి 4.సూర్యాపేట పట్టణం సాయి బాలాజీ ఫంక్షన్ హాల్ లో సూర్యాపేట జిల్లా కార్యవర్గ సమావేశం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పులుసు వెంకన్న ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది సభధ్యక్షులు యాదాద్రి బోనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ గౌడ్ మరియు గిలకత్తుల రమేష్ గౌడ్ అధ్యక్షణా నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధులుగా రాష్ట్ర అధ్యక్షులు కోడూరి పరుశరాములు గౌడ్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్ సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర చైర్మన్ గిలకత్తుల రమేష్ గౌడ్ ఆధ్వర్యంలో నియామక పత్రం అందచేయడం జరిగింది వినయ్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పరుశరాములు గౌడ్ గారికి వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్ కి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ రాష్ట్ర మాజీ అధ్యక్షులు కనగాని సత్యనారాయణ గౌడ్ రాష్ట్ర ఉపాధ్యక్షులు.కజ్జురి తిరుపతి గౌడ్. నల్లగొండ జిల్లా గౌరవ అధ్యక్షులు నారగోని అంజయ్య గౌడ్. నల్లగొండ జిల్లా అధ్యక్షులు జనగాం రవీందర్ గౌడ్. కొత్తగా ఎన్నికైన కమిటీలు సర్వాయి పాపన్న గీత కార్మిక సంఘం సాంస్కృతిక విభాగం రాష్ట్ర చైర్మన్ గిలకత్తుల రమేష్ గౌడ్ గారి ఆధ్వర్యంలో నియామక పత్రం అందచేయడం జరిగింది వినయ్ గౌడ్ మాట్లాడుతూ నా ఎన్నికకు సహకరించిన రాష్ట్ర అధ్యక్షులు పరుశరాములు గౌడ్ గారికి వర్కింగ్ ప్రెసిడెంట్ సంపూర్ణ మల్లేష్ గౌడ్ కి మరియు యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు పరిటాల రవి కుమార్ రాష్ట్ర సాంస్కృతిక విభాగం గిలకత్తుల రమేష్ గౌడ్ సూర్యాపేట జిల్లా యూత్ అధ్యక్షులు పులుసు నరహరి గౌడ్. జిల్లా మహిళా అధ్యక్షురాలు గిలకత్తుల నాగమణి. ప్రధాన కార్యదర్శి. గూడ నాగరాజు గౌడ్ తుంగతుర్తి నియోజకవర్గ అధ్యక్షులు వడ్లకొండ వెంకన్న, అనంతుల నవ్య జిల్లా మహిళా విభాగం ప్రధాన కార్యదర్శి, జిల్లా ప్రధాన కార్యదర్శి కోడూరి పరుశురాం గౌడ్, జిల్లా కోశాధికారి,గిలకత్తుల రమేష్ గౌడు రాష్ట్ర సంస్కృతిక విభాగం అధ్యక్షులు, బూర నాగరాజ్ గౌడ్, రాష్ట్ర కమిటీ అధ్యక్షులు, సత్యనారాయణ గౌడ్ పాపన్న వారసులు, కర్భూజా తిరుపతి గౌడ్, ఆంజనేయులు గౌడ్ , రవీందర్ గౌడ్, కోటయ్య గౌడ్ , నరసింహ గౌడ్ , శంకర్ గౌడ్, సంధ్య, మంగమ్మ, కరీంనగర్ జిల్లా పులుసు నరహరి గౌడ్, నాతి మహేష్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

## తెలంగాణలో టిడిపి పార్టీకి
# పూర్వ వైభవం తీసుకొస్తాం
### మండల అధ్యక్షులు చేపూరి ప్రభాకర్



గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 4 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల కేంద్రంలో శనివారం రోజున టిడిపి కరీంనగర్ జిల్లా పార్లమెంట్ అధ్యక్షులు పంచ శ్రీనివాస్ రెడ్డి నియోజకవర్గ ఇన్చార్జి ఆవునూరి దయాకర్ రావు మండల అధ్యక్షులు చేపూరి ప్రభాకర్ ఆధ్వర్యంలో గతంలో టిడిపిలో పనిచేసిన మండల కేంద్రానికి చెందిన నాయకులు గంభీరావుపేట మాజీ సర్పంచ్ రాగిశెట్టి నారాయణ ఇబాదుల్లా ఖాన్ శ్రీగదా గణేష్ జెల్ల బూదయ్య రాజు రవి తోపాటు ఇతరులు నేడు తిరిగి తెలుగుదేశం కండువా కప్పుకున్నారు అనంతరం ప్రభాకర్ మాట్లాడుతూ గతంలో మాతో పనిచేసిన మా పార్టీ నాయకులు తిరిగి మళ్లీ మా మా దగ్గరికి ఉందన్నారు పార్టీ పూర్వ వైభవం తీసుకురావడం కోసమే వారు తిరిగి తెలుగుదేశం చేరారు అన్నారు తెలుగుదేశం పార్టీ సామాన్యునికి కూడు గూడు గుడ్డ అనే నినాదంతో మొదలుపెట్టి తెలుగువారి గొప్పతనాన్ని ప్రపంచానికి చాటి చెప్పిన ఘనత తెలుగు దేశానికి దక్కుతుందని అన్నారు ఇప్పుడు ప్రభుత్వాలు అమలు చేస్తున్న పథకాలు రేషన్ బియ్యం పెన్షన్ లాంటి ఎన్నో పథకాలను గతంలో తెలుగుదేశం పార్టీ మొదలుపెట్టినవి అని వారు గుర్తు చేశారు గతంలో తెలుగుదేశం పార్టీ కార్యకర్తలకు ఇన్సూరెన్స్ రెండు లక్షల ఉన్న వాటిని ఇప్పుడు ఐదు లక్షల చేయడం జరిగిందని తెలియజేశారు కార్యకర్తలను కడుపులో పెట్టి చూసుకోవడం తెలుగుదేశం పార్టీ కే సాధ్యం అన్నారు తెలుగుదేశం పార్టీ పూర్వ వైభవం కోసం ప్రతి ఒక్కరు కలిసి రావాలని పిలుపునిచ్చారు

# డీఈవో జగన్మోహన్ రెడ్డి చే (టిఆర్టిఎఫ్) తెలంగాణ రాష్ట్ర టీచర్స్ ఫెడరేషన్ కాలమానిని ఆవిష్కరణ

సిరిసిల్ల జనవరి 04 (తెలంగాణ పత్రిక): రాజన్న సిరిసిల్ల జిల్లా కేంద్రంలో జిల్లా విద్యాధికారి జగన్మోహన్ రెడ్డి కి టి ఆర్ టి ఎఫ్ రాజ న్న సిరిసిల్ల జిల్లా శాఖ. టిఆర్ టి ఎఫ్–2025 కాలమానిని(క్యాలెం డర్) ఆవిష్కరించడం జరిగింది.గౌరవ జిల్ల విద్యాధికారిగారు మాట్లాడు తూ. టి ఆర్ టి ఎఫ్ ఉపాధ్యాయ సంఘం స్వాతంత్ర్యానికి పూర్వం ఆవిర్భవించి, నాటి నుండి నేటి వరకు ఉపాధ్యాయుల హక్కుల కొరకు, విద్యారంగ సమస్యలను పరిష్కరించడం కోసం ఏర్పడిన మొదటి సంఘం అని అన్నారు. ఈ విద్యా సంవత్సరంలో ఉపాధ్యాయులందరు విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తును దృష్టిలో ఉంచుకొని సిలబస్ ను త్వరగా పూర్తి చేసి రాబోయే పదవ తరగతి పబ్లిక్ పరీక్షలలో విద్యార్థులు మంచి ఉత్తీర్ణత సాధించేల కృషిచేసి జిల్లాను మొదటి స్థానములో నిలబెట్టాలన్నా రు.జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్ మాట్లాడుతూ. వేసవి ఎలక్షన్స్ కు సంబంధించి విధులునిర్వహించిన ఉపాధ్యాయులకు సంపాదిత సెలవులను ఆయా ప్రధానోపాధ్యాయులు, మండల విద్యాధికారులు ఉత్తర్వులు జారీ చేయాలని కోరారు. సమగ్ర కుటుంబ సర్వే కి సంబంధించి సీసీఎల్స్ ఉత్తర్వులు, అటెండెన్స్ సర్టిఫికెట్ ద్వారా ఆయా పాఠశాలల ప్రధానోపాధ్యాయు లు, మండల విద్యాధికారులు మంజూరు చేయాలని కోరారు. ఉపాధ్యాయ మిత్రులు ఆయా పాఠశాల ప్రధానోపాధ్యాయులకు, మండల విద్యాధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు బుర్ర కృష్ణ ప్రసాద్ గౌడ్, జిల్లా ప్రధాన కార్యదర్శి బోయన్నగారి నారాయణ, రాష్ట్ర కార్యదర్శి ఆసాని అనిల్ రెడ్డి, వేములవాడ మండల అధ్యక్షులు కోల వినయ్, సిరిసిల్ల మండల అధ్యక్షుడు పోతుగంటి రమేష్, ముస్తాబాద్ మండల అధ్యక్షుడు మహేశుని లక్ష్మీనారాయణ, తంగళ్ళపల్లి మండల అధ్యక్షులు బూట్ల శ్రీనివాస్, రాష్ట్ర కౌన్సిలర్ లు గుగులోతు రమేష్ నాయక్, మామి డాల రమేష్, టిఆర్టిఎఫ్ నాయకులు గోలి రాధకిషన్, ఇప్పకాయల ప్రకాష్, తదితరులు పాల్గొన్నారు.



# ఊరూరా ధాన్యం కేంద్రాలే..!



## ధాన్యం కొనుగోలు కేంద్రాలను నిర్మించడంలో నారాయణపురం సొసైటీ విఫలం..




- ఊరూరు ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసుకున్న రైతన్న
- అధికారకంగా బచ్చువారుగూడెం నిర్మిస్తే వ్యతిరేకించిన గుమ్మడవెల్లి వాసులు
- దళారి వ్యవస్థను ప్రోత్సహించేందుకు ప్రయత్నిస్తున్న సిఈఓ
- అసలైన రైతన్నకు విక్రయాలలో ఎదురవుతున్న చిక్కులు
- నెలల తరబడిన మెర్చర్ వచ్చిన కొపన్ ఇవ్వని అగ్రికల్చర్ అధికారి
- నెలల తరబడి పంట పొలాల్లోనే ధాన్యం వద్ద రైతన్న కష్టాలు
- రైతుల పై విరుచుకుపడుతున్న నారాయణపురం సొసైటీ సిఈఓ
- ఇది ఎక్కడ సొసైటీరా బాబు అంటూ వ్యతిరేకిస్తున్న గ్రామస్తులు

**అశ్వారావుపేట,జనవరి 4(తెలంగాణ పత్రిక):** తెలంగాణ రాష్ట్రం ధాన్యం రైతులు పండించిన పంటను విక్రయాల కోసం డ్వాక్రా సంఘాలు మరియు ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం (సొసైటీ)ల నుండి ధాన్యాన్ని విక్రయాలు జరిపే విధంగా రైతులకు అన్ని వసతులను కల్పించేందుకు సంబంధిత శాఖలకు ఆదేశాలు ఇవ్వడం రైతులు పండించిన పంట చివరి గింజ వరకు ప్రభుత్వమే కొనుగోలు చేస్తుందని ప్రజాప్రతినిధులు సైతం హామీలు ఇవ్వడం అందరికీ తెలిసిన విషయమే. ఇటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులకు అనువైన ప్రదేశాలను ఏర్పాట్లు చేయడంలో కీలకపాత్ర సొసైటీ సభ్యులు మరియు డ్వాక్రా సంఘాలు మహిళలకే ఆదేశాలను అమలు చేశారు. ఇటువంటి ధాన్యం కొనుగోలు కేంద్రాలను వాహనాల రాకపోకలకు అణువుగా ఉండేందుకు వాతావరణంలో మార్పు వచ్చి భారీ వర్షాలు కురిసిన వ్పుడునీరు నిలవ లేకుండా ఉండేందుకు అనువైన ప్రదేశాన్ని ధాన్యం విక్రయాలు జరిపేందుకు సుమారు 5 ఎకరాల భూమిని మరియు రైతులకు ధాన్యాన్ని తూర్పార పట్టేందుకు మిషన్లు బరకాలు ధాన్యాన్ని నెట్టేందుకు ఆయుధాలను అలాగే మంచినీరు విద్యుత్ మహిళా రైతులకు కాలకృత్యాలు తీర్చుకునేందుకు బాత్రూమ్స్ గుడారాలను వంటి సదుపాయాలు ఏర్పాటు చేయాలని అధికారికంగా ఆదేశాలను జారీ చేసింది. ఇటువంటి ఆదేశాలను సొసైటీ సభ్యులు బేకాతలు చేస్తూ కనీసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాట్లు చేయడంలో పూర్తిగా నారాయణపురం సొసైటీ సిఈఓ విఫలమవుతున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వరావుపేట మండలంలోని నారాయణపురం సొసైటీ పరిధిలోని బచ్చు వారు గూడెం,ఆసుపాక,నారాయణపురం.వంటి గ్రామాలలో అధికారికంగా ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయడం జరిగింది. ఇటువంటి కేంద్రాలను ఏర్పాటు చేసే సమయంలో రైతుల యొక్క సూచనలు సలహాలు సైతం సేకరించిన పెమ్మటే కేంద్రాలను ఏర్పాటు చేయటం జరగాలి. కానీ సొసైటీ ప్రెసిడెంట్ అత్యుత్సాహం చూపించి సొంత నిర్ణయంతో కేవలం మూడు కేంద్రాలు నిర్మించడంతో గుమ్మడవల్లి వాసులు మాత్రం ధాన్యం కొనుగోలు కేంద్రానికి ధాన్యాన్ని విక్రయించినందుకు నిరాకరించడం అటువంటిసమస్యను స్థానిక ఎమ్మెల్యేకి వివరించడం ఎమ్మెల్యే తక్షణమే రైతులకు అనుకూలంగా ఉండే ప్రదేశాన్ని ఎంచుకోమని చెప్పడం జిల్లా కలెక్టర్‌కి సమస్యపై వివరించడం తదుపరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసేందుకు గ్రీన్ సిగ్నల్ రావటం వంటి కార్యక్రమాలు చక చక జరిగినప్పటికీ ఎక్కడ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలో తెలియక సొసైటీ సభ్యులు చేతులెత్తేయడం జరిగింది. దీనితో గుమ్మడవెల్లి,కొయరంగాపురం,ఒడ్డు రంగాపురం, ప్రాంతాలలో ఉన్న రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాలు సమీపాన లేకపోవడంతో ఎక్కడ బడితే అక్కడ ధాన్యాన్ని ఆరబోసుకొని విక్రయాలు కోసం ఎదురుచూపులు చూస్తున్నారు. గుమ్మడవెల్లి మరియు కోయిరంగాపురం వంటి గిరిజన గ్రామాలలో పంట పొలాల్లోని ధాన్యం కొనుగోలు కేంద్రాలుగా ఏర్పాట్లు చేసుకొని రైతులు నెలల తరబడి ఎదురుచూస్తున్న సంఘటన లేకపోలేదు. కొన్నిచోట్ల ధాన్యాన్ని తూర్పార పట్టే మిషన్లు లేక ట్రాక్టర్ల సహాయంతో గాలిని వీచే పంకాలను తెప్పించుకొని ధాన్యాన్ని మ్యాచింగ్ కోసం ప్రయత్నం కొనసాగిస్తున్నారు. ఇటువంటి సందర్భంలో ట్రాక్టర్ తో గాలిపంకం ఓఎకరానికి తూర్పార పట్టే ధర కేవలం 1200 రూపాయలు అవుతుందని అలాగే బరకానికి ఒక్క రోజుకి 25 రూపాయలు చొప్పున 20 నుండి 30 బరకాల వరకు తీసుకురావడం జరుగుతుందని వాటికి అద్దె కట్టాల్సి వస్తుందని వ్యవసాయ పనుల కంటే ఇటువంటి పనుల వల్లేఅధిక డబ్బులను కోల్పోయే అవకాశం ఉంటుందని రైతులు సైతం అధికారులు తీరును తప్పు పడుతున్నారు.




నిజానికి ప్రభుత్వం నిబంధన ప్రకారం దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు పంట సామాజిక బట్టి కేంద్రాలను ఏర్పాటు చేసి సొసైటీలకు సంబం ధించినసిబ్బందిని మరియు రాత్రుల సమయంలో ధాన్యం చోరీ జరగ కుండా ఉండేందుకు వాచ్మెన్ సైతం ఏర్పాటు చేసే బాధ్యత ఆయా సొసైటీలు మరియు గ్రామ దీపికలదే ! కానీ నారాయణపురం సొసైటీ ప్రెసిడెంట్ మరియు సిఈ ఓఅత్యుత్సాహం ప్రదర్శించి నచ్చిన రీతిలో వ్యవహరించడం రైతులకు తీరని నష్టం కలుగుతుందని తెలుస్తుంది. ఇటువంటి వాటిపై అనేకమంది భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లకు ఫిర్యాదు చేసినప్పటికీ నాకేమైంది. అని నేను మంత్రి అనుచరుని ! నన్నెవరూ ఏమి చేయలేరు ?నేనే కర్త ! నేనే క్రియ! నేనే కర్మ ! మళ్ళీ నేనే ప్రెసిడెంట్ అని రైతులును బెదిరింపులు గురించేయటం వ్యవహరించడం అనేకమంది రైతులు ఇబ్బందులు గురవుతున్నారు. ధాన్యం కొనుగోలు కేంద్రం నిర్మించడంలో సొసైటీల సిఈఓ సిబ్బంది పూర్తిస్థాయిలో విఫలమయ్యారని తేటతెల్లమవుతుంది. దీనికి ధాన్యాన్ని సేకరించే సమయంలో అగ్రికల్చర్ ఏ ఈ ఓ మెర్చర్ చూసిన పిమ్మట ధాన్యం విక్రయాలు జరిపేందుకు అనుమతులు పొందిన పెమట ధాన్యాన్ని గన్ని బ్యాగుల ద్వారా నింపి అటువంటి ధాన్యాన్ని భారీ వాహనాల ద్వారా ఆయా మిల్లర్లకు అలాట్మెంట్ ద్వారా సరఫరా కొనసాగుతుంది.గుమ్మడవెల్లి, బచ్చువారిగూడెం, వడ్రంగాపురం, కోయిరంగాపురం. గ్రామాలలో రైతులు పంట పొలాల్లోనే ధాన్యాన్ని అరబెట్టుకోవడం వాహనాలు సంఘటనా స్థలానికి చేరుకోకపోవడం రైతులకు ఎనలేని కష్టం కనిపిస్తున్నట్లు తెలుస్తుంది.ఇప్పటికైనాప్రభుత్వంఅధికారులు స్పందించాలని ధాన్యం కొనుగోలు కేంద్రాలను పగడబందీగా ఏర్పాట్లుచేసే విధంగా చర్యలు తీసుకోవాలని ఇటువంటి నిర్లక్ష్యం వహించిన అధికారులపై తక్షణమే డిసిఓ మరియు డిఎస్ఓవంటి అధికారులు స్పందించాలని చట్టపరమైన చర్యలు తీసుకోవాలని గుమ్మడవెల్లి,కో యరంగాపురం,ఒడ్డురంగాపురం. గ్రామస్తులు కోరుకుంటున్నారు..

# అందరి భాగస్వామ్యంతో నిర్మల్ ఉత్సవాలను విజయవంతం చేద్దాం: జిల్లా కలెక్టర్







నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 4:– నిర్మల్ ఉత్సవాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అన్నారు. శనివారం స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లతో కలిసి నిర్మల్ ఉత్సవాల ఏర్పాట్లను ఆమె పరిశీలించారు. స్టాళ్ళు, వేదిక, మరుగుదొడ్లు, పార్కింగ్ ఏర్పాట్లను పరిశీలించి అధికారులకు పలు కీలక సూచనలు చేసారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నూతన సంవత్సరంలో నూతనంగా నిర్వహిస్తున్న నిర్మల్ ఉత్సవాలను ప్రజలందరి భాగస్వామ్యంతో విజయవంతం చేద్దామని అన్నారు. రేపటి నుండి (ఆదివారం) ఈ నెల 7 వ తేదీ వరకు మూడు రోజుల పాటు స్థానిక ఎన్టిఆర్ స్టేడియంలో నిర్వహించనున్న నిర్మల్ ఉత్సవాల కార్యక్రమానికి పకడ్బందీ ఏర్పాట్లను చేయాలని అధికారులను ఆదేశించారు. నిర్మల్ జిల్లా చరిత్ర, సాంస్కృతిక వారసత్వాన్ని ప్రపంచానికి తెలియజేసేలా ఉత్సవాలను నిర్వహిస్తున్నామని తెలిపారు. పట్టణ గ్రామీణ ప్రాంతాలలో నిర్మల్ ఉత్సవాలపై విస్తృత ప్రచార కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. ఉత్సవాలకు వచ్చే ప్రజలకు ఎన్టీఆర్ స్టేడియంలో వేరువేరుగా ప్రవేశము, నిష్క్రమనం ఏర్పాట్లు చేయాలనీ వాహనాల పార్కింగ్ కు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. షీ టీమ్ ఏర్పాటు చేయాలనీ, ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యేక ఏర్పాట్లను చేయాలన్నారు. ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేయాలని సూచించారు. కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేసి నిర్మల్ ఉత్సవాలను సీసీ కెమెరాల నిఘాలో పర్యవేక్షించాలన్నారు. విద్యుత్, ఫైర్ సిబ్బంది నిరంతరం అప్రమంతంగా ఉంటూ విధులు నిర్వహించాలని సూచించారు. త్రాగునీరు ఏర్పాటు చేయాలని, వైద్య సిబ్బంది అందుబాటులో ఉండాలని ఆదేశించారు. నిరంతరం కార్యక్రమ పరిసరాలను పరిశుభ్రంగా ఉండేలా పారిశుద్ధ్య కార్యక్రమాలు నిర్వహించాలని సూచించారు. నిర్మల్ ఉత్సవాలు, ఐ లవ్ నిర్మల్ వంటి సెల్ఫీ పాయింట్ లను ఏర్పాటు చేయాలనీ అన్నారు. శాఖల వారీగా అధికారులకు కేటాయించిన విధులను సక్రమంగా నిర్వహించే ఉత్సవాల విజయవంతానికి కృషి చేయాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పి ఉపేంద్ర రెడ్డి, ఆర్డిఓ రత్న కళ్యాణి, డిఆర్డిఓ విజయలక్ష్మి, డీఈఓ పి. రామారావు ఆర్ అండ్ బి ఈ ఈ అశోక్ కుమార్, డివైఎస్ఓ శ్రీకాంత్ రెడ్డి, మున్సిపల్ కమిషనర్ ఖమర్ అహ్మద్, ఇతర అధికారులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# రహదారుల భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలి

## రోడ్డు భద్రతపై సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన పోటీలు నిర్వహించండి: మంత్రి పొన్నం



నిర్మల్ జిల్లా ప్రతినిధి–తెలంగాణ పత్రిక–జనవరి 4:– శనివారం హైదరాబాదు నుంచి రవాణా శాఖ ప్రత్యేక ప్రధాన కార్యదర్శి వికాస్ రాజ్, రవాణా శాఖ అధికారులతో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై అన్ని జిల్లాల కలెక్టర్ లు, ఎస్పీలు, రవాణా శాఖ అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, రహదారుల భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని తెలిపారు. ఈ మాసోత్సవాల్లో భాగంగా ప్రజలందరికీ రోడ్డు భద్రతపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. రోడ్డు భద్రతా నియమాలపై విద్యార్థి దశ నుంచే అవగహణ కలిగి ఉండేలా పాఠశాలల్లో విద్యార్థులకు సాంస్కృతిక కార్యక్రమాలు, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహించాలన్నారు. ఎక్కువగా రోడ్డు ప్రమాదాలు సంబవించే ప్రదేశాలను గుర్తించి, తగు జాగ్రత్త చర్యలు చేపట్టాలని తెలిపా రు. గ్రామాల్లో విద్యార్థులచే అవగహణ ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. అనుకోని విధంగా ప్రమాదం జరిగితే ప్రాణ నష్టం నివారించేందుకై ఆసుపత్రులకు, అంబులెన్సులకు మధ్య ప్రత్యేక లింకేజీని ఏర్పాటు చేయాలని తెలిపారు. మాసోత్సవాలకే పరిమితం కాకుండా, నిరంతరం ఈ కార్యక్రమాలను కొనసాగించడం ద్వారా రోడ్డు ప్రమాదాలను నివారించాలని తెలిపారు. అనంతరం జిల్లా కలెక్టరేట్ లోని వీడియో కాన్ఫిరెన్స్ హాలు నుంచి జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ మాట్లాడుతూ, జిల్లాలో రహదారి భద్రత మాసోత్సవాలను పకడ్బందీగా నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో ఎక్కువ ప్రమాదాలు జరుగుతున్న ప్రదేశాల వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఆయా ప్రదేశాల్లో హెచ్చరికల బోర్డులను ఏర్పాటు చేయాలని ఆదేశించారు. అన్ని విద్యాసంస్థల్లో అవగహన కార్యక్రమాలు నిర్వహించి, గ్రామాల్లో ర్యాలీలు చేపట్టాలని తెలిపారు. పోలీసు, రవాణా శాఖల అధికారుల సమన్వయంతో రోడ్డు ప్రమాదాలను నివారించాలన్నారు. ఎప్పటికప్పుడు డ్రంక్ అండ్ డ్రైవ్ టెస్టులు నిర్వహించి ప్రమాదాలను నివారించాలని ఆదేశించారు. ప్రతీ ఒక్క వాహన దారునికి డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని తెలిపారు. తరుచూ వాహన తనిఖీలు నిర్వహించాలని ఆదేశించారు. ప్రతీ ద్విచక్ర వాహనదారుడు హెల్మెట్ తప్పనిసరిగా ధరించేలా అవగహన కల్పించాలన్నారు. ఆటో, లారీ తదితర వాహనాల సంఘాల వారితో సమావేశాలు నిర్వహించి ప్రతీ వాహర చోదకుడు రోడ్డు భద్రతా నియమాలను పాటించే విధంగా ప్రోత్సహించాలని తెలిపారు. రోడ్లకు మరమ్మత్తులు జరుగుతున్న ప్రదేశాలు, ఇరుకు రోడ్ల వంటి ప్రాంతాల్లో రోడ్డు ప్రమాదాలు జరుగకుండా ఉండేందుకు తగు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. ప్రతీ వాహనానికి వాహన భీమా కలిగి ఉండేలా చర్యలు చేపట్టాలని తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా ఎస్పీ జానకి షర్మిళ, అదనపు కలెక్టర్లు ఫైజాన్ అహ్మద్, కిషోర్ కుమార్ లు, అదనపు ఎస్పీ ఉపేంద్రా రెడ్డి, ప్రాంతీయ రవాణా అధికారి దుర్గాప్రసాద్, బైంసా ఆర్డీవో కోమల్ రెడ్డి, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ మహేందర్, డీఈఓ పి. రామారావు, డిఎంహెచ్ఓ రాజేంధర్, నిర్మల్ ఆర్టీసీ డిపో మేనేజర్ ప్రతిమా రెడ్డి, అధికారులు సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

# మున్సిపాలిటీ కార్మికులకు కనీస వేతనంగా 26 వేల రూపాయలు చెల్లించాలి: నీరటి మల్లేష్

రాజేంద్రనగర్ ప్రతినిధి,జనవరి 04,తెలంగాణ పత్రిక... శంషాబాద్ మున్సి పాలిటీ కార్యాలయం ముందు మున్సిపల్ కార్మికులు ధర్నా నిర్వహించారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు రుద్ర కుమార్ సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు నీరటి మల్లేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీ కార్మికులకు కనీస వేతనం 26000 చెల్లించాలని డిమాండ్ చేశారు. గత ఎన్నికలకు ముందు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీని నెరవేర్చాలని అన్నారు. అలాగే కార్మికులకు ఇన్సూరెన్స్ సౌకర్యం 10 లక్షల రూపాయలు ఇవ్వాలని అన్నారు. పక్క రాష్ట్రంలో ఆంధ్రలో మున్సిపాలిటీ కార్మికులకు ఇస్తున్న ఇరవై ఒక్క వేల రూపాయలను వేతనం మన తెలంగాణలో కూడా ప్రస్తుతం చెల్లించాలని అన్నారు.

లేదంటే రాబోయే కాలంలో రాష్ట్రవ్యాప్తంగా సమ్మెకు దిగుతామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో జిల్లా సలహాదారుడు డి నాగేష్,జిల్లా కమిటీ సభ్యుడు జయేందర్ మున్సిపాలిటీ మండల అధ్యక్షుడు టి ప్రవీణ్,



యాదమ్మ,ఇందిరా, సుజాత, రావేలా,శీను, సత్తయ్య, రవి, అరుణ్,దశరథ, గోపాల్ తదితరులు పాల్గొన్నారు.

# సైబర్ క్రైమ్ మూఢనమ్మకాలపై అవగాహన కార్యక్రమం





హనుమకొండ జిల్లా ప్రతినిధి : జనవరి 4 (తెలంగాణ పత్రిక)పోలీస్ కార్డెన్ అండ్ సెర్చ్ లో భాగంగా నాగారం గ్రామంలో ఏసిపి ఖాజీపేట డివి జన్, పి. తిరుమల్ ఆధ్వర్యంలో హసన్పర్తి ఇన్స్పెక్టర్ వి. చేరాలు, కమలాపూర్ ఇన్స్పెక్టర్ హరికృష్ణ, ఎల్కతుర్తి సర్కిల్ ఇన్స్పెక్టర్ పులి రమేష్, ఎస్సై మరియు పోలీసు సిబ్బందితో కలిసి తనిఖీలు నిర్వహించడం జరిగింది,

ఈ తనిఖీల అనంతరం ప్రజలను ఉద్దేశించి ఏసీపీ ఖాజీపేట మాట్లాడుతూ మత్తు పానీయాలు, మాదక ద్రవ్యాలు, రోడ్డు భద్రత వారోత్సవాలు సైబర్ క్రైమ్, మూఢ నమ్మకాలపై అవగాహన కల్పించడం జరిగిందని హసన్ పర్తి సీఐ వి. చేరాలు తెలిపారు.

Editor, Printer,Publisher and Owned by B.VENKATESHAM, Printed at RAMANI WEB OFFSET PRINTERS, H.No. 8-82/11/1,Auto Nagar, Village: Bommakal, Mdl and District: Karimnagar - 505001, Telangana State. Published at H No.9-10/7A, Krishna Nagar, Bommakal Vill, Mdl and Dist : Karimnagar - 505001,Telangana State. Editor : B.VENKATESHAM, Cell : 8941110143

## ఫైర్ డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్ లో పాల్గొన్న మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు



రాజేంద్రనగర్ ప్రతినిధి, జనవరి 04,తెలంగాణ పత్రిక.. రాజేంద్రనగర్ నియోజకవర్గం లోని నార్సింగి మున్సిపాలిటీ పరిధిలో వట్టినాగులపల్లిలోని ఫైర్ సర్వీస్ ట్రైనింగ్ ఇనిస్టిట్యూట్లో జరిగిన ఫైర్ డ్రైవర్ల పాసింగ్ అవుట్ పరేడ్లో తెలంగాణ ఐటి పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మంత్రితో పాటు రాజేంద్రనగర్ శాసనసభ సభ్యులు ప్రకాష్ గౌడ్ పాల్గొన్నారు. సిబ్బంది చేసిన విన్యాసాలను తిలకించారు. కార్యక్రమంలో ఎమ్మెల్సీ దయానంద్ గుప్తా, హెూంశాఖకు చెందిన ఉన్నతాధికారులు,ఇతర ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డిని కలిసిన.జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి.



దయ్యాల శ్రీశైలం కురుమ. తెలంగాణ పత్రిక వలిగొండ మండలం జనవరి 4.ముఖ్యమంత్రివర్యులు రేవంత్ రెడ్డి గారిని కలిసి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది భువనగిరి యాదాద్రి జిల్లా యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి దయ్యాల శ్రీశైలం కురుమ

## రక్తదానం చేసిన ఆర్టీసీ డ్రైవర్...



తెలంగాణ పత్రిక. కోరుట్ల. జనవరి 4. అత్యవసర పరిస్థితుల్లో రక్తదానం చేసి తన మానవత్వాన్ని చాటుకున్నారు కథలాపూర్ కి చెందిన ఆర్టీసీ పి హెచ్ బి డ్రైవర్. మెట్ పెల్లిలో ఓ ప్రైవేటు ఆసుపత్రిలో గాండ్ల వెంకట రాజమణి అనే మహిళ కి ఓ-నెగిటివ్ రక్తం అత్యవసరంగా ఎక్కించాలని వైద్యులు తెలపడంతో సమాచారం తెలుసుకున్న కోరుట్ల డిపో లో పనిచేసే వంశీ కృష్ణ తక్షణమే స్పందించి ఆసుపత్రికి వెళ్లి రక్తదానం చేసి ప్రాణాలను కాపాడి ఆర్టీసీ ప్రతిష్టను మరింత ఇనుమడింపజేశారు. ఈ సందర్భంగా కోరుట్ల డిపో మేనేజర్ ,తోటి డ్రైవర్ లు వంశీ కృష్ణ ను అభినందించారు.

## సివిల్ సప్లై హమాలి కార్మికుల న్యాయమైన కోరికలు ప్రభుత్వం నెరవేర్చాలి




బెల్లంపల్లి జనవరి 4 తెలంగాణ పత్రిక) :సివిల్ సప్లై గోడౌన్ హమాలి కార్మికులు చేస్తున్న నిరవధిక సమ్మె కొనసాగుతోంది.నాలుగో రోజైన శనివారం సమ్మె శిబిరాన్ని తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం జిల్లా కార్యదర్శి కొండు బానేష్ సందర్శించి కార్మికులకు సంఘీభావం తెలిపారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రతి రెండేళ్లకు ఒకసారి హమాలి రేట్లు పెంచుటకు అంగీకరించి ప్రభుత్వం జీవో విడుదల చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా పెరుగుతున్న ధరలకు అనుగుణంగా హమాలి రేట్లు క్వింటాలుకు 26 నుండి 35 /లకు పెంచాలి దసరా పండుగ సందర్భంగా ఇచ్చే స్వీట్స్ కు ఎనిమిది వందల నుండి 1200 కు పెంచాలి అని అదేవిధంగా హమాలి కూలీలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి బోనస్ 6500 నుండి పదివేల వరకు పెంచాలని ఈ సందర్భంగా వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో విజ్జిగిరి చంద్రశేఖర్ కొడుదుల నారాయణ. రమేష్ మొగిలి నరేష్ రవి సతీష్ సత్తయ్య. శ్రీనివాస్. లలిత సాయికుమార్ తదితరులు పాల్గొన్నారు

## మాజీ ఎమ్మెల్యే ని పరామర్శించిన నిజామాబాద్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ ప్రెసిడెంట్ మాజీ ఆర్మూర్ ఎమ్మెల్యే..

నిజామాబాద్ (తెలంగాణ పత్రిక) జిల్లా ప్రతినిధి జనవరి04 నాగర్ కర్నూల్మాజీ ఎమ్మెల్యే మర్రి జనార్దన్ రెడ్డి తండ్రి మర్రి జంగి రెడ్డి ఇటీవల కాలం చేయడంతో హైదరాబాద్ లో నివాసానికి వెళ్ళి మర్రి జనార్దన్ రెడ్డి గారిని పరామర్శించిన బిఆర్ఎస్ పార్టీ నిజామా బాద్ జిల్లా అధ్యక్షులు,ఆర్మూర్ మాజీ ఎమ్మెల్యే ఆశన్నగారి జీవన్ రెడ్డి.



# విద్యాలయాలు.. సమస్యల నిలయాలు..!

వెంకటాపురం: ప్రభుత్వ బడుల్లో సమస్యలు తిష్ట వేస్తున్నాయి. శిథిలావస్థకు చేరి బీటలు వారిన భవనాలు, అపరిశుభ్రమైన పరిసరాలు ముప్పును హెచ్చరిస్తున్నాయి. వాటి పరిష్కారంపై దృష్టి సారించకపోవడంతో.. ప్రమాద సంకేతాలుగా మారుతున్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందోనని విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు భయాందోళనకు గురవుతున్నారు. తాజాగా రంగారెడ్డి జిల్లా హయత్నగర్ ప్రభుత్వ పాఠశాలలో గేటు కూలిన ఘటనలో ఒకటో తరగతి చదువుతున్న బాలుడి నిండు ప్రాణం బలైంది. ఈ విషాద సంఘటన రాష్ట్ర ప్రజలను కలచివేసింది. ఈ దుర్ఘటన నేపథ్యంలో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో నెలకొన్న పరిస్థితులపై 'న్యూస్టుడే' బృందం మంగళవారం పరిశీలన చేపట్టింది. వెంకటాపురం మండలం బెస్తగూడెం ప్రాథమికోన్నత పాఠశాలలో 93 మంది విద్యార్థులున్నారు. దశాబ్దాల కిందట నిర్మించిన భవనం బీటలు వారింది. ఈ భవనంలోనే పంచాయతీ కార్యాలయం నిర్వహిస్తుండగా, గోడలు ఎప్పుడు కూలుతాయే తెలియని పరిస్థితి నెలకొంది. ముప్పుగా ఉన్న భవనాన్ని తొలగించాలని ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లినా పట్టింపు లేకపోవడం గమనార్హం. ములుగు పట్టణంలోని ప్రాథమిక పాఠశాలలో 82మంది చదువుతున్నారు. ఈ బడి భవనం శిథిలావస్థకు చేరి అధ్వానంగా ఉంది. తరగతి గదుల ద్వారాలు ఊడిపడేలా ఉన్నాయి. ఎప్పుడు ఏం జరుగుతుందో తెలియడం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఏటూరునాగారం పట్టణంలోని నేతాజీనగర్ ఎంపీపీఎస్లో 65 మంది విద్యార్థులున్నారు. ఈ ప్రాంగణంలో మొత్తం నాలుగు భవనాలుండగా, అన్నీ 30 ఏళ్ల కిందట నిర్మించినవే. ఏటా వానాకాలంలో ఊరుస్తూ.. తరగతి గదుల్లోకి నీరు చేరుతుంది. నాసిరకంగా పనులు చేయడంతో.. ఈ దుస్థితి నెలకొందని ప్రధానోపాధ్యాయుడు అక్బర్పాషా ఆవేదన వ్యక్తం చేశారు. మధ్యాహ్న భోజనం చేసే ప్రాంతమంతా బండలతో అస్తవ్యస్తంగా



ఉంది. పిల్లలు ఆడుకునే సమయంలో అదుపు తప్పి పడిపోయే ప్రమాదం ఉంది. మంగపేట మండల పరిధి బోరునర్సాపురం గ్రామంలో గిరిజన ప్రాథమిక పాఠశాలలో 36 మంది విద్యార్థులుండగా, బడిని ఆనుకుని ఏటూరునాగారం-బూర్గంపాడ్ ప్రధాన రహదారి ఉంది. పాఠశాల చుట్టూ ప్రహరీ లేకపోవడంతో.. ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు ఆందోళన చెందుతున్నారు. అప్పుడప్పుడు పాములు, తేళ్లు కనిపిస్తున్నాయని విద్యార్థులు చెప్పారు. రోడ్డు దాటడానికి ఇబ్బంది పడుతున్నామన్నారు. వాజేడు మండలంలోని పెదగొల్లగూడెం ప్రాథమిక, ఏడ్జర్లపల్లి గ్రామంలోని ప్రాథమికోన్నత పాఠశాలల భవనాలు శిథిలావస్థకు చేరి ముప్పును హెచ్చరిస్తున్నాయి. పెదగొల్లగూడెం పాఠశాల ప్రహరీ సగం కూలిపోయింది. మరికొంత కూలేందుకు సిద్ధంగా ఉంది. గేటు లేదు. ప్రధాన ద్వారం వద్ద సిమెంటు స్తంభాన్ని అడ్డుగా ఉంచడంతో.. విద్యార్థులు వెళ్లి వచ్చేటప్పుడు ఇబ్బంది పడుతున్నారు. విరిగిన ఓ వృక్షాన్ని తొలగించకుండా ప్రాంగణంలో ఉంచడంతో.. విద్యార్థులకు ఆటంకంలా ఉంది. నిత్యం ఉపాధ్యాయులు విద్యార్థులను ఓ కంట కనిపెట్టాల్సి వస్తోంది.

# ప్రాణాలు తీస్తున్న జాతీయ రహదారి

ఏటూరునాగారం: హైదరాబాద్ నుంచి ఛత్తీస్గఢ్ రాష్ట్రం భూపాలపట్నం వరకు నిర్మించిన 163 జాతీయ రహదారి పనుల్లో భాగంగా ముల్లెకట్ట వద్ద గోదావరి నదిపై 1.8 మీటర్ల పొడవుతో వారధి నిర్మించారు. వారధికి ఇరువైపులా అప్రోచ్ రహదారులను సైతం నిర్మించారు. ఏటూరునాగారం వైపు 6.5 కిలోమీటర్ల పొడవున, పూసూరు వైపు 5 కిలోమీటర్ల పొడవున అప్రోచ్ రోడ్లను నిర్మించారు. గోదావరి వారధి పూర్తి చేశారు గాని, అప్రోచ్ రోడ్లలో కొన్ని పనులు మిగిలిపో యాయి. అప్రోచ్ రోడ్డులో భాగంగా మధ్యన జంపన్నవాగు మూడు పాయలుగా ఉంది. ఈ మూడు పాయలపై మూడు బ్రిడ్జిలను నిర్మించారు. ఒక్కోదానికి సుమారు వంద మీటర్ల పొడవు అప్రోచ్ దారి ఉంది. జాతీయ రహదారిపై ఉన్న బ్రిడ్జికి రెండు కొనల్లోని అప్రోచ్ రోడ్డు ఒడ్డుకు రివిట్మెంట్ పనులు చేయలేదు. దీంతో ప్రతి వర్షాకాలం బ్రిడ్జిల వద్ద రోడ్డు కోతకు గురై ప్రమాదకరంగా మారుతోంది. మళ్లీ సరిచేసేందుకు అధికారులు ప్రతిపాదనలు చేస్తే పనులు మంజూరు కావడం లేదు. రోడ్డు నిర్మించిన గుత్తేదారు అసలు పనులు పూర్తిచేయని పరిస్థితిలో కొత్త పనులకు ఎలా మంజూరు చేయాలంటూ జాతీయ రహదారుల శాఖ ప్రశ్నిస్తోంది. గోదావరి బ్రిడ్జి అప్రోచ్ రోడ్లతోపాటు పస్రా వరకు 163 జాతీయ రహదారిపై సుమారు 40 కిలోమీటర్ల మేర గాడులు పడి వరుస



ప్రమాదాలు జరుగుతున్నాయి. అధిక వర్షాలకు రోడ్డు కోతకు గురవుతోంది, అధిక లోడుతో వెళ్లే వాహనాల ధాటికి తారు కుంగిపోయి గాడులు పడుతున్నాయి. అప్రోచ్రోడ్డు వెంట విద్యుత్తు దీపాలు లేవు. రోడ్డు అప్పగించని కారణంగా మరమ్మతులు చేయలేకపోతున్నాం: కుమారస్వామి, డీఈఈ, జాతీయ రహదారుల శాఖ రోడ్డు నిర్మించిన గుత్తేదారు పని పూర్తి చేయలేదు. ఇంకా పనులు మిగిలి ఉన్నాయి. ఇప్పటివరకు రోడ్డు పూర్తి చేసినట్లుగా పనులు చేపట్టిన కేఎన్ఆర్ గుత్తేదారు సంస్థ అప్పగించని కారణంగానే మరమ్మతులు చేయలేకపోతున్నాం. గుత్తేదారు అప్పగిస్తే ప్రతి ఐదేళ్లకోసారి మరమ్మతులు చేసుకోవచ్చు.

# రోడ్డెక్కని యంత్రాలు..! నిధులు నిరుపయోగం




మహబూబాబాద్ :మహబూబాబాద్ పురపాలక సంఘంలో పారిశుద్ధ్య నిర్వహణ పేరుతో పని అనుభవం, యంత్రాల నిర్వహణలో నైపుణ్యం కలిగిన నిపుణులు లేకుండా రూ. కోటి వెచ్చించి రెండు యంత్రాలను కొనుగోలు చేయగా అవి మూలకు చేరాయి. ఏడాదిన్నర కిందట మహబూబాబాద్ పురపాలక సంఘంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం రహదారులు ఊడ్చే (రోడ్ స్వీపింగ్) యంత్రం, మురుగు కాలువల్లో చెత్తను తొలగించే డీషిల్ట్ మిషన్ను తెప్పించారు. మూణ్నాళ్ల ముచ్చటగా మూడు రోజులు ఆ వాహనాలు పట్టణంలోని ప్రధాన వీధుల్లో తిప్పారు. వాహనాలను నడిపే అనుభవం లేని డ్రైవర్లను నియమించడంతో పలుమార్లు మరమ్మతులు చేయాల్సిన దుస్థితి ఎదురైంది. దీంతో రూ. కోటి నిధులతో కొనుగోలు చేసినా ఆ వాహనాలు రోడ్డెక్కకుండా షెడ్డులో మూలన పడేశారు. ఫలితంగా అవి అలంకారప్రాయంగా మిగిలాయి. పట్టణంలో ఎక్కువ మంది పారిశుద్ధ్య కార్మికులపై పనిభారం పడకుండా ప్రధాన రహదారులను శుభ్రం చేసేందుకు రూ. 75 లక్షలు వెచ్చించి రహదారులను ఊడ్చే స్వీపింగ్ మిషన్ వాహనాన్ని కొనుగోలు చేశారు. నడిపే నిపుణులు ఉంటేనే యంత్రాన్ని సమర్థంగా నిర్వహించుకోవచ్చనే చర్చలు, జరిపి సరైన ఆలోచనలు చేయకుండా ఇతర ప్రజాప్రతినిధులకు తప్పుడు సమాచారం ఇచ్చి తొందరపడి రూ.లక్షలతో యంత్రాన్ని కొనుగోలు చేశారు. రోడ్లు ఊడ్చాల్సిన ఆ వాహనం నడిపే అనుభవం కలిగిన వ్యక్తులు లేక మూడు రోజులకే పక్కన పడేశారు. అప్పటి నుంచి ఆ వాహనం షెడ్డులో మూలన వేయడంతో తుప్పుపట్టి పనికి రాకుండా పోతుంది. ఏడాదిన్నర కిందట మహబూబాబాద్ పురపాలక సంఘంలో పారిశుద్ధ్య నిర్వహణ కోసం రహదారులు ఊడ్చే (రోడ్ స్వీపింగ్) యంత్రం, మురుగు కాలువల్లో చెత్తను తొలగించే డీషిల్ట్ మిషన్ను తెప్పించారు. మూణ్నాళ్ల ముచ్చటగా మూడు రోజులు ఆ వాహనాలు పట్టణంలోని ప్రధాన వీధుల్లో తిప్పారు. వాహనాలను నడిపే అనుభవం లేని డ్రైవర్లను నియమించడంతో పలుమార్లు మరమ్మతులు చేయాల్సిన దుస్థితి ఎదురైంది.ఆ వాహనాన్ని కొనుగోలు చేసే ఖర్చు ఇతర పనులకు కేటాయిస్తే కాస్తా అభివృద్ధి కనిపించేదని స్థానికులు విచారం వ్యక్తం చేస్తున్నారు. పరిష్కారం: అధికారులు ఆ వాహనాన్ని వినియోగంలోకి తీసుకువచ్చేందుకు దెబ్బతిన్న పరికరాలను మరమ్మతు చేయించాలి. వాహనాన్ని నడిపేందుకు పూర్తి స్థాయి నైపుణ్యం కలిగేలా ఇతర ప్రాంతాల్లో శిక్షణ ఇప్పించి డ్రైవర్ను నియమించాలి. మురుగు కాలువల్లో పేరుకుపోయిన చెత్తను తొలగించేందుకు పారిశుద్ధ్య కార్మికులకు ఎక్కువ సమయం పడుతుందని త్వరగా చెత్తను తొలగిస్తుందని చెబుతూ రూ. 23 లక్షలతో డీషిల్టింగ్ మిషన్ను కొనుగోలు చేశారు. ఈ వాహనాన్ని నడిపించే అనుభవం లేని వ్యక్తులను డ్రైవర్లుగా నియమించడంతో కాలువల్లో చెత్త తొలగించడం ఏమో కానీ యంత్రాన్ని సక్రమంగా నడుపరాక కాలువలు దెబ్బతిన్నాయి. మిషన్ పరికరాలు కూడా దెబ్బతింటుండడంతో ఆ యంత్రాన్ని కూడా షెడ్డులో పక్కన పడేశారు. దీంతో రూ. 23 లక్షలు వృథా అయ్యాయని పలువురు కౌన్సిలర్లు ఆరోపిస్తున్నారు. పరిష్కారం: యంత్రంతో కాలువల్లో చెత్తను తొలగించే అనుభవం కలిగిన వ్యక్తిని వాహనానికి డ్రైవర్గా నియమించాలి. మరమ్మతులు చేయించి మళ్లీ వినియోగంలోకీ తీసుకురావాలి. లేదంటే నిధులు వృథా కాకుండా ప్రత్యామ్నాయంగా ఆ వాహనాన్ని మార్చివేసి పారిశుద్ధ్య నిర్వహణకు ఇతర వాహనాలను సమకూర్చుకోవాలి

# అడవికి అక్రమార్కుల గాట్లు నిప్పు పెట్టడంతో కాలిపోయిన చెట్టు

మహాముత్తారం: మహాముత్తారం మండలంలోని అడవులకు రక్షణ లేకుండా పోతుంది. జిల్లాలో అన్ని చోట్ల చెట్లను రక్షిస్తుంటే ఇక్కడ కొంత మంది అక్రమార్కులు అడవులను నాశనం చేస్తున్నారు. కాటారం రేంజి పరిధిలో విస్తరించి ఉన్న మహాముత్తారం మండలంలోని దొబ్బలపాడు అడవులపై అక్రమార్కులు కన్నేశారు. కాటారం-మేడారం ప్రధాన రహదారి సమీపంలోని బాంబుల ఒర్రె వద్ద ఉన్న అడవికి ఎసరు పెట్టారు. సదరు స్థలం రూ.లక్షలు విలువ చేయడమే ఇందుకు ప్రధాన కారణం. మూడో కంటికి తెలియకుండా భారీ చెట్లను తొలగించి కబ్జాకు ప్రయత్నాలు చేస్తున్నారు. పదుల సంఖ్యలో పచ్చని వృక్షాలకు గొడ్డలి గాట్లు పెట్టి చెట్లకు వైరస్ సోకి చనిపోయినట్లు చిత్రీకరిస్తున్నారు. పది ఎకరాల విస్తీర్ణంలో పదుల సంఖ్యలో చెట్ల మొదలు భాగంలో కాల్చేశారు. ఇంత జరుగుతున్న అటవీశాఖ అధికారులు పట్టించుకోవడం లేదు.

అధికారులకు, కింది స్థాయి సిబ్బందికి తెలిసే ఈ విషయం జరుగుతుందని బయట ప్రచారం సాగుతోంది. పచ్చని చెట్ల మధ్యలో కొన్ని ఎండిపోయిన చెట్లు అనుమానస్పదంగా కనిపించడంతో 'న్యూస్టుడే' ఆ ప్రాంతంలో



పరిశీలించగా చెట్లకు గాట్లు పెట్టిన విషయం బయటపడింది. ఓ వ్యక్తి గతంలో భారీ వృక్షాలను నరికి పోడు చేసేందుకు ప్రయత్నించగా అధికారులు ఉపాధి హామీ పథకం ద్వారా ఇంకుడు గుంతలు తవ్వించారు. అయితే ప్రస్తుతం అదే ప్రాంతంలో మిగిలిన చెట్లను తొలగించి అడవి భూమిని కబ్జా చేసేందుకు అక్రమార్కులు ప్రయత్నాలు చేస్తున్నారు.

## 10వ తరగతి విద్యార్థులకు అల్పాహారం అందించాలి:ఎంఈఓకు వినతి పత్రం అందజేత



పోతంగల్ (తెలంగాణ పత్రిక) జనవరి 4: పోతంగల్ మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థి విద్యార్థులకు 10వ తరగతి ప్రత్యేక తరగతులు ప్రారంభం కావడంతో ఉదయనే పాఠశాలకు రావడంతో భోజనం సరిగా చేయలేక పోతున్నారని ఎంఈఓ దృష్టికి తీసుకెళ్లారు. విద్యార్థిని విద్యార్థులకు రాష్ట్ర ప్రభుత్వం తరఫున అల్పాహారాన్ని అందించాలని ఎంఈఓ ఎల్ శంకర్ కు కోరారు. ఈ కార్యక్రమంలో అశోక్ సాయిలు గ్రామ యువకులు పాల్గొన్నారు.

## టెంపుల్ కాలనీ స్కూల్ అభివృద్ధికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే



పాలకుర్తి,జనవరి 04 (తెలంగాణ పత్రిక):శనివారం రోజు పాలకుర్తి మండల కేంద్రంలో టెంపుల్ కాలనీ ప్రాథమిక పాఠశాలలో డాక్టర్ హనుమండ్ల రాజేందర్ రెడ్డి పుట్టినరోజు సందర్భంగా స్కూలుకు సొంత నిధులతో అభివృద్ధి చేయడం జరుగుతుందని కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే .ఈ కార్యక్రమంలో శాసన సభ్యురాలు యశస్విని రెడ్డితో పాటు కాంగ్రెస్ నాయకులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## ఇది కదా స్నేహం..నిక్షిత పేర రూ.20 వేల ఫిక్స్ అందజేత..



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 4: తమతో కలిసి చదువుకున్న (2004-05 టెన్త్ బ్యాచ్)మండల కేంద్రం ఇనుగుర్తికి చెందిన కొమ్మన బోయిన ఐలయ్య ఇటీవల కన్నుమూయడంతో ఆయన కుటుంబాన్ని స్నేహితులు ఆదుకోవాలనుకున్నారు.ఐలయ్య కూతురు నిక్షిత పేరున రూ.20,000 పోస్ట్ ఆఫీస్ లో ఫిక్స్ డిపాజిట్ చేశారు.ఈ మేరకు శనివారం ఇనుగుర్తి లోని స్వర్గీయ ఐలయ్య ఇంటికి వచ్చి ఆయన భార్య వినోద, కూతురు నిక్షతకు కుటుంబ సభ్యుల సమక్షంలో అందజేశారు.ఈ సందర్భంగా మిత్రులు ఐలయ్యను గుర్తు చేసుకుని భావోద్వేగానికి గురయ్యారు. కార్యక్రమంలో వడ్డేపల్లి సదానందం, మట్టపల్లి అశోక్, సుంకరి శివ, గాడుదుల లింగయ్య, సుంకనపల్లి సంతోష్, బండారి సదానందం, తదితరులు పాల్గొన్నారు.

## సామాజిక సేవకుడు తులసిని సన్మానించిన ఎమ్మెల్యే..



నిజామాబాద్ తెలంగాణ పత్రిక జిల్లా ప్రతినిధి జనవరి 04: ఆర్మూర్ పట్టణానికి చెందిన సామాజిక సేవకుడు తులసి పట్వారీ ఇటీవల భారత్ సేవా రత్న పురస్కారం అందుకున్నాడు. ఈ సందర్భంగా తులసి పట్వారీని శనివారం ఎమ్మెల్యే పైడి రాకేశ్ రెడ్డి సన్మానించారు. కార్యక్రమంలో ఓబీసీ జిల్లా అధ్యక్షుడు యామాద్రి భాస్కర్, పోల్కం వేణు, గోపికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## అర్జీల పరిష్కారానికి చర్యలు

ఆసిఫాబాద్: ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తులను త్వరగా పరిషరించేలా చర్యలు తీసుకుంటామని ఆసిఫాబాద్ కలెక్టర్ వెంకటేశ్ ధో త్రే అన్నారు. కలెక్టరేట్లో జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) దీపక్ తివారీ, ఆసిఫాబాద్ ఆర్డీవో లోకేశ్వర్ రావు, వివిధ శాఖల అధికారులతో కలిసి ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఆర్వోఎఫ్ ఆర్ పట్టా మార్పిడి, భూ సమస్యలు, దివ్యాంగ, వృద్ధాప్య, వితంతు పింఛన్ మంజూరు చేయాలని, రుణమాఫీ చేయాలని, తదితర సమస్యలపై అర్జీలను ప్రజలు అందించారు. అన్ని శాఖల అధికారుల సమన్వయంతో అర్జీలను పరిష్కరిస్తున్నట్లు తెలిపారు. ఇంటింటా సమగ్ర సర్వేను అధికారులు సమన్వయంతో పూర్తి చేయాలని కలెక్టర్ వెంకటేశ్ ధోత్రే ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో అందిన దరఖాస్తుల పరిష్కా రానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నట్లు మంచిర్యాల కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు.కలెక్టరేట్లో నిర్వహించిన ప్రజావాణిలో అదనపు కలెక్టర్ మోతీలాల్, వివిధ శాఖలకలిసి అర్జీదారుల నుంచి దరఖాస్తులు స్వీకరించారు. వివిధ మండలాల నుంచి వచ్చిన ప్రజలు భూసమస్యలు, పింఛన్లు, ప్రభుత్వ పథకాల కోసం దరఖాస్తులు అందించారు.

# 3 నెలల్లో అభివృద్ధి పనులు పూర్తి చేయాలి





**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**
**- పాఠశాలను అనువైన ప్రాంతానికి తరలించి కూల్చివేతలు చేపట్టాలి**
**- సుల్తానాబాద్ పట్టణంలోని అభివృద్ధి పనులను పరిశీలించిన జిల్లా కలెక్టర్**

సుల్తానాబాద్, జనవరి–04 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను 3 నెలల్లో పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష తెలిపారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో జరుగుతున్న అభివృద్ధి పనులను పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణా రావుతో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. అంబేద్కర్ విగ్రహం నుంచి గట్టపల్లి, శివాలయం మెయిన్ రోడ్డు, పోలీస్ స్టేషన్ నుంచి జెండా వరకు జరుగుతున్న రోడ్డు విస్తరణ పనులు కలెక్టర్ పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ సుల్తానాబాద్ పట్టణంలో టి.యూ.ఎఫ్.ఐ.డి.సి, డి.ఎం.ఎఫ్.టి, ఎస్.డి.ఎఫ్ కింద మంజూరై చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ పనులు 3 నెలల కాలంలో పూర్తి చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. అంబేద్కర్ విగ్రహం సమీపంలో గల ప్రభుత్వ ఉన్నత పాఠశాల కూలిపోయే స్థితికి వచ్చినందున, నూతన భవనం మంజూరైందని, ప్రస్తుత విద్యార్థులను అనువైన మరో భవనానికి తరలించి పాత భవన తొలగింపు పనులు ప్రారంభించాలని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట సుల్తానాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గాజుల లక్ష్మి రాజమల్లు, జిల్లా గ్రంధాలయ సంస్థ చైర్మన్ అన్నయ్య గౌడ్, మార్కెట్ కమిటీ చైర్మన్ ప్రకాష్ రావు, సుల్తానాబాద్ మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, ప్రజా ప్రతినిధులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# పేదలకు వరంలా మారిన సీఎం రిలీఫ్ ఫండ్ నిధులు

**-సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేసిన**
**-కే చంద్రారెడ్డి,అనేగౌని శ్రీకాంత్ గౌడ్.**



శంషాబాద్ ప్రతినిధి,జనవరి 04,తెలంగాణ పత్రిక..కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు పేదలకు వరంలా మారాయని శంషాబాద్ సీనియర్ నాయకులు కే చంద్ర రెడ్డి అన్నారు.రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పెద్దగోల్కొండ గ్రామానికి చెందిన చెంద్రన్ గుట్ట కుమార్ కు 17,000 రూపాయలు మరియు చెంద్రన్ గుట్ట దామోదర్ కు 19,000 రూపాయలు శనివారం నాడు సి.ఎం. రిలీఫ్ ఫండ్ నిధుల నుంచి మంజూరు అయిన చెక్కులను రాజేంద్రనగర్ ఎమ్మెల్యే నివాసంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కే.చంద్ర రెడ్డి, నార్సింగి మార్కెట్ కమిటీ డైరెక్టర్ అనేగౌని శ్రీకాంత్ గౌడ్ చేతుల మీదుగా లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. లబ్ధిదారులు చెంద్రన్ గుట్ట కుమార్, చెంద్రన్ గుట్ట దామోదర్ రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాశ్ గౌడ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కే.వేంకటేష్ గౌడ్,దండు ఇస్త్రారీ,కే. జీవన్ గౌడ్,మోహన్నాయక్,అనేగౌని శ్రీధర్ గౌడ్,కుమార్ యాదవ్,డి బిక్షపతి,రాజశేఖర్ రెడ్డి,నజీర్,మహేష్,సమీర్, మీడియా సెల్ అదేక్షడు నీళ్ల శ్రీధర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# గుర్రంబోడు లిఫ్ట్ చైర్మన్ కు సన్మానం..



మఠంపల్లి, జనవరి4(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మఠంపల్లి మండలం గుర్రంపోడు లిఫ్ట్ ఇరిగేషన్ నూతన చైర్మన్ గా రమావతు నాగు నాయక్ ను ఎన్నుకున్న సందర్భంగా వారిని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సన్మానం చేయడం జరిగింది . ఈ ఎన్నిక సందర్భంగా మఠంపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు భూక్యా మంజీనాయక్ మాట్లాడుతూ రాష్ట్ర నీటి పారుదల, సివిల్ సప్లై మంత్రి యన్. ఉత్తమ్ కుమార్ రెడ్డి ఆధ్వర్యంలో ఎన్నో లిఫ్ట్ ఇరిగేషన్ స్కీములు అభివృద్ధి చేసుకోవడం జరిగిందన్నారు . మఠంపల్లి మండల పరిధిలో వెనుకబడిన తండాలలో భాగంగా రామచంద్రపురం తండా, గుర్రంపోడు తండా, భోజ్యా తండా, భీమ్లా తండా, కృష్ణ తండా,తుమ్మల తండా, మంచ్యతండా రైతులకు ఈ లిఫ్ట్ ఉపయోగ పడుతుందాన్నారు. ఈ కార్యక్రమంలో, మఠంపల్లి కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ వంటిపులి శ్రీనివాస్,మాజీ సర్పంచ్ మాలోతు బుజ్జి భీముడు నాయక్,మాజీ ఎంపీటీసీ రమావత్ బోడ్క నాయక్,మాజీ ·సర్పంచ్ రాయసల్ నాయక్,సీనియర్ నాయకులు ఇస్లావత్ చెన్నానాయక్,తులసి రామ్ నాయక్,నాగేశ్వరరావు నాయక్,మాఖం నరసింహారావు, యాంకు నాయక్, కోటేశ్వరరావు నాయక్, మోహన్ నాయక్, సైదారావు తదితరులు పాల్గొన్నారు.

# ఏబీవీపీ కడ్తాల్ నగర నూతన కార్యవర్గం ఎన్నిక.కడ్తాల్ నగర కార్యదర్శిగా నేనావత్ పవన్



ఆమనగల్ ప్రతినిధి జనవరి 4 (తెలంగాణ పత్రిక)"ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతంతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ అన్నారు. అఖిల భారతీయ విద్యార్థి పరిషత్ కడ్తాల్ నగర నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ కారిక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ విచ్చేసి నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా రాష్ట్ర సంయుక్త కార్యదర్శి కందాడి శ్రీరామ్ మాట్లాడుతూ ఏబీవీపీ 1949 జులై 9న ఢిల్లీ కేంద్రంగా ప్రారంభమై జాతీయవాద సిద్ధాంతంతో ఎంతోమంది విద్యార్థులను జ్ఞానశీల ఏకత సాధనలకై జాతీయ పునః నిర్మాణం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం అని చెప్పారు. విద్యారంగ సమస్యలను ఎత్తిచూపుతూ విద్యార్థుల గొంతుకగా మారి ఎన్నో ఉద్యమాలు నిర్వహించిందన్నారు. నేటికీ 76 వసంతాలు పూర్తిచేసుకుని అతిపెద్ద విద్యార్థి సంఘంగా నేడు ప్రపంచవ్యాప్తంగా అవతరించిందని తెలిపారు . పాఠశాల స్థాయి నుండి యూనివర్సిటీ స్థాయి వరకు ప్రతి ఒక్క విద్యార్థి జాతీయ భావ సిద్ధాంతాల వైపు నడిపిస్తూ దేశ హితం కోసం పనిచేస్తున్న విద్యార్థి సంఘం ఏబీవీపీ అని కొనియాడారు. అనంతరం రాష్ట్ర కార్యవర్గ సభ్యులు క్యామ శ్రీకాంత్ మాట్లాడుతూ తరగతి గది నుంచి దేశ సమస్యల పైన నిరంతరం పోరాటం ఎ బి వి పి పని చేస్తుందన్నారు. ప్రతి నిత్యం విద్యారంగా సమస్యల పై పోరాటం చేస్తున్న ఏకైక సంస్థ ఏబీవీపీ అని అన్నారు. కడ్తాల్ నగర నూతన కార్యవర్గం నగర కార్యదర్శిగా నేనావత్ పవన్, ఉపాధ్యక్షులుగా ఉమేష్ , నగర సంయుక్త కార్యదర్శిగా శ్రీకాంత్, స్టూడెంట్ ఫర్ డెవలప్మెంట్ కన్వీనర్ గా అఖిల్, క్రీడా కన్వీనర్ గా గణేష్, విద్యార్థి సేవ కన్వీనర్ గా దశరథం, కార్యవర్గ సభ్యులుగా నరేందర్, సందీప్, పవన్, దిలీప్ ఎన్నికయ్యారు.

# 32 వార్డులో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే సంజయ్...



జనవరి 4 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల పట్టణ 32 వ వార్డు లో 20 లక్షల నిధులతో,33 వ వార్డులో 20 లక్షల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు భూమి పూజ చేసిన జగిత్యాల ఎమ్మెల్యే డా సంజయ్ కుమార్,మున్సిపల్ చైర్మన్ అడువాల జ్యోతి లక్ష్మణ్. అనంతరం గండి మైసమ్మ కు ప్రత్యేక పూజలు నిర్వహించి,వార్డు లో సందర్శించి స్థానిక ప్రజల సమస్యలు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైస్ చైర్మన్ గోలి శ్రీనివాస్,మాజీ మున్సిపల్ చైర్మన్ గిరి నాగభూషణంకమిషనర్ చిరంజీవి,స్థానిక కౌన్సిలర్ కోరే గంగమల్లు,వార్డునాయకులు,మహిళలు,మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

# గత పదేళ్ల బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్లు కుచేసిన అభివృద్ధి ఏమిటి..!

**-స్థానిక బిఆర్ఎస్ నాయకులు ప్రశ్నించిన..**
**-బిజెపి మున్సిపాలిటీ అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్"**

"ఆమనగల్లు ప్రతినిధి జనవరి 4 (తెలంగాణ పత్రిక)లిగత పది ఏళు రాష్ట్రాన్ని పరిపాలించిన బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఆమనగల్లు కు చేసిన అభివృద్ధి ఏమిటో చెప్పాలని ఆమనగల్లు మున్సిపాలిటీ బిజెపి అధ్యక్షుడు శ్రీకాంత్ సింగ్ స్థానిక బిఆర్ఎస్ నాయకులను ప్రశ్నించారు. రంగారెడ్డి జిల్లా ఆమనగల్లు పట్టణంలో శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ గత బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు కేంద్ర ప్రభుత్వం 2లక్షల ఇండ్లను మంజూరు చేసిందని ఆ నిధులను అప్పటి ముఖ్యమంత్రి కేసీఆర్ పక్కదారి పట్టించి డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పేరిట ప్రజలను మభ్యపెట్టి పబ్బం గడుపుకున్నారని ఆరోపించారు. నిరుపేదల సంక్షేమం, అభివృద్ధి కోసం ప్రవేశపెట్టిన పథకాలు బిసి బంధు, దళిత బంధు, గతంలో గులాబీ కార్యకర్తలకే దక్కాయని అర్హులైన నిరుపేదలకు ఒక్క పథకం కూడా అంద లేదని ఆయన పేర్కొన్నారు. ఆమనగల్ పట్టణంలో షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణం చేస్తామని గత అసెంబ్లీ ఎన్నికల్లో మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హామీ ఇచ్చిన ఎందుకు కట్టించలేకపోయారని ప్రశ్నించారు.

ఆమనగల్లు పట్టణంలోని చంద బావి నుండి తలకొండపల్లి మండల కేంద్రం వరకు డబల్ రోడ్డు నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం నుండి రూ. 37 కోట్లను జాతీయ బీసీ కమిషన్ మాజీ సభ్యులు ఆచారి మంజూరు చేయిస్తే... పనులను ఆమంగల్ నుండి కాకుండా తలకొండపల్లి నుంచి ప్రారంభించడం ఎంతవరకు సమంజసం అని మాజీ ఎమ్మెల్యే జైపాల్ యాదవ్, ఆమనగల్లు బిఆర్ఎస్ నాయకులకు కు ఆమనగల్ ప్రజలపై ఉన్న ప్రేమ ఇదేనా అని ప్రశ్నించారు. అదేవిధంగా బీసీ కమిషన్ సభ్యులుగా ఉన్నప్పుడు ఆచారి అటల్ జల్ నల్ పథకం ద్వారా ఆమనగల్లు మున్సిపాలిటీకి ఇంటింటికి తాగునీరు అందించాలనే ఉద్దేశంతో రూ .32 కోట్లు మంజూరు చేయించిన గతంలో ఎమ్మెల్యేగా ఉన్న జైపాల్ యాదవ్ ఎందుకు పనులు ప్రారంభించలేదని ప్రశ్నించారు. ఆమనగల్ ప్రభుత్వ ఆసుపత్రి భవన నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం రూ .1750 కోట్లు మంజూరు చేసిందన్నారు. పది సంవత్సరాలు అధికారంలో ఉండి ఆమనగల్లు కు ఏమి చేయలేక బిజెపిపై విమర్శలు చేయడం వారి అవివేకానికి నిదర్శమని శ్రీకాంత్ సింగ్ తెలిపారు. ఆమనగల్లు మండల కేంద్రంలో ప్రభుత్వ డివిజన్ కార్యాలయా ల ఏర్పాటు పదేళ్లలో అధికారం ఉన్న ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారని బి ఆర్ ఎస్ నాయకులను శ్రీకాంత్ సింగ్ అన్నారు.

ఇక్కడి నుంచి తరలిపోయిన బీసీ హాస్టల్, డివిజన్ కార్యాలయాలు కూడా తిరిగి రప్పించలేకపో యారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేయించాలని అర్హులకు అన్యాయం చేయకుండా పారదర్శకంగా సర్వే నిర్వహించాలని కోరారు. బిఆర్ఎస్ నాయకులు ప్రజలను మభ్య పెట్టాలనే ఉద్దేశంతో మున్సిపాలిటీ
కార్యాలయం ముందు ధర్నా చేస్తూ కొత్త డ్రామా కి తెర లేపారు అనీ ఆరోపించారు. వీరి మాయమాటలు నమ్మే స్థితిలో ప్రజలు లేరని ప్రజలందరూ గమనిస్తున్నారని శ్రీకాంత్ అన్నారు. ఇప్పటికైనా ఇందిరమ్మ ఇండ్ల సర్వేను పకడ్బందీగా చేయించి అర్హులైన వారికి న్యాయం చేసి అధికారులు తమ చిత్తశుద్ధిని నిరూపించుకోవాలన్నారు. శ్రీకాంత్ సింగ్ కోరారు.

# లూయిస్ బ్రెయిలీ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న ఎమ్మెల్యే సంజయ్



జనవరి 4 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణంజగిత్యాల జిల్లా మహిళా శిశు దివ్యాంగులు మరియు వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా కేంద్రంలో ఉపాధ్యాయ పరిశోధన మరియు శిక్షణ కేంద్రం టీచర్స్ భవన్ లో లూయిస్ బ్రెయిలీ 216వ జన్మదిన వేడుకలలో పాల్గొని దివ్యాంగులతో కలిసి కేక్ కట్ చేసి,2025 బ్రెయిలీ క్యాలండర్ ను ఆవిష్కరించిన జగిత్యాల శాసనసభ్యులు డాక్టర్ సంజయ్ కుమార్ ఈ కార్యక్రమంలో డి డబ్ల్యూ డి ఓ డాక్టర్ నరేష్, ఇ ఇ ఖాన్, డి ఇ వాజిద్, సీడీపీవో మమత,తదితరులు పాల్గొన్నారు.

# కట్టయ్యా.!మెటీరియల్ అదిరిందయ్యా....





**-ఎంపి రవిచంద్ర కృషి అభినందనీయం..**
**-ఎమ్మెల్యే మురళీ నాయక్.**

(తెలంగాణ పత్రిక)ఇనుగుర్తి జనవరి 4: కట్టయ్య గారూ..మీరు టెన్త్ విద్యార్థులకు వితరణచేసినమెటీరియల్బాగుందని,మీసేవాభావం అభినందనీయమని ఎమ్మెల్యే మురళి నాయక్ కితాబిచ్చారు. వార్షిక పరీక్షలు రాయబోయే స్థానిక హై స్కూల్ 10వ,తరగతి బాల బాలికలకు చిన్నాలకట్టయ్య ఆల్ ఇన్ వన్ స్టడీ మెటీరియల్ బహూకరించగా ఎమ్మెల్యే శనివారం స్టూడెంట్స్ కు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ..మెటీరియల్ సద్వినియోగం చేసుకొని 100% ఉత్తీర్ణత సాధించాలని విద్యార్థులకు సూచించారు. 10జిపిఎ సాధించిన వారిని సన్మానిస్తామన్నారు. టెన్త్ ఉత్తీర్ణతలో మానుకోట ప్రథమ స్థానంలో నిలిచేలా ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ఎంపి రవిచంద్ర కృషి అభినందనీయం..ఇనుగుర్తి హై స్కూల్ రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ఎంపీ వద్దిరాజు రవిచంద్ర రూ.1 కోటి విరాళం ప్రకటించి,రూ.6 కోట్లు తన నిధుల వెచ్చించి అత్యున్నత స్థాయిలో తీర్చి దిద్దుతానని ప్రకటించడం హర్షదాయకమని, అభినందించారు. కార్యక్రమంలో ఎస్సై మురళీధర్, హెచ్ఎంలు రూపా రాణి,వీరయ్య, పిఎసిఎస్,ఎఎంసి డైరెక్టర్లు కొట్టం మహేందర్,కొట్టంరాము,నాయకులుబైరుఅశోక్గౌడ్,ఒగ్రెకవిత,మురళి ,రమేష్,నారాయణ,జనార్ధన్, శ్యామ్,సూర్య నాయక్,మీటు నాయక్,మహిళా కొంతం రాములు, ప్రభాకర్, కిషన్ నాయక్,నరేందర్,రాములు,శ్రీరామ్ చందర్, అజయ్,చరణ్,శీను,తిరుపతిరెడ్డి,ఐలయ్య, అంజి, నవీన్, తదితరులు పాల్గొన్నారు.

# పట్టాలివ్వాలని ఎమ్మెల్యేకు వినతి....



(తెలంగాణ పత్రిక) ఇనుగుర్తి జనవరి 4: మండలంలోని చిన్ననాగారం రెవెన్యూ పరిధిలోని మీట్యా,పంతులు, మర్రికుంట తండా ల ఎస్టి ఎస్సీ బీసీ రైతులకు స.నెం. 130 భూములకు పట్టాలు ఇవ్వాలని కోరుతూ బాధిత రైతులు ఎమ్మెల్యే డా.మురళి నాయక్ కు శనివారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా రైతులు బైరు శ్రీనివాస్ గౌడ్,గుగులోతు సుందర్ నాయక్ మాట్లాడుతూ.. గతంలో దివంగత వైయస్ రాజశేఖర్ రెడ్డి ప్రభుత్వం సంబంధిత భూములకు పట్టాలు ఇవ్వగా బిఆర్ఎస్ ప్రభుత్వం ధరణి తీసుకువచ్చి పట్టాలు తొలగించిందన్నారు. దీంతో రైతులు బ్యాంకు రుణాలు,రైతు భరోసా, రైతు భీమా పొందలేక పోతున్నారన్నారు. దరఖాస్తు ఇచ్చిన వారిలో బైరు బాలయ్య, దేశ నాయక్ ఉన్నారు.

# యూరియా.. సరిపడా లేదయా!...



వీర్నపల్లి తెలంగాణ పత్రిక జనవరి 04బస్తాల కోసం అన్నదాతల బారులు.సరిపడా నిల్వలు లేక ఇబ్బందులు.రైతులకు యూరియా కష్టాలు మొదలయ్యాయి. వరి, పత్తి తదితర పంటలకు మొదటి దఫాలో వేయాల్సిన యూరియా బస్తాల కోసం రైతులు ఫర్టిలైజర్ షాపుల చుట్టూ తిరుగుతున్నారు. అయినా ఒక్క బస్తా లభించడం లేదని వాపోతున్నారు.రాజన్న సిరిసిల్ల జిల్లా వీర్నపల్లి మండలంలో గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద యూరియా బస్తాల కోసం అన్నదాతలు వేకువజాము నుంచే బారులు తీరుతున్నారు.రైతులు కూపన్ల కోసం పోటీపడి గ్రామ పంచాయితీ కార్యాలయం వద్ద బస్తాలు తీసుకునేందుకు ఎగబడ్డారు. కాగా 'కేసీఆర్ సర్కారు ఉన్నప్పుడు యూరియా కొరత లేదని, ఏనాడూ క్యూకట్టిన సందర్భాలూ లేవని..కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత మళ్లీ కొరత మొదలైంది' అని బారులు తీరిన పలువురు రైతులు పేర్కొన్నారు.

# సుల్తానాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలి..





**-జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష**

**- ప్రతిరోజు రోడ్లను శుభ్రం చేయడం,చెత్త సేకరణ పక్కాగా జరగాలి.**

**- 100% పట్టణంలో పన్నులు వసూలు పూర్తి చేయాలి**

**- మార్చి 2025 లోపు ప్రతిపాదించిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలి**

**- మున్సిపాలిటీ పని తీరుపై సమీక్ష నిర్వహించిన కలెక్టర్**

సుల్తానాబాద్, జనవరి-04 (తెలంగాణ పత్రిక): సుల్తానాబాద్ పట్టణాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దాలని జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష అధికారులకు సూచించారు. శనివారం జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష సుల్తానాబాద్ పట్టణంలో మున్సిపల్ కార్యాలయాన్ని పరిశీలించి మున్సిపాలిటీ పని తీరుపై సంబంధిత అధికారులతో సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ కోయ శ్రీ హర్ష మాట్లాడుతూ పట్టణంలో పారిశుధ్య నిర్వహణపై అధిక ప్రాధాన్యత కల్పించాలని, రోడ్లను శుభ్రంగా ఉంచాలని, రోడ్లపై ఎక్కడ చెత్త,చెదారం ప్లాస్టిక్ ఉండడానికి వీలులేదని కలెక్టర్ అన్నారు. పట్టణంలో ప్రతిరోజు చెత్త సేకరణ జరగాలని, రోజూ రోడ్లను శుభ్రం చేయాలని, పారిశుధ్య సిబ్బంది పూర్తి స్థాయిలో విధులకు హాజరయ్యే విధంగా జాగ్రత్తలు పాటించాలని, వారి పనితీరును ప్రతిరోజు పర్యవేక్షించాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపాలిటీలో పన్నుల వసూలు అసెస్మెంట్ సమీక్షించుకొని 100 శాతం పన్నులు వసూలు అయ్యే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు. సుల్తానాబాద్ పట్టణ ప్రాంత పరిధిలో ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియ 97 శాతం పూర్తయిందని, పెండింగ్ సర్వే వెంటనే పూర్తి చేయాలని కలెక్టర్ తెలిపారు. పట్టణంలో చేపట్టిన రోడ్డు విస్తరణ, డ్రైయిన్ల నిర్మాణం, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు మార్చి 2025 లోగా పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు. అనంతరం జిల్లా కలెక్టర్ సుల్తానాబాద్ లోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలను పరిశీలించి నిర్మాణంలో ఉన్న తరగతి గదులను త్వరగా పూర్తిచేయాలని, పూర్తి చేసిన వెంటనే పిల్లలను తరగతి గదులకు తరలించాలని సూచించారు. సుల్తానాబాద్ పట్టణంలో నూతనంగా డంపింగ్ యార్డ్ ఏర్పాటుకు ప్రతిపాదించిన స్థలాన్ని పరిశీలించారు. అనంతరం కాట్నపల్లి గ్రామపంచాయతీలో జరుగుతున్న ఇందిరమ్మ ఇండ్ల సర్వే ప్రక్రియను తనిఖీ చేసిన కలెక్టర్ ప్రజా పాలనలో ఇంటి కోసం దరఖాస్తు చేసుకున్న ప్రతి కుటుంబాన్ని క్షేత్రస్థాయిలో పరిశీలించి ఇందిరమ్మ ఇండ్ల యాప్ ద్వారా సర్వే జరపాలని అధికారులకు సూచించారు. కాట్నపల్లి గ్రామపంచాయతీలో ఎంపీడీవోలకు అందించిన ఇందిరమ్మ ఇండ్ల సూపర్ చెక్ ఆప్ పని తీరు పరిశీలించారు. అనంతరం గ్రామంలోని నర్సరీని సందర్శించి అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ పర్యటనలో జిల్లా కలెక్టర్ వెంట మున్సిపల్ కమిషనర్ ఆకుల వెంకటేష్, ఎంపీడీవో దివ్యదర్శన్ రావు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి

ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్‌లైన్‌లో అప్‌లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్‌లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. అంతకుముందు మహాత్మా



గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారిగా పని దినాలు, చేపడుతున్న పనులు, తదితర అంశాల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారులు, ఎపిడి, ఎంపిడిఓ లు, ఎం పి ఓ,లతో సమగ్రంగా సమీక్షించారు.

# ఎమ్మెల్యే యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో డాక్టర్ రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు

పాలకుర్తి జనవరి 04(తెలంగాణ పత్రిక):పాలకుర్తి మండల కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో డాక్టర్ హనుమండ్ల రాజేందర్ రెడ్డి జన్మదిన వేడుకలు పాలకుర్తి శాసన సభ్యురాలు యశస్విని రెడ్డి ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా నియోజకవర్గ ప్రజలు పెద్ద సంఖ్యలో హాజరై, డాక్టర్ రాజేందర్ రెడ్డికి జన్మదిన శుభాకాంక్షలు తెలియజేశారు. డాక్టర్ హనుమండ్ల రాజేందర్ రెడ్డి కుటుంబ సభ్యులతో కలిసి పెద్ద ఎత్తున కేక్ కట్ చేశారు..ఆయన వ్యక్తిగత జీవితంలో, రాజకీయ జీవనంలో మరింత విజయాలను సాధించాలని శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా డాక్టర్ రాజేందర్ రెడ్డి మాట్లాడుతూ.. మీ అందరి ప్రేమ, ఆశీర్వాదాల వల్లనే నేను, నా కుటుంబం ఈ స్థాయికి చేరుకున్నాను. నా జీవితంలో మీకు సేవ చేయడమే ప్రధాన లక్ష్యం. గ్రామాల అభివృద్ధి, ప్రజల సంక్షేమం కోసం ఎప్పటికీ కృషి చేస్తాను. మీ ప్రేమ నా కుటుంబానికి స్ఫూర్తి అని అన్నారు. ఈ వేడుకలో నియోజకవర్గ నాయకులు, వివిధ గ్రామ ప్రజలు, శ్రేయోభిలాషులు, స్థానిక నేతలు పాల్గొన్నారు.

# ఆల్ఫోర్స్ లో వైభవంగా సంక్రాంతి సంబరాలు

**- సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక సంక్రాంతి**

**- ఆల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి.**

సుల్తానాబాద్,జనవరి-04 (తెలంగాణ పత్రిక): సంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే పండుగ సంక్రాంతి పండుగ అని అల్ఫోర్స్ విద్యాసంస్థల అధినేత నరేందర్ రెడ్డి అన్నారు. శనివారం సుల్తానాబాద్ లోని ఆల్ఫోర్స్ పాఠశాలలో ముందస్తు సంక్రాంతి సంబరాలను వైభవంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నరేందర్ రెడ్డి మాట్లాడుతూ డిజిటల్ యుగంలో పాశ్చాత్య పోకడలతో మన సంస్కృతి సాంప్రదాయాల పట్ల కొంతమేరకు నిర్లక్ష్యం ఏర్పడుతుందని, ఇలాంటి పరిస్థితికి స్వస్తి చెప్పేందుకే మన పండుగలు యొక్కవిశిష్టతనుకాపాడుకునేందుకు కృషి చేస్తున్నామన్నారు. విద్యార్థి దశ నుంచే మన సంస్కృతి సంప్రదాయాల పట్ల విద్యార్థులకుఅవగాహనకల్పిస్తున్నామన్నారు.



గ్రామీణ ప్రాంతంలో రైతులు అత్యంత ఇష్టంతో జరుపుకునే పండుగ సంక్రాంతి పండుగ అని పాడి పంటలతో సుఖసంతోషాలతో ప్రతి ఇంట సిరులు పండాలని ఆకాంక్షించారు. అనంతరం విద్యార్థులు ఏర్పాటు చేసిన బొమ్మల కొలువు, పల్లెటూరి వాతావరణం, చేదబావి, పిండి వంటలు, గోదాదేవి కళ్యాణం, హరిదాసుల కీర్తనలు, గంగిరెద్దుల విన్యాసాలు, పండుగను ప్రతిబింబించే నాట్యాలు, నాటకాలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ తో పాటు అధ్యాపక బృందం విద్యార్థినీ విద్యార్థులు పాల్గొన్నారు.

# ముగ్గురున్నా..అవకాశమివ్వాలి..

సీఎంను కోరుతూ ఫ్లెక్సీ కట్టిన బాలాజీ.( తెలంగాణ పత్రిక) నెల్లికుదురు జనవరి 4: ముగ్గురు పిల్లలు ఉన్నప్పటికీ స్థానిక ఎలక్షన్లలో పోటీ చేసే అవకాశం కల్పించాలని కోరుతూ సంధ్య తండా కాంగ్రెస్ నాయకులు బానోతు బాలాజీ నాయక్ సీఎం రేవంత్ రెడ్డిని కోరుతూ మండల కేంద్రం నెల్లికుదురు అంబేద్కర్ సెంటర్లో



శనివారం ఫ్లెక్సీ కట్టారు. ఈ సందర్భంగా బాలాజీ మాట్లాడుతూ.. ప్రజా ప్రతినిధిగా ఎన్నికై ప్రజా సేవ చేయడానికి సంతానం అడ్డు కాదన్నారు. కేవలం స్థానిక సంస్థల ఎన్నికలకే ఇద్దరు పిల్లల నిబంధన విధించడం ప్రజా సేవ చేయాలనుకునే వారికి ఇబ్బందిగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు.

# మచ్చర్ల లో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన

**-ముఖ్యఅతిథిగా హాజరై భూమి పూజ చేసిన మహబూబాబాద్ ఎమ్మెల్యే మురళీ నాయక్**



పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రం పరిధిలోని,మచర్ల గ్రామంలో మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం నిధులతో మంజూరైన, సుమారు 5 లక్షల రూపాయల వ్యయంతో నూతన సీసీ రోడ్లనిర్మాణ పనుల్లో ముఖ్య అతిథిగా హాజరై భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. మీరు కూడా రాబోయే పంచాయితీ ఎన్నికల్లో, ఇక్కడున్నటువంటి మీ అన్ననో,తమ్ముడు, బాబాయి, తాతనో గెలిపించుకునే బాధ్యత మీదని, అలా గెలిపించుకుంటేనే నా పక్కన కూర్చుంటారని అన్నారు. ఈసారి నన్ను భారీ మెజార్టీ గెలిపించినట్టుగానే, ఇక్కడ మీ స్థానిక సంస్థల ఎన్నికల్లో, మీ ఎంపీటీసీలు, సర్పంచ్ లనుఅత్యధికమెజార్టీతోగెలిపించుకోవాలని అన్నారు. పార్టీలకు అతీతంగా గ్రామ గ్రామాన అభివృద్ధే లక్ష్యంగా, ప్రతి ఒక్కరూ అభివృద్ధిలో భాగస్వాములు కావాలని కోరారు. ప్రజా ప్రభుత్వం లో ప్రజల నిర్ణయాలకే అధిక ప్రాధాన్యతని, అన్ని రకాలుగా అభివృద్ధి చేయడమే తమ లక్షమని ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ అన్నారు. నిర్ణీత కాలంలో నిర్మాణ పనులను పూర్తి చేయాలని, నిర్మాణంలో కాంట్రాక్టర్లు నాణ్యత ప్రమాణాలు పాటించాలని సూచించారు. గ్రామాల్లో సమస్యలు తమ దృష్టి తీసుకురావాలని తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధి కి కృషి చేస్తానని, అందుకు ప్రజలు సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు, మండల నాయకులు, గ్రామ నాయకులు, యూత్ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

# విలువలతో కూడిన విద్యను అందించాలి - ఎంపి జి.నగేష్

నిర్మల్ జిల్లా బైంసా (లోకేశ్వరం) జనవరి 04 (తెలంగాణ పత్రిక): బైంసా పట్టణంలోని శ్రీ సరస్వతీ శిశు మందిర్ సుభద్ర నిలయంలో తెలంగాణ ప్రాంత ఉపాధ్యాయ సంఘం(తపస్)- 2025 కాలసూచీలను శనివారం ఆదిలాబాద్ ఎంపీ జి.నగేష్,ముధోల్ శాసనసభ్యులు రామారావు పటేల్ లు ఆవిష్కరించారు. ఈసందర్భంగా ఎంపీ గొడంనగేష్ మాట్లాడుతూ... ఉపాధ్యాయులు విలువలతో కూడిన విద్యను అందించాలని దేశ భవిష్యత్ నిర్మాణంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకం అని అన్నారు. సమాజాన్ని, ప్రజల్ని మంచి వైపు తీసుకెళ్లే గురుతర బాధ్యత ఉపాధ్యాయులపై ఉందని అన్నారు. దేశం కోసం ప్రాణత్యాగం చేసిన జాతీయ నాయకుల గొప్పతనాన్ని నేటి తరాలకు అందించాల్సిన బాధ్యత ఉపాధ్యాయులదేనని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ సుభాష్, డా.దామోదర్ రెడ్డి,హరిస్మరన్ రెడ్డి, తపస్ నాయకులు నవీన్



కుమార్,జి రాజేశ్వర్, నాగాచారి,దేవేందర్, హన్మాండ్లు,గంగాధర్, నరేష్,వెంకట్ రమణ తదితరులు పాల్గొన్నారు.

# బిజెపి పార్టీ నూతన మండల అధ్యక్ష పదవికోసం అభిప్రాయ సేకరణ





పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం:- జనవరి 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబూబాబాద్ జిల్లా, గూడూరు మండల కేంద్రంలో, భారతీయ జనతా పార్టీ మండల సంస్థాగత ఎన్నికల సందర్భంగా, మండల అధ్యక్షుని నియామకం కోసం అభిప్రాయ సేకరణ. మండల ఇన్చార్జి శ్రీనివాస్ తుంపల్లి అభిప్రాయ సేకరణ చేశారు. మండల అధ్యక్ష ఎన్నిక కొరకై ముగ్గురు అభ్యర్థులు పోటీ పడగా, వారి పేర్లను స్వీకరించి, జిల్లా నాయకులకు పరిశీలనకు పంపించారు. సంస్థాగత మార్పును పార్టీ అభివృద్ధికి దోహదపడతాయని, పార్టీలో కార్యకర్తలు ఐక్యమత్యంగా పనిచేసి, పార్టీ అభివృద్ధి కోసం, రానున్న ఎన్నికల్లో విజయం కోసం కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమానికి జిల్లా ఉపాధ్యక్షుడు మేరెడ్డి సురేందర్, చెల్పూరి వెంకన్న, గుగులోత్ రాంబాబు నాయక్, మేరుగు మల్లయ్య గౌడ్, చెల్పూరి శ్రీశైలం, రాసమల్ల వెంకన్న, పడాల నాగరాజు, బత్తుల లక్ష్మణ్, ముదురుకోళ్ల శ్రీనివాస్, కోయటి సైదులు, ముత్యం సురేష్, బూరుగు సాయికుమార్ పాల్గొన్నారు.

# అంబేద్కర్ యువజనసంఘం అధ్యక్షులుగా కత్తి శ్రీను ...

మునగాలప్రతినిధి,జనవరి04(తెలంగాణపత్రిక)మునగాలమండలపరిధిలోనివిజయరాఘవపురంగ్రామంలోఅంబేద్కర్‌యువజనసంఘం నూతనకమిటీనిఅంబేద్కర్‌యువజనసంఘంగౌరవఅధ్యక్షులు,రెమిడాలలింగయ్య,కత్తికోటయ్య,కొత్తపల్లిఅంజయ్యలఆధ్వర్యంలోయువజనసంఘంఅధ్యక్షులుగా కత్తి శ్రీను శుక్రవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షులుగా పగడాల మునేందర్, కత్తి నాగయ్య, సోమపంగు సాయికిరణ్, కార్యదర్శిగా సోమపంగు వినోద్, ప్రధానకార్యదర్శిగా రెమిడాల రాజేష్, సహాయకార్యదర్శిగా కత్తి వెంకన్న, ప్రచార కార్యదర్శిగా తేజ, సంయుక్త కార్యదర్శిగా రేమిడాల రాజు, కోశాధికారిగా కొత్తపల్లి నరసయ్య లను ఎన్నుకోవడం జరిగింది. ఈసందర్భంగా అధ్యక్షులు కత్తి శ్రీను మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన గ్రామ పెద్దలకు సోదరీ సోదరీమణులకు హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేస్తూ, నాకుఇచ్చిన అధ్యక్ష



పదవికి శక్తి వంచన లేకుండా అంబేద్కర్ యువజనసంఘం కొరకు కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో సీమ కమలాకర్, సోమపంగు నాగరాజు, సోమపంగు ఎల్లయ్య, పాతకోట్ల వెంకటేష్, కత్తి పృథ్వీరాజ్, కత్తి వేణు, శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

# ప్రభుత్వ జూనియర్ కళాశాలలో జరిగే ఆశీర్వద సువార్త స్వస్థత సభల గెట్ టూ గెదర్ లో పాంప్లెట్స్ విడుదల

బిషప్ సాల్మాన్ రాజు, రెవ. డా. పి. జాన్ మార్క్, రెవ. బి. జోవహర్ పాల్,రెవ. ఇంజమూరి గాబ్రియేల్, రెవ. డా. జలగం జేమ్స్ సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 0సూర్యాపేట పట్టణ కేంద్రం లోని రెవ. డా. పి. జాన్ మార్క్ డబ్ల్యూ. యం. ఇచర్చ్ నందు సూర్యాపేట జిల్లా పాస్టర్స్ అసోసియేషన్ మరియు బేతెస్థ మినిస్ట్రీస్ వ్యవస్థాపక అధ్యక్షులు బిషప్ దుర్గం ప్రభాకర్ హెప్సిబా లు కన్వీనర్లు గా 2025 జనవరి నెలలో తేది 12,13,14 ఆది, సోమ, మంగళవారం లలో సహోదరులు హ్యారీ గోమ్స్ ప్రసంగికులుగా హ్యారీ గోమ్స్ మినిస్ట్రీస్ వారి ఆశీర్వద సువార్త స్వస్థత సభలు సూర్యాపేట ప్రభుత్వ జూనియర్ కాలేజ్ గ్రౌండ్ నందు జరిగే సభల నిమిత్తం గెట్ టూ గెదర్ మీటింగ్ ఏర్పాటు చేయగా ఈ మిట్టింగ్ లో సూర్యాపేట జిల్లా పాస్టర్స్ పెలోషిఫ్ గౌరవ అధ్యక్షులు, మన్నా చర్చ్ సీనియర్ దైవజనులు బిషప్ సాల్మన్ రాజు, గౌరవ సలహాదారులు రెవ. డా. పి. జాన్ మార్క్, పాస్టర్ బి. జోవహర్



పాల్,రెవ. మిట్టగడుపుల హాజర్య, సూర్యాపేట పట్టణ పాస్టర్స్ పెలోషిఫ్ అధ్యక్షులు అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, నియోజకవర్గం అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. డా ధరవత్ లాకు నాయాక్ లు ప్రార్ధించి విజయవంతం చేయాలనీ పిలుపునిస్తూ పాంప్లెట్స్ ను విడుదల చేశారు. ఈ కార్యక్రమం లో రెవ. డా. రెమడాల రూబెన్,పాస్టర్ జి. బాబు రావు, పాస్టర్ రాజా బాబు,పాస్టర్ వి. పిలిఫ్, రెవ. డా. పంది మార్క్,చివ్వేంల అధ్యక్షులు రెవ.

# కమ్యూనిటీ హాల్ బిల్డింగును పరిశీలించిన పీసీసీ సభ్యులు పెండెం రామానంద్...

నర్సంపేట జనవరి 4( తెలంగాణ పత్రిక ప్రతినిధి)నర్సంపేట పట్టణానికి చెందిన వల్లబ్ నగర్ ఎస్సీ కాలనీలో గత బిఆర్ఎస్ ప్రభుత్వ నిర్లక్ష్యం వల్ల శిధిలా వ్యవస్థకు చేరుకున్న కమ్యూనిటీ బిల్డింగ్ ను నర్సంపేట శాసనసభ్యులు దొంతి మాధవరెడ్డి సూచన మేరకు కమ్యూనిటీ హాల్ బిల్డింగును పరిశీలించిన టీపీసీసీ సభ్యులు పెండెం రామానంద్ .ఈ సందర్భంగా పీసీసీ సభ్యులు పెండెం రామానంద్ గారు మాట్లాడుతూ ఈరోజు మూడో వార్డులోని ఎస్సీ కాలనీలో గత ప్రభుత్వ నిర్లక్ష్యంతో శిథిలమైన కమ్యూనిటీ బిల్డింగ్ పట్టణ వర్క్ ఇన్స్పెక్టర్ శ్రీధర్ తో కలిసి పరిశీలించడం జరిగిందన్నారు. కమ్యూనిటీ బిల్డింగ్ ప్లాస్టిక్, కాంపౌండ్, టాయిలెట్స్, కరెంట్ కు, దాదాపు 15 లక్షల అంచనాతో ఎస్టిమేషన్ వేయించడం జరిగిందని. మిషన్ భగీరథ వల్ల వార్డులో పాడైన రోడ్లను వెంటనే నిర్మాణం చేపట్టాలని మిషన్ భగీరథ ఏఈ గారితో ఫోన్లో మాట్లాడడం జరిగిందని పేర్కొన్నారు. ఎస్సీ కాలనీలో పాడైన రెండు బోరింగ్ పంపులను రిపేర్ చేయించి ప్రజలకు అందుబాటులోకి తీసుకొస్తామని వారు మాట్లాడుతూ అన్నారు..ఈ



కార్యక్రమంలో సీనియర్ నాయకులు బీరం భరత్ రెడ్డి, పట్టణ కాంగ్రెస్ ప్రచార కార్యదర్శులు బిట్ల మనోహర్, జన్ను మురళి, బీరం భాస్కర్ రెడ్డి, మంచినీళ్ల నాగరాజు, అంగోతు బాలు, మంచినీళ్ల కృష్ణమూర్తి, సముద్రాల సదానందం, నాళ్ళం రవికిషన్, తాడబోయిన ప్రశాంత్, గోనెల భాస్కర్, కోమాండ్ల మధు, తప్పేట్ల రాము, సముద్రాల శ్రీనివాస్, వద్నాల అరవింద్, తదితరులు పాల్గొన్నారు.

# వన్ టైం సెటిల్మెంట్...

ఈ అవకాశం జనవరి 31 వరకు పోడిగింపుభీమారం జనవరి 04(తెలంగాణ పత్రిక ):భీమారం మండల కేంద్రం లోని స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా - భీమారం శాఖలో గతంలో రుణాలు తీసుకోని చెల్లించనీ మొండి బకాయి దారులు రిన్ సమాధాన్ - వన్ టైం సెటిల్మెంట్ పథకాన్ని వినియోగించుకోని రుణవిముక్తులు కావాలనీ భీమారం శాఖ కార్యనిర్వహణ అధికారి జి.సుబ్బారెడ్డి తెలిపారు, ఈ వన్ టైం సెటిల్మెంట్ పథకం ఈ నెల 31 వరకు పొడిగించబడిందనీ , అర్హులైన మొండిబకాయి దారులు పూర్తి వివరాల కోరకు నేరుగా బ్యాంకులో సంప్రదించాలనీ, పంట ఋణాలు పోందిన రైతు ఖాతాదారులు సక్రమంగా చెల్లించి రినివల్ చేసుకోవాలనీ తెలిపారు, సంవత్సరం లోపు క్రాప్ లోన్ రినివల్ చేసుకునే రైతులకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అందించే వడ్డీ రాయితీకి అర్హులు అనీ చెప్పి రైతు ఖాతాదారులు బ్యాంకు ల ద్వారా అందించే రుణాల ను సద్వినియోగం చేసుకోని కుటుంబ ఆర్థిక అభివృద్ధి కి తోడ్పడాలనీ వారు పిలుపునిచ్చారు.

# ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం

చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 04 చొప్పదండి అభివృద్ధి ప్రదాత చొప్పదండి నియోజక వర్గ శాసన సభ్యులు డాక్టర్ మేడిపల్లి సత్యం చొప్పదండి పట్టణానికి రూ.56.50 లక్షల రూపాయిలు నిధులు మంజూరు చేసినందుకు గాను చొప్పదండి పట్టణం లోని స్థానిక ఎన్టీఆర్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు నిజానపురం చందు ఆధ్వర్యంలో మేడిపల్లి సత్యం చిత్ర పటానికి పాలాభిషేకం నిర్వహించారు.ఈ కార్యక్రమం లో వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ కొత్తూరి మహేష్, కాంగ్రెస్ జిల్లా ప్రధాన కార్యదర్శి పెరుమండ్ల గంగయ్యగౌడ్, కౌన్సిలర్ కొట్టే అశోక్, నాయకులు ముద్దం తిరుపతి గౌడ్, గుర్రంరాజేందర్ రెడ్డి, వొల్లాల కృష్ణహరి, దూస కైలాసపతి, మావురపు రాములు, మునిగాల సుధాకర్, తొడేటి డేవిడ్, నేరుమట్ల మల్లేశం, చిల్ల ఐలయ్య, నూనె చందు, ఈర్ల స్వామి, గోస్కుల కొమురెల్లి, జాడి రాజు, పెద్ది శ్రీనివాస్, యామ తిరుపతి, మచ్చ రమేష్,గుంటి స్వరూప, పాలూరి



ప్రసాద్, కొట్టే చంద్రయ్య, కనుమల్ల రాజశేఖర్, జహంగీర్, కళ్యానపు శ్రీనివాస్, రజాక్, మస్తాన్, గంగాధర్, గంగారాం, సోమిడి శ్రీనివాస్,విద్యాసాగర్,కాంగ్రెస్నాయకులు,కార్యకర్తలు,ప్రజాప్రతినిధులు,అభిమానులు పాల్గొన్నారు

# తెలంగాణ గ్రామీణ బ్యాంక్ వారి ఆధ్వర్యంలో అవగాహన సదస్సు

**-బ్యాంక్ కల్పిస్తున్న సేవలను వినియెగించుకోవాలని సూచన**

**-సాయి హర్షిత**

కమలాపూర్ తెలంగాణ పత్రిక (జనవరి 4)హనుమకొండ జిల్లా కమలాపూర్ మండల కేంద్రంలోని టీ.జి.బి బ్యాంక్ మేనేజర్ శ్రీమతి సాయి హర్షిత గారి అధ్యక్షతన , తెలంగాణ గ్రామీణ బ్యాంక్ కమలాపూర్ శాఖ ఆధ్వర్యంలో కమలాపూర్ గ్రామ కూడలి వద్ద రోడ్ షో నిర్వహించారు. ఇట్టి రోడ్ షో లో భాగంగా తమ బ్యాంక్ కల్పిస్తున్న ఋణసదుపాయాలు, డిపాసిట్ సేవలు, ఇన్సూరెన్సు సేవలు గురించి వివరించారు. తమ బ్యాంక్ తక్కువ వడ్డీతో ముద్ర లోన్స్, పి.యం.ఎఫ్.యం.ఈ లోన్స్, గృహ రుణాలు, వాహన రుణాలు, బిజినెస్ లోన్స్, విద్యా రుణాలు, మొదలైనవి అందచేస్తున్నామని వాటికి సమర్పించవలసిన డాక్యుమెంట్స్ పత్రాల ను గురించి తెలిపారు , అలాగే డిపాసిట్స్ మీద అధిక వడ్డీ తమ బ్యాంక్ అందజేస్తున్నదని , అలాగే తమ బ్యాంక్ యస్.బి. ఐ లైఫ్



ఇన్సూరెన్స్ సేవలు ,యస్.బి.ఐ జనరల్ ఇన్సూరెన్స్ సేవలు , పి.యం. జె.జె.బి.వై ఇన్సూరెన్సు , పి.యం.యస్.బి. వై ఇన్సూరెన్సు , ఎ పి వై పెన్షన్ సేవలను అందజేస్తున్నదని రోడ్ షోకు వచ్చిన ఖాతాదారులకు, ప్రజలకు వివరించారు. ఈ కార్యక్రమంలో టీ జి బి, ఉప్పల్ బ్రాంచ్ మేనేజర్ డేవిడ్ మహారాజ్ ,హబ్ జమ్మికుంట మేనేజర్ రాము, ప్రాసెసింగ్ అధికారి, బ్యాంక్ సిబ్బంది జాన్ డేవిడ్, మరియు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# అజ్మీర్ దర్గాకు చాదర్ సమర్పణ

జహీరాబాద్ తెలంగాణ పత్రిక ప్రతినిధి (జనవరి 4)అజ్మీర్ దర్గాకు జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల తరుపున చీలపల్లీ మాజీ యం.పి.టి.సి హఫీజ్ గారు చాదర్ సమర్పిస్తున్న శుభ సందర్భంగా ఈకార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జహిరాబాద్ యంపి సురేష్ కుమార్ షేట్కర్ గారు,తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి గారు, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి గారు, మాజీ టి జి ఐ డి సి చైర్మన్ మహ్మద్.తన్వీర్ గారు హాజరయ్యారు.హైదరాబాద్: /అజ్మీర్ దర్గా ఉర్సు సందర్భంగా ప్రతి ఏడాది సమర్పించే 'చాదర్'ను జహీరాబాద్ నియోజకవర్గ ప్రజల తరపున ఝురాసంఘం మండలం చీలపల్లీ గ్రామ మాజీ యం.పి.టి.సి హఫీజ్ గారు శనివారం రోజున హైదరాబాద్ లో జహిరాబాద్ యంపి సురేష్ కుమార్ షేట్కర్,తెలంగాణ రాష్ట్ర సెట్విన్ కార్పొరేషన్ చైర్మన్ యన్.గిరిధర్ రెడ్డి,రాష్ట్ర నాయకులు డా??సిద్దం.ఉజ్వల్ రెడ్డి,మాజీ టి జి ఐ డి సి చైర్మన్ మహ్మద్ తన్వీర్ గార్ల ఆధ్వర్యంలో ముస్లిం మత పెద్దల సమక్షంలో ప్రత్యేక ప్రార్థనలు నిర్వహించి మత పెద్దలకు 'చాదర్' ను అందజేశారు.ఈ కార్యక్రమంలో జహిరాబాద్ నియోజకవర్గ మండల





కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మరియు యూత్ కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు మరియు తదితరులు పాల్గొన్నారు.

# హనుమాన్ దేవాలయం డైరెక్టర్ గా మాచర్ల నరేష్ గౌడ్...

**- దేవస్థానం అభివృద్ధికి నా వంతు కృషి చేస్తానని హామీ.**

హుజురాబాద్ జనవరి 04 (తెలంగాణ పత్రిక)కరీంనగర్ జిల్లా హుజురాబాద్ పట్టణంలోని హనుమాన్ దేవాలయంలో నూతన పాలకవర్గం ఏర్పాటు చేయడం జరిగినది.అలాగే ఈ పాలకవర్గంలో గౌడ సామాజిక వర్గానికి చెందిన మాచర్ల నరేష్ గౌడ్ హనుమాన్ దేవాలయం డైరెక్టర్ గా నియమితులు అయ్యారు.మాచర్ల నరేష్ గౌడ్ మాట్లాడుతూ..హనుమాన్ దేవాలయంలో డైరెక్టర్ గా నియామకం అవ్వడానికి సహకరించిన కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ ప్రణవ్ కి,అలాగే సీనియర్ నాయకులు పత్తి కృష్ణా రెడ్డి,కాజిపేట్ శ్రీనివాస్ సీనియర్ నాయకులందరికి కృతజ్ఞతలు తెలపడం జరిగింది..అలాగే దేవస్థానం అభివృద్ధి కి తన వంతు కృషి చేస్తానని తెలపడం జరిగింది.. ఇట్టి కార్యక్రమం లో గౌడ సంఘం నాయకులు, అలాగే కాంగ్రెస్ పార్టీ పట్టణఅధ్యక్షులు



సొల్లుబాబు,కాంగ్రెస్ నాయకులు,మహిళా కాంగ్రెస్,యూత్ నాయకులు నల్ల సుమన్,ఇప్పకాయల సాగర్(ఈవీఎస్),రంగు శ్రీనివాస్,ఇప్పలపల్లి నరేష్, అరుణ్ శౌరి,రాజశేఖర్, సత్యం,ఇప్పలపల్లి చంద్రశేఖర్(చందు),భీమోజ్ వెంకటాచారి(వెంకట్),మురళి తదితరులు పాల్గొని నరేష్ గౌడ్ కి కు కృతజ్ఞతలు తెలియ జేయడం జరిగినది.

# ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ





గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 4 రాజన్న సిరిసిల్ల జిల్లా గంబీరావుపెట మండలం నర్మాల కోలమద్ది గ్రామాలలో ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులను పంపిణీ చేశారు నర్మల గ్రామానికి చెందిన నిమ్మల మహేష్ గౌడ్ 30000 రూపాయల కొలమద్ది గ్రామానికి చెందిన అగతి లక్ష్మి 25000 రూపాయల చెక్కులను కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు యండి హమీద్ ఆదేశాల మేరకు అందించారు ఈ సందర్భంగా లబ్ధిదారులు మాట్లాడుతూ సహకరించిన మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ ప్రభుత్వ విప్ శాశన సభ్యులు ఆది శ్రీనివాస్ మరియు సిరిసిల్ల నియోజకవర్గ ఇంచార్జి కేకే మహేందర్ రెడ్డి మండల అధ్యక్షులు యండి హమీద్ లకు మరియు కాంగ్రెస్ పార్టీ శ్రేణులకు కృతజ్ఞతలు తెలియజేశారు ఈ కార్యాక్రమంలొ నర్మల గ్రామశాఖ అధ్యక్షులు నిమ్మల మహేష్ గౌడ్ ఉపాధ్యక్షులు మహెందర్ గారితో పాటు ఎయంసి డైరెక్టర్ గెరుగంటి రాజనర్సు జిల్లా నాయకులు తిరుపతి గౌడ్ రాజబోయిన లచ్చయ్య శాత్రవేణి మల్లయ్య రాజభోయిన గొపాల్ ధాశరి సాగర్ కర్రొల్ల చెంద్రం మరేటి రాజశేఖర్ గూని బాలరాజు వేముల అంజాగౌడ్ తోకల రవి చిన్న పిడుగు శ్రీను గుండెల్ని ధర్మయ్య చాత్రబోయిన శీను కె చంద్రయ్య ఈ నర్సింలు పోచయ్య భూపతి మహిపాల్ లతొ పాటు తదితరులు

# రవీంద్ర భారతిలో సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో అవార్డు గ్రహీతలు

మఠంపల్లి, జనవరి4(తెలంగాణ పత్రిక)హైదరాబాద్ రవీంద్రభారతిలో సావిత్రిబాయి పూలే జయంతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలు హుజూర్నగర్ నియోజకవర్గం నుంచి డాక్టర్ నాగేంద్రరావు ఈ ఎస్ ఐ హాస్పిటల్, డాక్టర్. గంపల శిరీష, సాయి లక్ష్మి ఈ పంచాయతీ కంప్యూటర్ ఆపరేటర్, సావిత్రిబాయి పూలే అవార్డు గ్రహీతలు.కు నిర్వహణ కమిటీ విన్నపం ఒక పోరాటం వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షురాలు చీకూరి లీలావతి మాట్లాడుతూ సావిత్రిబాయికి భారతరత్న ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు అదేవిధంగా బీసీ బడుగు బలహీన వర్గాల నిరుపేద ఆడపిల్లలు ప్రభుత్వ స్కూళ్లలో చదువుతున్నారు వారి ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకొని అవసరానికి అవసరమైన ఆర్గానిక్ పాడ్స్ని అందించాలని విద్యార్థుల ఆరోగ్యం మంచి గా ఉంటేనే విద్యను అభ్యసించగలుగుతారు సావిత్రిబాయి పూలే కల





నెరవేరుతుంది. రాష్ట్ర ప్రభుత్వం సేవా దృక్పథం చేసే ఎన్ జి ఓ లకి ఒక ఎమ్మెల్సీ ప్రకటించాలి చీకూరి.లీలావతి సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరారు ఈ కార్యక్రమంలో కల్పనా దత్త, సావిత్రిబాయి పూలే ఫౌండేషన్ అధ్యక్షులు మీనం గోపి, చైర్మన్ పరమేశ్వరి, నికిత తదితరులు పాల్గొన్నారు.

# మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలి

**-జాబ్ మేళా పోస్టర్ల ఆవిష్కరణ.**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**

ఏటూరునాగారం (ములుగు) జనవరి04 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:జిల్లా గ్రామీణాభివృద్ధి - ఈజీ ఎం ఎం హైదరాబాద్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. తెలుపుతూ శనివారం కలెక్టర్ తన ఛాంబర్లో జాబ్ మేళా పోస్టర్లను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రసిద్ధిగాంచిన 50 ప్రైవేటు కంపెనీల నుండి ఈనెల 7న పి ఎస్ ఆర్ గార్డెన్స్ చల్వాయి నందు నిర్వహిస్తున్న మెగా జాబ్ మేళాకు నిరుద్యోగ యువతీ యువకులు హాజరై వివిధ కంపెనీ లలో ఉద్యోగం పొంది విధంగా, మెగా జాబ్ మేళా సద్వినియోగం చేసుకోవాలని ఆయన కోరారు.ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ స్థానిక



సంస్థలు ఇంచార్జ్ ఎం. సంపత్ రావు, కలెక్టరేట్ ఏవో రాజ్ కుమార్, డిపిఆర్ఓ రఫిక్, డిపిఎం ఏ.సతీష్ తదితరులు పాల్గొన్నారు.

# వైద్య ఆరోగ్య రంగంపై సీఎం రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారు

నూతన అంబులెన్స్ సేవలను ప్రారంభించిన ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ పెద్ద గూడూరు/ కొత్తగూడ/ గంగారం జనవరి 4. (తెలంగాణ పత్రిక ప్రతినిధి):- మహబుబాబాద్ జిల్లా, గూడూరు మండలానికి అత్యాధునిక సౌకర్యాలతో రూపొందించిన, నూతన 108,102 అంబులెన్స్ సేవలను జెండా ఊపి ప్రారంభించిన, మహబూబాబాద్ నియోజకవర్గం ఎమ్మెల్యే డాక్టర్ భూక్యా మురళీ నాయక్. అనంతరం ఎమ్మెల్యే కు వైద్య అధికారులు శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డాక్టర్ భూక్య మురళీ నాయక్ మాట్లాడుతూ... పేద ప్రజలకు మరింత ఆరోగ్య సేవలు అందించడానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రత్యేక దృష్టి సారించారని అన్నారు. మారుమూల ప్రాంతంలోని ప్రజలకు ఆరోగ్య సేవలు అందించడానికి, ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటుందని ఎమ్మెల్యే డాక్టర్ మురళీ నాయక్ అన్నారు. ఈ ఈ సందర్భంగా వైద్య శాఖ మంత్రి దామోదర్ రాజనర్సింహ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రోడ్డు ప్రమాదాలు, ఇతర ప్రమాదాలు జరిగినప్పుడు క్షతగాత్రులను ఆసుపత్రులకు



చేర్చేందుకు, 108 వాహనాలను ఏర్పాటు చేయడం జరిగిందని అన్నారు. గర్భిణులు, బాలింతలు వైద్య సేవల కోసం ప్రైవేట్ వాహనాలను ఆశ్రయించకుండా, 102 (అమ్మ వాహనం) అంబులెన్స్ సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.

# పది ఎకరాల లోపు రైతులకే రైతు భరోసా ఇవ్వాలి



మునగాల – ప్రతినిధి, జనవరి 4, (తెలంగాణ పత్రిక )తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల హామీల్లో ఇచ్చిన రైతు భరోసా కార్యక్రమం ఈ జనవరి 14 నుంచి అమలు చేసే కార్యక్రమంలో భాగంగా 10 ఎకరాల్లోపు ఉన్న రైతులకే భరోసా ఇవ్వాలని మండల పరిధిలోని నరసింహపురం గ్రామానికి చెందిన సామాజిక ఉద్యమకారులు డాక్టర్ వేమూరి సత్యనారాయణ ఎక్స్ వేదికగా సీఎం రేవంత్ రెడ్డికి శనివారం ట్వీట్ చేశారు. ఈ సందర్భంగా సత్యనారాయణ మాట్లాడుతూ బీడు భూములు వందల ఎకరాల ఉన్నవారికి భూస్వాములకు ఐటి చెల్లించే వారికి శ్రీమంతులకు ఈ పథకం అమలు చేస్తే ఖజానాకు భారం పడుతుందని కాబట్టి ఈ పథకాన్ని వారికి నిలిపివేసి. నిరుపేదలకు రైతు కూలీలకు వారి సంక్షేమానికి. ఉపయోగించి వారిని ఆదుకోవాలని అలాగే కౌలు రైతులకు న్యాయం చేసే విధంగా ప్రభుత్వం చొరవ తీసుకోవాలన్నారు. వివిధ కారణాలవల్ల రుణమాఫీ కానీ రైతులకు రుణమాఫీ వర్తింపజేయాలని, వృద్ధులకు, వికలాంగులకు పెన్షన్ల పెంపుదల చేసి వారికి అండగా నిలవాలని మహిళలకు రు. 2500 పథకాన్ని తక్షణమే అమలు చేయాలని సీఎం రేవంత్ రెడ్డిని కోరినట్లు ఒక ప్రకటనలో సత్యనారాయణ తెలిపారు.

# ఇందిరమ్మ ఇండ్లు రాజకీయాలకు అతీతంగా లబ్ధిదారుల ఎంపిక జరగాలి




-బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్

గంభీరావుపేట తెలంగాణ పత్రిక జనవరి 4 రాజన్న సిరిసిల్ల జిల్లా గంభీరావుపేట మండల బిజెపి కిసాన్ మోర్చా మండల అధ్యక్షులు కోడె రమేష్ పత్రిక ప్రకటన ద్వారా తెలియజేస్తూ మండల ప్రజలకు అర్హులైన పేదలందరికీ ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేయాలని గంభీరావుపేట బిజెపి కిసాన్ మోర్చ మండల మండల అధ్యక్షులు కోడె రమేష్ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.శనివారం మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల కోసం ప్రజలు ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నారని ప్రభుత్వం పేద ప్రజలకు ఇచ్చిన హామీలో భాగంగా ఇల్లు లేని పేదలందరికీ సొంతింటి కల నెరవేర్చాలని కోరారు ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక రాజకీయాలకు అతీతంగా సర్వే చేసి నియోజకవర్గానికి అర్హులైన వారందరికీ కేటాయించాలని డిమాండ్ చేస్తూ ఇండ్ల నిర్మాణం పారదర్శకంగా జరిగేలా చూడాలన్నారు ఉమ్మడి రాష్ట్రంలో నిర్మించిన ఇందిరమ్మ ఇండ్ల కు నేటికీ బిల్లులు రాలేదని ప్రభుత్వం వెంటనే పాత బకాయిలను కూడా విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఇంటి స్థలం లేని పేదవారికి ప్రభుత్వం తక్షణమే భూమి కొనుగోలు చేసి ఇందిరమ్మ ఇల్లు కట్టించి ఇచ్చి నిరుపేదలను ఆదుకోవాలన్నారు కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన హామీలన్నింటిని వెంటనే అమలు చేయాలని ప్రభుత్వాన్ని కోరారు

# వ్యర్థాలా వాసనతో అల్లాడుతున్న ప్రజలు

**-పట్టించుకోని అధికారులు**



మఠంపల్లి, జనవరి4(తెలంగాణ పత్రిక)సూర్యాపేట జిల్లా మండల కేంద్రమైన మఠంపల్లి నుండి రఘునాథపాలెం వెళ్లే రహదారి పక్కన గ్రామపంచాయతీ వారు గ్రామంలోని వ్యర్థాలను పడవేస్తుండడంతో పాదచారులు, వాహనదారులు తీవ్రఇబ్బందులు పడుతున్నారు. గతపాలకవర్గం డంపింగ్ యార్డు ఏర్పాటు చేసినప్పటికి పంచాయతీ కార్యదర్శి, సిబ్బంది నిర్లక్ష్యం వల్ల ప్రధానరహదారి పక్కన వ్యర్థలు వేస్తున్నారు. ఈసమస్యను పంచాయతీ కార్యదర్శి దృష్టికి తెచ్చినప్పటికి ఆమె స్పందించిన దాఖలాలు లేవనే విమర్శలు వినిపిస్తున్నాయి. ఇప్పటికైనా ఉన్నతాదికారులు స్పందించి సమస్య పరిష్కారం కోసం కృషిచేయాలని ప్రజలు కోరుతున్నారు.

# వెల్గనూరు గ్రామంలో యువకుడు మృతి



తెలంగాణ పత్రిక జనవరి 4 దండేపల్లి దండేపల్లి మండలంలోని వెల్గానూర్ గ్రామానికి చెందిన మెండే మహేష్ (25) వ్యక్తిగత సమస్యల కారణంగా గడ్డి మందు తాగినట్లు స్థానికులు తెలిపారు. కుటుంభకులు విషయం తెలుసుకొని వెంటనే మంచిర్యాల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం మంచిర్యాల నుండి కరీంనగర్ తీసుకు వెళుతుండగా మార్గమధ్యంలో శనివారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు,,

# ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధికి చర్యలు:ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్....

**-శివరాత్రి నాటికి ఆలయ విస్తరణ, అభివృద్ధి పనులు ప్రారంభించాలి**

**-భక్తులకు వేగంగా దర్శనం, మంచి వసతి, ఆహ్లాదకరమైన వాతావరణం కల్పనకు కృషి**

**-అంబేద్కర్ జంక్షన్ వద్ద కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు**






వేములవాడ ఆలయ అభివృద్ధి పై రివ్యూ నిర్వహించిన ప్రభుత్వ విప్సిరిసిల్ల, జనవరి04,(తెలంగాణ పత్రిక)రాజన్న సిరిసిల్ల జిల్లా ఆధ్యాత్మిక పట్టణంగా వేములవాడ అభివృద్ధి అయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ అన్నారు.శనివారం సమీకృత జిల్లా కలెక్టరేట్ లోని మిని సమావేశ మందిరంలో ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ , జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ లతో కలిసి వేములవాడ ఆలయ అభివృద్ధి పై సంబంధిత అధికారులతో రివ్యూ నిర్వహించారు.బద్ది పోచమ్మ ఆలయం రిన్నోవేషన్ పనులు, శివార్చన వేదిక నిర్మాణం, గుడి చెరువు మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి, వేములవాడ– కోరుట్ల, వేములవాడ వట్టెమ్లా రోడ్డు విస్తరణ పనులు, మూడవ బ్రిడ్జి నుంచి రాజేశ్వర స్వామి దేవాలయానికి రోడ్డు విస్తరణ పనులు, భక్తులకు ఆధునిక వస్తువుల కల్పన, అన్నదానం భవన్ నిర్మాణం, అంబేద్కర్ జంక్షన్, జయవరం లేఔట్ అభివృద్ధి వంటి సుమారు 199.49 కోట్ల విలువ గల పనులపై ప్రభుత్వ విప్ సమీక్షించి పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ, ఆలయ కార్యాలయంలో సామాగ్రి ఫర్నిచర్ కొనుగోలు చేయమని సంవత్సరం క్రితం ఆదేశాలు జారీ చేసినప్పటికీ ఇప్పటి వరకు చేయలేదని ఆయన ఆలయ అధికారుల పై మండిపడ్డారు. సంక్రాంతి నాటికి అన్నదాన భోజన హాల్, సమావేశ మందిరంలో నూతన ఫర్నీచర్ అందుబాటులో తీసుకుని రావాలని అన్నారు. ఆలయం వద్ద భక్తుల వసతి కోసం సూట్ రూమ్ నిర్మాణానికి చర్యలు తీసుకోవాలని అన్నారు. భక్తుల వసతి దగ్గర పారిశుధ్య నిర్వహణ పై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, దోమలు వంటి సమస్యలు రాకుండా రెగ్యులర్ ఫాగ్గింగ్ జరగాలని అన్నారు. బద్ది పోచమ్మ ఆలయం వద్ద బోనాలు, పట్నాల మండపాలు, వేయిటింగ్ హాల్ నిర్మాణానికి 39 గుంటల భూమి సేకరించామని, 9 కోట్ల 90 లక్షలతో చేపట్టిన బద్ది పోచమ్మ రిన్నోవేషన్ పనులు త్వరితగతిన చేపట్టి పూర్తి చేయాలని అధికారులకు సూచించారు. గుడి చెరువు విస్తరణ కోసం 34 ఎకరాల పట్టా భూమి సేకరించామని, 12 కోట్లతో గుడి చెరువు మిని ట్యాంక్ బండ్ అభివృద్ధి, ఫ్యామిలీ థియేటర్, విగ్రహం, నీటి సరఫరా, విద్యుత్ ,ల్యాండ్ స్కేపింగ్, వాకింగ్ ట్రాక్ పనులు శివరాత్రి కు ముందు ప్రారంభం కావాలని అన్నారు. ఒక తీరం వైపు భక్తులు స్నానం చేసేందుకు వీలుగా ఏర్పాట్లు ఉండాలని, అక్కడ బోటింగ్ సౌకర్యం కూడా మరో తీరం వైపు ఉండే విధంగా మినీ ట్యాంక్ బండ్ అభివృద్ధి జరగాలని అన్నారు. అంబేద్కర్ జంక్షన్ వద్ద చేపట్టిన అభివృద్ధి పనులను కొనసాగించి త్వరితగతిన పూర్తి చేయాలని, అక్కడ అంబేద్కర్కాంస్య విగ్రహం ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని అన్నారు. శివార్చన వేదిక వద్ద అవసరమైన సామాగ్రి, ఇతర పనులు పూర్తిచేయాలని అన్నారు. వేములవాడ– కోరుట్ల, వేములవాడ –వట్టేమ్ల కు 9 కోట్ల 95 లక్షలతో చేపట్టిన 100 ఫీట్ల రోడ్డు విస్తరణ పనులు శివరాత్రి నాటికి పూర్తి కావాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు. మూల వాగు బ్రిడ్జి నుంచి దేవాలయం వరకు రోడ్డు విస్తరణ పనులు సకాలంలో పూర్తి కావాలని అన్నారు. ఆలయ విస్తరణ కు సంబంధించి డి.పి.ఆర్ పనులు నెలాఖరు నాటికి, అన్నదాన సత్ర భవన నిర్మాణానికి సంబంధించిన ప్రతిపాదనలు వెంటనే అందించాలని అన్నారు. వేములవాడ ఆధ్యాత్మిక శోభ తీసుకుని వచ్చేందుకు వీలుగా ఆలయం బయట ఉన్న గుడి చెరువు అభివృద్ధి, బద్దె పోచమ్మ, రోడ్డు విస్తరణ పనులు, జంక్షన్ అభివృద్ధి వంటి పనులు శివరాత్రి లోపు ప్రారంభం కావాలని, ఆలయం లోపల విస్తరణ పనులు శివరాత్రి తర్వాత ప్రారంభించేలా ప్రణాళిక తయారు చేయాలని ప్రభుత్వ విప్ ఆదేశించారు.జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ మాట్లాడుతూ, వేములవాడ దేవాలయం సంబంధించి సమావేశ మందిరం, భోజన హాల్ లో అవసరమైన ఫర్నిచర్ కు వెంటనే షార్ట్ టెండర్ పిలిచి 3 రోజులలో కొనుగోలు చేయాలని కలెక్టర్ ఆదేశించారు. రెండు నెలల కాలంలో గుడి చెరువు దగ్గర చేపట్టిన అభివృద్ధి పనులను పూర్తి చేయాలని కలెక్టర్ సూచించారు.ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ ఖీమ్యా నాయక్, వేములవాడ ఆర్డిఓ రాజేశ్వర్, ఆర్ అండ్ బి, ఇరిగేషన్, వేములవాడ దేవస్థానం అధికారులు సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు...

**రోడ్డు భద్రత ప్రమాణాలపై విస్తృత ప్రచారం కల్పించాలి**

**-జిల్లా హెడ్ క్వార్టర్ లో పిల్లలచే రోడ్డు భద్రతా ప్రమాణాల పై భారీ ర్యాలీ**

**-గురుకులాలో పిల్లలకు అందించే ఆహార నాణ్యత పై తనిఖీలు నిర్వహించాలి**

**-రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన పై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్**






సిరిసిల్ల, జనవరి 04,(తెలంగాణ పత్రిక)రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రత మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం రాష్ట్ర బీసీ, రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ హైదరాబాద్ నుంచి రోడ్లు భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణ పై జిల్లా కలెక్టర్లు, ఎస్పీ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ సందర్భంగా మంత్రి పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని నేడు రొడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల పై వేడుకలను ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రొడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత విద్యార్థులచే ప్రతి జిల్లా , మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్%ఽ% బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రొడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రొడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని అన్నారు. భారీ తుఫాన్లు, వరదలు, రోగాల వల్ల పోయే ప్రాణాల కంటే ప్రమాదంలో అధికంగా ప్రాణాలు కోల్పోతున్నామని, రొడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రొడ్డు భద్రతా ప్రమాణాలను పిల్లల సిలబస్ లో కూడా పెట్టెలా చూస్తామని అన్నారు. రోడ్డు భద్రత నియమాలను పాటించని వారి లైసెన్స్ రద్దు చేసి భవిష్యత్తులో జారీ చేసేందుకు వీలు లేకుండా సాఫ్ట్వేర్ రూపొందించేందుకు ప్రయత్నిస్తున్నామని, ప్రతి ఒక్కరు నిబంధనలు పాటించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు దొడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలలో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలలో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహర నాణ్యతను కలెక్టర్లు , ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, ఆహర సరఫరా చేసే కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రొడ్డు ప్రమాదాలలో 75% డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనల పై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్ల పై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దిని పై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్ సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్.ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ సమావేశంలో జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ, ఎస్పీ అఖిల్ మహాజన్, అదనపు కలెక్టర్ కియ్యా నాయక్, ట్రాన్స్పోర్ట్ ఆఫీసర్ లక్ష్మణ్, ఈఈ పి.అర్. సుదర్శన్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ, రవాణా శాఖ అధికారులు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ఇందిరమ్మ ఇళ్ల సర్వేను నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలి.

**-ఇందిరమ్మ ఇళ్ల సర్వే ప్రగతి పై సమీక్షించిన..**

**-జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.**



ఏటూరునాగారం జనవరి04 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల సర్వేను అత్యంత పారదర్శకంగా నిర్వహించి నిర్దిష్ట గడువులోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఇందిరమ్మ ఇళ్ల సర్వే పురోగతిని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలసి సమీక్షించి త్వరితగతిన పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల పథకం ద్వారా అర్హులైన లబ్ధిదారులకు లబ్ధి చేకూర్చేందుకు మొబైల్ యాప్ సర్వేను పకడ్బందీగా నిర్వహించాలన్నారు. ఎలాంటి పొరపాట్లకు తావు లేకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. క్షేత్రస్థాయిలో ఇబ్బందులు, ఇప్పటివరకు సేకరించిన వివరాలను ఆన్లైన్లో అప్లోడ్ చేసిన వివరాల గురించి అధికారులతో తెలుసుకున్నారు. వివరాలను పరిశీలించి అధికారులకు పలు సూచనలు ఇచ్చారు. తక్కువగా ఇందిరమ్మ ఇళ్ల సర్వే నమోదులో వెనుకంజలో ఉన్న మండలాల ప్రత్యేక అధికారులు ప్రత్యేక శ్రద్ధ తీసుకుని త్వరగా పూర్తి అయ్యేలా చూడాలని కలెక్టర్ ఆదేశించారు. అన్ని గ్రామస్థాయిలో పెండింగ్లో ఉన్న దరఖాస్తులను పూర్తి చేయాలన్నారు. పీఎం ఆవాస్ యాప్లో సర్వేయ ర్లు ప్రభుత్వ మార్గదర్శకాలను అనుసరించి తప్పిదాలకు తావులేకుండా వివరాలను సేకరించి ఇందిరమ్మ యాప్లో లాగిన్ అయ్యి వివరాలను పక్కాగా నమోదు చేయాలన్నారు. నిర్ణీత గడువులోగా సర్వేను పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. అంతకుముందు మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అమలు తీరు క్లస్టర్ల వారిగా పని దినాలు, చేపడుతున్న పనులు, తదితర అంశాల పై కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు, ఆర్డీఓ, మండల ప్రత్యేక అధికారులు, ఎపిడి, ఎంపిడిఓ లు, ఎం పి ఓ,లతో సమగ్రంగా సమీక్షించారు.ఈ సందర్భంగా కలెక్టర్ నర్సరీలు, వనమహోత్సవం, తదితర అంశాల పై అన్ని మండలాల ఎంపిడిఓ లు ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను అడిగి తెలుసుకున్నారు.

మహాత్మా గాంధీ జాతీయ ఉపాధి హామీ పథకం కింద నిర్దేశించిన లక్ష్యాలను గడువు లోగా పూర్తి చేయాలనీ ఆదేశించారు. జిల్లాలో మహిళా సంఘాలకు బ్యాంకు లింకేజి, శ్రీనిధి ద్వారా అర్హత కలిగిన సంఘాలకు రుణాలనువచ్చే జనవరి 31 లోగా టార్గెట్ ప్రకారం రుణాలను పంపిణీ చేపట్టాలని తెలిపారు. లక్ష్యానికి అనుగుణంగా పంపిణీ చేయాలని తెలిపారు. అదే విధంగా రుణాల పంపిణీ తో పాటు రికవరీ వంద శాతం చేయాలని తెలిపారు.క్షేత్ర స్థాయి సిబ్బందితో సమీక్షించాలని, రికవరుల పై ప్రత్యేక శ్రద్ధ కనబరాచాలని తెలిపారు. ఈ సందర్భంగా ఆయా మండలాల్లో సాధించిన లక్ష్యాల ను పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ద్వారా వివరించారు.ఈ సమావేశం లో ఆర్డీఓ వెంకటేష్, ఎల్డిఎం, ఏ పి డి, మండల ప్రత్యేక అధికారులు, తహశీల్దార్లు, ఎంపిడి ఓ లు, ఎం పి ఓ లు, ఏ పి ఓ లు, ఏ పి ఎంలు, సి సి లు, ఎస్ బి ఎం, టి ఎ లు, తదితరులు పాల్గొన్నారు.

# జగిత్యాల ఎమ్మెల్యే ని కలిసిన టిఎస్ఆర్టిసి సంఘం సభ్యులు



జనవరి 4 (తెలంగాణ పత్రిక) జగిత్యాల పట్టణం జగిత్యాల ఎమ్మెల్యే క్వార్టర్స్ లో టిఎస్ఆర్టిసి రిటైర్డ్ ఉద్యోగుల సంఘం తరఫున ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ కి నూతన సంవత్సర శుభాకాంక్షలు తెలిపారు.అనంతరం 2025 టి ఎస్ ఆర్ టి సి రిటైర్డ్ ఉద్యోగుల సంఘండైరీ ఆవిష్కరించిన జగిత్యాల ఎమ్మెల్యే.అనంతరం సంఘం స్థలం కేటాయించడం గురించి వినతి పత్రాన్ని అందజేశారు.ఈ కార్యక్రమంలో అధ్యక్షులు కంటాల రవీందర్, కార్యదర్శి కస్తూరి సత్తయ్య, మరియు సంఘం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మెగా ఇంజనీరింగ్ కంపెనీలో చోరి

చొప్పదండి, తెలంగాణ పత్రిక, జనవరి 04 మండల పరిధిలోని గుమ్లాపూర్ గ్రామ శివారులో గల మెగా ఇంజనీరింగ్ మరియు ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ లిమిటెడ్ కంపెనీలో రూ. 21,54,000/- విలువ గల సింగిల్ కోర్ రాగి వైర్లు, రాగి బస్ బార్లు ఎవరో గుర్తు తెలియని వ్యక్తులు దొంగలించడం జరిగినది.ఇట్టి ఇషయం శనివారం ఎలక్ట్రో మెకానికల్ మేనేజర్ నేనావత్ గోపాల్ ఫిర్యాదు మేరకు చొప్పదండి పోలీస్ స్టేషన్ సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ గొల్లపల్లి అనూష కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

# మాయమైన హుజూర్ నగర్ ఫుట్ పాత్







**- మున్సిపాలిటీ స్థలాన్ని తమ సొంత జాగీరులా అనుభవిస్తూ వ్యాపారాలు**

**- పట్టించుకోని మున్సిపల్ అధికారులు**

**- కరెంటు మీటర్లు ఇచ్చి మరీ కబ్జాలను ప్రోత్సహిస్తున్న విద్యుత్ శాఖాధికారులు**

సూర్యాపేట జిల్లా బ్యూరో తెలంగాణ పత్రిక జనవరి 04సూర్యాపేట జిల్లా హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో ఫుట్ పాత్ ఆక్రమణ వల్ల ప్రజల రాక పోకలకు తీవ్ర అంతరాయం కలుగుతోంది. నియోజకవర్గ కేంద్రమైన హుజూర్ నగర్లో అనేక షాపింగ్ కాంప్లెక్స్ లకు అసలు పార్కింగ్ సౌకర్యమే లేకపోవడం, ఫుట్ పాత్ యదేచ్ఛగా ఆక్రమణ జరగడం, వినియోగదారులు రోడ్డుకు ఇరువైపులా తమ టూ వీలర్స్ పార్కింగ్ చేయడం వల్ల నిత్యం ట్రాఫిక్ సమస్యలతో తరచూ ప్రమాదాలతో పాదచారులు,వాహన దారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు.హుజూర్ నగర్ నియోజకవర్గ కేంద్రంలో మెయిన్ రోడ్డుకు ఇరువైపులా ఉన్న వ్యాపారులు ఫుట్ పాత్ లను ఆక్రమించి తమ వస్తు సామగ్రిని బోర్డులను ఫుట్ పాత్ పైన పెట్టుకొని మున్సిపాలిటీ స్థలాన్ని తమ సొంత జాగీరులా అనుభవిస్తూ వ్యాపారాలు సాగించడంతో ట్రాఫిక్ సమస్యలతో ప్రయాణికులు నానా అవస్థలు పడుతున్నారు హుజూర్ నగర్ పట్టణంలోని కొత్త బస్ స్టాండ్, ఇందిరా చౌక్, పబ్లిక్ క్లబ్, కోర్టు, పోలీస్ స్టేషన్, పోస్ట్ ఆఫీస్, పాత బస్ స్టాండ్, ఉస్మానియా మస్జీద్ కాంప్లెక్స్ తో పాటు లింగగిరి రోడ్డులో 90% వరకు ఫుట్ పాత్ లను ఆక్రమించి యదేచ్ఛగా వ్యాపారాలు కొనసాగిస్తున్నారు. దీంతో ఉదయం, సాయంత్రం వేళల్లో రోడ్లపై ట్రాఫిక్ కిక్కిరిసిపోయి స్కూల్ విద్యార్థులు, ఉద్యోగస్తులు,సామాన్య ప్రజల బాధ వర్ణనాతీతం. స్థానిక ప్రజా ప్రతినిధుల అండదండల తోనే ఫుట్ పాత్ వ్యాపారాలు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతున్నాయని విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. కబ్జా దారులు ప్రభుత్వ స్థలం ఆక్రమించి దర్జాగా ఫుట్ పాత్ వ్యాపారాలు చేసుకుంటున్నా మున్సిపల్ అధికారులు మాత్రం అటువైపు కన్నెత్తి చూడటం లేదని ప్రజలు మండిపడుతున్నారు. ఫుట్ పాత్ లపై వెలుస్తున్న అక్రమ షెడ్ల నిర్మాణాలకు సక్రమ విద్యుత్ మీటర్లు ఎలా ఇస్తారని విద్యుత్ శాఖా అధికారులపై స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఫుట్ పాత్ లపై రాత్రికి రాత్రే పుట్టుకొస్తున్న అక్రమ షెడ్ల ప్రారంభోత్సవాలకు ప్రజా ప్రతినిధులు హాజరు కావడం ఎంతవరకు సమంజసమని పలువురు ప్రశ్నిస్తున్నారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి ఫుట్ పాత్ వ్యాపారాల కట్టడికి తగిన చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు

# ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందంజలో నిలపాలి

**- ఐసిడిఎస్ సిబ్బంది అందరూ క్షేత్రస్థాయి లో అంకితభావంతో లబ్దిదారులకు నాణ్యమైన సేవలు అందించి**

**- జిల్లా సంక్షేమ అధికారిణి కూచన శిరీష.**





ఏటూరునాగారం(ములుగు) జనవరి04 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యూరో:ములుగు జిల్లా కేంద్రం లోని జిల్లా సంక్షేమ శాఖ కార్యాలయం లో జిల్లాలోని 4 ఐసిడిఎస్ ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది, ఐటి వింగ్ జిల్లా కోఆర్డినేటర్ మరియు పోషణ్ అభియాన్ సిబ్బందితో ఐసిడిఎస్ ద్వారా జిల్లాలో జరుగుతున్న వివిధ కార్యక్రమాలపై సమీక్షా సమావేశము నిర్వహించారు. ఈ సందర్భంగా గతనెల నిర్వహించిన సమీక్షా సమావేశంలో తీసుకున్న నిర్ణయాలు వాటి అమలు స్థితిగతులను పరిశీలించారు. అనంతరం జిల్లా సంక్షేమ అధికారిణి కే. శిరీష మాట్లాడుతూ రాష్ట్ర స్థాయిలో ఐసిడిఎస్ సేవలను మరింత పటిష్టంగా అమలుచేయడం పై మహిళాభివృద్ధి శిశు సంక్షేమ శాఖ మంత్రి దనసరి అనసూయ (సీతక్క) రాష్ట్ర స్థాయి లో సమీక్షా సమావేశంను నిర్వహించారని తెలిపారు. ఎలాంటి లోటుపాట్లు లేకుండా లబ్దిదారులకు ఐసిడిఎస్ ద్వారా సమగ్రమైన సేవలను ఎలా అందించాలని అన్ని జిల్లాల జిల్లా సంక్షేమ అదికారులకు దిశా నిర్దేశం చేశారని తెలిపారు. అందులో భాగంగానే జిల్లాలో ఈ సమీక్షా సమావేశాన్ని నిర్వహించడం జరిగిందని అన్నారు. లబ్దిదారులకు సకాలంలో నాణ్యమైన సేవలు అందాలంటే జిల్లాలో ఉన్న సీడీపీవో లు మరియు వివిధ సెక్టార్ల సూపర్వైజర్లు, పోషణ్ అభియాన్ సిబ్బంది మరియు కార్యాలయ సిబ్బంది అందరు సమన్వయముతొ పని చేయాలని సూచించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో గర్భిణీలు, బాలింతలు మరియు 3 నుండి 6 సం.ల లోపు వయస్సున్న పిల్లలు అందరూ ప్రతీ రోజు అంగన్వాడీ కేంద్రానికి హాజరయ్యేలా చూడాలని, లబ్దిదారులకు అక్కడే నాణ్యమైన పౌష్టికాహార%శీ% అందించాలని సూచించారు. 3 నుండి 6 సం.ల వయస్సున్న పిల్లలకు కార్పోరేట్ కీ దీటుగా తెలంగాణ ప్రభుత్వం ప్రత్యేక చొరవతో అమ్మ మాట %-% అంగన్వాడీ బాట అనే వినూత్న కార్యక్రమానికి శ్రీకారం చుట్టడం జరిగిందని, దాన్ని పూర్తి స్థాయిలో విజయవంతం చేసేందుకు జిల్లాలోని అంగన్వాడీ టీచర్లకు ప్రత్యేక శిక్షణను కూడా అందించడం జరిగిందని గుర్తుచేశారు. కావున ఈ అంగన్వాడీ కేంద్రాలకు హాజరయ్యే 3 నుండి 6 సం.ల వయస్సున్న చిన్నారులకు తప్పనిసరిగా ఆట పాటలతో కూడిన పూర్వప్రాథమిక విద్యను అందించాలని సూచించారు. అలాగే మన శాఖ ద్వారా లబ్దిదారులకు అందించే వివిధ రకాల సేవలను ఎప్పటికప్పుడు ఆన్లైన్ లో నమోదు చేసి వాటిని నిరంతరం సులభరీతిలో పర్యవేక్షించేలా వివిధ యాప్ లను ప్రారంభించడం జరిగిందని ఈ కార్యక్రమాన్ని కూడా విజయవంతంగా నిర్వహించేందుకు అంగన్వాడీ టీచర్లకు అందరికీ స్మార్ట్ ఫోన్ లు కూడా అందించడం జరిగిందని అన్నారు. కాగా అంగన్వాడీ టీచర్లు తమ అంగన్వాడీ కేంద్రాల ద్వారా లబ్ది దారుల నమోదు, వారి హాజరు, వారికి అందిస్తున్న సేవలకు సంబందించిన వివిధ వివరాలను పోషణ్ ట్రాకర్ యాప్ లలో విధిగా నమోదు చేసేలా సెక్టార్ స్థాయి లో సూపర్వైజర్లు, ప్రాజెక్టు స్థాయి లో సీడీపీవో నిరంతరం పర్యవేక్షి%శీ%చాలని సూచించారు. ఏమైనా సాంకేతిక సమస్యలు ఉంటే ప్రతీ ప్రాజెక్టు కుఅందుబాటులో ఉన్న పోషణ్ అభియాన్ సిబ్బంది సేవలను వినియోగి%శీ%చుకోవాలని సూచించారు. కావున, క్షేత్రస్థాయి నుండి జిల్లా స్థాయి వరకు ఉన్న అధికార యంత్రాంగం అందరూ అంకితభావంతొ మరియు సమన్వయము తో పనిచేసి మన జిల్లా కలెక్టర్ దివాకర మార్గదర్శకత్వం లో మన మంత్రి దనసరి అనసూయ (సీతక్క) ఆలోచనలకు అనుగుణంగా మన ములుగు జిల్లాను అన్ని అంశాల్లో ముందజలో ఉంచేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో ములుగు, తాడ్వాయి, ఏటూరునాగారం, వెంకటాపురం ప్రాజెక్టుల పరిధిలోని అన్ని సెక్టార్ల సూపర్వైజర్లు, జిల్లా ఐసిడిఎస్ ప్రాజెక్టు ఆఫీస్ లో పనిచేయుచున్న కార్యాలయ సిబ్బంది,ఐటి వింగ్ జిల్లా కోఆర్డినేటర్ మరియు పోషణ్ అభియాన్ సిబ్బందితో తదితరులు పాల్గొన్నారు.

# రోడ్డు ప్రమాదాల నియంత్రణకు పటిష్ట చర్యలు...

**- రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్.**

**- రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహనపై జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి పొన్నం ప్రభాకర్.**

ఏటూరునాగారం(ములుగు) జనవరి04 తెలంగాణ పత్రిక ములుగు జిల్లా బ్యురో:రాష్ట్రంలో రోడ్డు ప్రమాదాలను నియంత్రించేందుకు పటిష్ట చర్యలు తీసుకోవాలని, ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కల్పించేలా రోడ్డు భద్రతా మాసోత్సవాలను విజయవంతంగా నిర్వహించాలని రాష్ట్ర రవాణా, బిసి సంక్షేమ శాఖల మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ అన్నారు.శనివారం మంత్రి, హైదరాబాద్ నుంచి రోడ్లు, భవనాల శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ వికాస్ రాజ్ తో కలిసి రోడ్డు భద్రత మాసోత్సవాల నిర్వహణపై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నుండి జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., ఎస్పి షభరిష్, ఆర్డీఓ కే. వెంకటేష్ లతో కలిసి పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, గతంలో కేంద్ర ప్రభుత్వం రోడ్డు భద్రత వారోత్సవాలు నిర్వహించేదని, దీని ప్రాధాన్యతను దృష్టిలో ఉంచుకొని జాతీయ రోడ్డు భద్రతా మాసోత్సవం చేపడుతున్నట్లు అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రతి శాఖను భాగస్వామ్యం చేస్తూ వినూత్నంగా ప్రజలకు చేరేలా అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై అవగాహన కార్యక్రమాలు ప్రతి గ్రామంలో జరగాలని అన్నారు. పిల్లల్లో రోడ్డు భద్రతా ప్రమాణాల పై అవగాహన కల్పించేందుకు ప్రైవేట్, ప్రభుత్వ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. సంక్రాంతి సెలవుల తర్వాత ప్రతి జిల్లా, మండల హెడ్ క్వార్టర్ లో భారీ ర్యాలీ చేపట్టాలని అన్నారు. ఆర్ అండ్ బీ, పంచాయతీ రాజ్ శాఖ తమ పరిధిలో రోడ్డు భద్రతా ప్రమాణాల కార్యక్రమాలు జరగాలని అన్నారు. రవాణా శాఖ, పోలీస్ శాఖ, విద్యాశాఖ, రోడ్డు భవనాలు, పంచాయతీ రాజ్ శాఖ అధికారులు సమన్వయంతో పనిచేస్తూ రోడ్డు భద్రత కార్యక్రమాలు విజయవంతం చేయాలని, రోడ్డు ప్రమాదాల నియంత్రణకు మనమంతా కలిసి పని చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలకు విస్తృత ప్రచారం ఉండాలని, స్థానిక మంత్రులు, ప్రజాప్రతినిధులను భాగస్వామ్యం చేయాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాల అవగాహన కార్యక్రమాల్లో హెల్మెట్ వినియోగం వల్ల కలిగే లాభాలను విస్తృతంగా ప్రచారం చేయాలని, ద్విచక్ర వాహన దారులు హెల్మెట్ వినియోగించేలా ప్రోత్సహిస్తూ కొంతమందికి హెల్మెట్ పంపిణీ చేయాలని, ఈ కార్యక్రమాలను సామాజిక మాధ్యమాల ద్వారా విస్తృత ప్రచారం కల్పించాలని అన్నారు. మహిళల ప్రయాణికుల సంఖ్య పెరిగిన మార్గాలలో బస్సులు పెరిగే విధంగా చర్యలు తీసుకోవాలని మంత్రి అన్నారు. రవాణా శాఖ అధికారులు రోడ్డు భద్రతా కార్యక్రమాలను ముందుండి నిర్వహించాలని, పాఠశాలల్లో రోడ్డు భద్రత ప్రమాణాలపై పోటీ పరీక్షలు నిర్వహించాలని అన్నారు. రెసిడెన్షియల్ పాఠశాలల్లో పిల్లలకు మెస్ చార్జీలు పెంచామని, వారికి రుచికరమైన నాణ్యమైన ఆహారం అందే విధంగా అధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు. పిల్లలకు అందించే ఆహార నాణ్యతను కలెక్టర్లు, ఉన్నతాధికారులు తనిఖీ చేయాలని, కాంట్రాక్టర్లకు బిల్లులు త్వరగా చెల్లిస్తున్నామని , నాణ్యత అంశంలో ఎక్కడ రాజీ ఉండవద్దని అన్నారు. రోడ్డు భవనాల శాఖ స్పెషల్ సీఎస్ వికాస్ రాజ్ మాట్లాడుతూ, జనవరి నెల మొత్తం రోడ్డు భద్రత ప్రమాణాల కార్యక్రమాలను నిర్వహించాలని అధికారులకు తెలిపారు. ప్రస్తుత సమాజంలో జరిగే రోడ్డు ప్రమాదాలలో 75 శాతం డ్రైవర్ తప్పుల వల్ల జరుగుతున్నాయని అన్నారు. రాష్ట్రంలోని వాహనాలు నడిపే ప్రతి ఒక్కరికి రోడ్డు భద్రత ప్రమాణాలు, పాటించాల్సిన నియమ నిబంధనలపై అవగాహన కల్పించాలని అన్నారు.రోడ్లపై ప్రమాదాలు జరిగినప్పుడు అంబులెన్స్ ఏ ఆసుపత్రికి తీసుకుని రావాలి ఒక ప్రణాళిక ఉండాలని, దీనిపై అవగాహన కల్పించాలని అధికారులకు ఆయన సూచించారు. ప్రతి జిల్లా స్థాయిలో ఉన్న రోడ్డు సేఫ్టీ కౌన్సిల్ సమావేశం నిర్వహించి, ఆక్సిడెంట్ ప్రోన్ ఏరియా గుర్తించాలని, అక్కడ అవసరమైన చర్యలు చేపట్టాలని అన్నారు.ప్రతి పాఠశాల పరిసరాలలో ఎటువంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు పాటించాలని అన్నారు. పాఠశాలల్లో విద్యార్థులకు చిన్నతనం నుంచి ట్రాఫిక్ రూల్స్ పై అవగాహన ఉండాలని అన్నారు. రోడ్డు భద్రత ప్రమాణాలపై లోకల్ ఎఫ్ఎం రేడియో, కేబుల్ చానల్స్ లో టెలికాస్ట్ అయ్యేలా చూడాలని అన్నారు. రోడ్లు భవనాల శాఖ, పంచాయతీ రోడ్లు, జాతీయ రహదారుల్లో అవసరమైన సైన్ బోర్డులు ఉండేలా జిల్లా రవాణా శాఖ అధికారి పర్యవేక్షించాలని సూచించారు. ఈ వీడియో సమావేశంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




# ఐఎన్టియుసి బాయి బాట కార్యక్రమంలో భాగంగా ఎస్ఆర్పి 3 గని సందర్శించిన శంకర్ రావు జెట్టి....

నస్పూర్, జనవరి 4 (తెలంగాణ పత్రిక):బదిలీ పై వెళుతున్న ఎస్ఆర్పి 3 సీనియర్ ఇంజనీరింగ్ సాయి శ్రావణ్ ఐఎన్టియుసి ఆధ్వర్యంలో ఘన సన్మానం శనివారం ఈరోజు ఉ 7 గం లకు ఎస్ఆర్పి 3 గని లో ఐఎన్టియుసి బాయ్ బాట కార్యక్రమంలో భాగంగా ఐఎన్టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎస్ఆర్పి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు జెట్టి నాయకత్వంలో మైన్ పిట్ కమిటీ నాయకులతో కలిసి గనిలోని అన్ని డిపార్ట్ మెంట్ కార్మికుల వద్దకు వెళ్లి వారి సమస్యలను తెలుసుకుని ఆ సమస్యల పరిష్కారం కోసం గని అధికారులతో చర్చించడం ద్వారా అధికారులు ఆ సమస్యలు పరిష్కరిస్తామని సానుకూలంగా హామీ ఇవ్వడం జరిగింది. అనంతరం సుదీర్ఘకాలంగా పనిచేసి గని ఉత్పత్తి ఉత్పదక లు సాధించడంలో అన్ని తానై ముందుండి నడిపించిన ఎస్ఆర్పి 3 గని సీనియర్ ఇంజనీరింగ్ సాయి శ్రావణ్ బదిలీపై సత్తుపల్లి సిహెచ్పి కి వెళ్తున్న సందర్భంగా ఐఎన్టియుసి సీనియర్ కేంద్ర ఉపాధ్యక్షులు ఎస్ఆర్పి బ్రాంచ్ వైస్ ప్రెసిడెంట్ శంకర్ రావు జెట్టి నేతృత్వంలో మైన్ పిట్ కమిటీ ఆధ్వర్యంలో వారిని ఘనంగా సన్మానించడం జరిగింది ఈ సందర్భంగా శంకర్ రావు జెట్టి మాట్లాడుతూ హాలర్స్ పంప్స్ ఎస్డిఎల్ మిషన్స్ నడిపించడంలో రక్షణతో కూడిన ఉత్పత్తి సాధించడం రాత్రినక పగలనక నిరంతరం శ్రమించి ఉత్పత్తి సాధించడంలో అన్ని గనుల కంటే ఎక్కువ ఉత్పత్తిని సాధించడం జరిగిందని వారు ఇక్కడ కంపెనీకి కార్మికులకు మధ్య వారధిగా ఉండి అనేక సేవలు అందించారు. టెక్నికల్ డిపార్ట్ మెంట్ లో అన్ని తానై ముందుండి నడిపించారు. అలాంటి వారు ఇక్కడి నుండి బదిలీపై వెళ్లడం చాలా దురదృష్టకరమైన విషయం వారు ఎక్కడ ఉన్నా మరింత ఉన్నతమైన స్థానంలో ఉండాలని అభిలాషిస్తూ నిత్యం కార్మికులకు అందుబాటులో ఉంటూ కార్మిక సమస్యలను పరిష్కరించడం లో వారు కార్మికుల మనసు నొప్పించకుండా పరిష్కరించే వారని వారు ఎక్కడ ఉన్నా కార్మికులకు ఐఎన్టియుసి యూనియన్ కి సహాయ సహకారాలు అందించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు. ఐఎన్టియుసి కేంద్ర ఉపాధ్యక్షులు కలవెన శ్యామ్, కేంద్ర డిప్యూటీ జనరల్ సెక్రెటరీ గరిగే స్వామి, సింగరేణి మైనింగ్ స్టాఫ్ ఇంచార్జి తిరుపతి రాజు, మైనింగ్ స్టాఫ్ సెంట్రల్ జనరల్ సెక్రెటరీ మారపల్లి బాపు, ఏరియా సెక్రెటరీ కారుకూరి మనోజ్, పిట్ సెక్రెటరీ రిక్కల గోపాల్ రెడ్డి, పిట్ అసిస్టెంట్ సెక్రెటరీలు నరసింహారెడ్డి, తాటి వేణు నాయకులు వనదీప్, సాంబయ్య, సుధాకర్, శ్రీనివాసరావు, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.ం

# దివ్యాంగురాలికి అండగా నిలిచిన కే.కే

**- పని చేయలేని స్థితిలో అమ్మానాన్నలు..అన్ని తానై కుటుంబాన్ని పోషిస్తున్న కూతురు**

**- తనకొచ్చే పెన్షన్ పైసలతోనే కుటుంబాన్ని పోషించే దీన పరిస్థితి**

**- ఉపాధి చూపాలని గత ప్రభుత్వ పెద్దల చుట్టూ ప్రదక్షణలు చేసిన ఫలితం శూన్యం**

**- దివ్యాంగురాలు గొట్టే సుమలతకు అండగా నిలిచిన సిరిసిల్ల కాన్స్టెన్సి కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డి**

**- కలెక్టర్ సందీప్ కుమార్ ఝు తో మాట్లాడి కంప్యూటర్ ఆపరేటర్ గా ఉద్యోగం కల్పించిన కేకే**

సిరిసిల్ల, జనవరి 04,(తెలంగాణ పత్రిక) రాజన్న సిరిసిల్ల జిల్లా ముస్తాబాద్ మండల కేంద్రానికి చెందిన గొట్టే సుమలత పుట్టుకతోనే దివ్యాంగురాలు.చదువుకోవడానికి తన అంగవైకల్యం అడ్డు రాలేదు.ఉన్నత చదువులు చదివింది కానీ ఉపాది లేకుండా ఉండి పోయింది.తల్లిదండ్రులు ఇద్దరూ వృద్దులు కావడంతో పనిచేయని స్థితిలో ఉండడంతో తనకొచ్చె పెన్షన్ డబ్బుతోనే కుటుంబాన్ని నెట్టుకొస్తుంది.ఏదైనా ఉపాధి చూపాలని గత ప్రభుత్వ అధికారులను (పెద్దలను) ఎన్నోసార్లు కలిసినా పట్టించుకోలేదని సుమలత ఆవేదన వ్యక్తం చేసింది.తనకు ఏదైన ఉపాధి చూపాలని సిరిసిల్ల కాంగ్రెస్ పార్టీ ఇంచార్జీ కేకే మహేందర్ రెడ్డినీ కలిసి అడిగింది. వెంటనే స్పందించిన కేకే మహేందర్ రెడ్డి కలెక్టర్ సందీప్ కుమార్ ఝుకు విషయం తెలిపారు.వెంటనే స్పందించిన కలెక్టర్.సిస్టం ఆపరేటర్ గా ఉద్యోగం కల్పించారు.తనకు అండగా ఉండి ఉద్యోగ భరోసా కల్పించిన కేకే మహేందర్ కి సుమలత మరియు కుటుంబ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.



